


WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, జనవరి 1, 2025 | సంపుటి - 21 | సంచిక 105 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## 4న తెలంగాణ కేబినేట్ భేటీ

- రైతు భరోసా, పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులపై చర్చ
- యాదగిరిగుట్ట బోర్డు నియామకంపైనా చర్చకు అవకాశం
- సీఎం రేవంత్ అధ్యక్షతన సచివాలయంలో భేటీ



**హైదరాబాద్, నినాదం:**

తెలంగాణరాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జనవరి 4న సాయంత్రం 4గంటలకు సచివాలయంలో జరగనుంది. రైతు భరోసా, భూమిలేని పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులు, టూరిజం పాలసీపై చర్చించే అవకాశముంది. సంక్రాంతి తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేస్తామని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు.

2

## భారీగా పెరిగిన మద్యం అమ్మకాలు



## ప్రజా పాలనలో అంతా మంచే చేస్తున్నాం

### నల్లగొండ ప్రాజెక్టుపై మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి సమీక్ష

- ఎస్ఎల్‌బిసి ప్రాజెక్ట్‌తో 4 లక్షల ఎకరాలకు నీరు
- దశాబ్దాల కలను నెరవేర్చడంలో అశ్రద్ధ వద్దు
- అధికారులకు సూచించిన మంత్రి కోమటిరెడ్డి

తెలంగాణకు 2024లో చాలా మంచి జరిగిందని.. ప్రజాపాలనలో ప్రజలకు మంచి చేశామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీల విషయంలో చిత్తశుద్ధితో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖలో పూర్తి పారదర్శకత విధానాలు అమలు చేస్తున్నామన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు ఇచ్చేలా ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు వివరించారు.



**హైదరాబాద్,డిసెంబర్31(నినాదం):**

నల్గొండ లోకసభ స్థానం పరిధిలోని నీటిపారుల ప్రాజెక్టులపై జలసౌధలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఉత్తమ్ సమీక్షించారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, ఇంజినీర్లు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఎస్ఎల్‌బిసి ప్రాజెక్ట్ 4 లక్షల ఎకరాలకు నీళ్లిచే ప్రాజెక్ట్ అని, ఎస్ఎల్‌బిసి, బ్రాహ్మణవెళ్ళాంల నాకు ప్రథమ ప్రాధాన్యమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. అధికారులు నిర్లక్ష్యంగా ఉంటే కాంట్రాక్టర్లు పనిచేయరని, కాంట్రాక్టర్ పని చేయకపోతే మంత్రిరికి చెప్పాలన్నారు. నల్గొండ ప్రజల దశబ్దాల కల ఎస్ఎల్‌బిసి అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ..దయచేసి అధికారులు కంటి తుడుపు పనులు చేసే ప్రయత్నం చేయకండని ఆయన సూచించారు. సీరియస్ గా పని చేస్తే అనుకున్న సమయానికి ప్రాజెక్ట్ పూర్తి చేయొచ్చన్నారు. ఎస్ఎల్‌బిసి ఒక వరల్డ్ వండర్.. అది పూర్తయితే.. ప్రపంచమంతా వచ్చి చూస్తుందని, చాలా భాద్యతతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ››తరువాయి2లో

## భగీరథమ్మ చెరువులో ఆక్రమణల కూల్చివేత

### ఫిర్యాదు అందిన వెంటనే రంగంలోకి దిగిన హైడ్రా

**హైదరాబాద్, నినాదం:**

హైదరాబాద్ ఖాజాగూడ భగీరథమ్మ చెరువులోని అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. బఫర్ జోన్ లో నిర్మించిన అక్రమ నిర్మాణాలను కుల్చివేస్తున్నారు ఖాజాగూడా భగీరథమ్మ చెరువు ఆక్రమమణలపై స్థానికుల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. దీంతో ఇటీవలే భగీరథమ్మ చెరువులోని ఆక్రమణలను పరిశీలించారు హైడ్రా కమిషనర్ రంగనాథ్.






## ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో చేతివాటం

2లో..

### వివరాల నమోదు పేరుతో సిబ్బంది వసూళ్ల పర్వం

- అమాయక గిరిజనుల నుంచి రూ.500ల వసూలు
- మహాముత్తారం మండలంలో వెలుగుచూసిన వైనం

**మహాముత్తారం, డిసెంబర్ 31(నినాదం):**

పారదర్శకంగా పకడ్బందీగా ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పూర్తి చేయాలని ఓ వైపు ఉన్నతాదికారులు ఆదేశాలు జారీ చేస్తున్నా గ్రామీణ ప్రాంతాల్లో సర్వే సిబ్బంది తమ చేతివాటం ప్రదర్శిస్తూనే ఉన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇంటింటి సర్వేను చేపట్టింది. జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో అధికారులు, సిబ్బంది జిల్లా వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్లను సర్వేను ప్రారంభించారు. గతంలో ప్రజాపాలన దరఖాస్తులు ఇచ్చిన వారి ఇండ్లకు వెళ్లి వివరాలు సేకరణకు సర్వే చేపట్టారు. అయితే సర్వే చేపట్టిన సిబ్బంది అమాయక గిరిజనుల నుంచి వివరాల నమోదు పేరుతో ఇంటికి రూ.500ల చొప్పున వసూళ్లకు తెరలేపారు. వివరాలు నమోదు చేయడంలో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా ఖచ్చితంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరీ అయ్యేలా నమోదు చేస్తామంటూ నమ్మించి వసూళ్లకు పాల్పడుతున్నట్లు బాధితులు చెబుతున్నారు. మహాముత్తారం మండలం దౌతుపల్లి గ్రామంలో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది.

## తీర్పు ఇచ్చే వరకు కెటిఆర్‌ను అరెస్ట్ చేయొద్దు

- ఫార్ములా-ఈ రేసు కేసులో ముగిసిన విచారణ
- మధ్యంతర ఉత్తర్వులను పొడిగించిన హైకోర్టు



**హైదరాబాద్,డిసెంబర్31(నినాదం):**

ఫార్ములా–ఈ రేసు వ్యవహారంపై ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ ముగిసింది. తీర్పు ఇచ్చే వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దని ఆదేశిస్తూ.. మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు పొడిగించింది. కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై గత విచారణ సందర్భంగా .. ఈనెల 30 వరకు అరెస్టు చేయొద్దని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. కేటీఆర్‌పై ఏసీబీ నమోదు చేసిన కేసులో దర్యాప్తు కొనసాగించవచ్చని స్పష్టం చేసింది.

2లో..





## కిష్టాపురం ఎస్సి గురుకులంలో విషాదం

### ఉరేసుకుని విద్యార్థి సాయివర్ధన్ మృతి

**ఖమ్మం, నినాదం:** ఖమ్మం జిల్లా కిష్టాపురం ఎస్సి గురుకులంలో విషాదం చోటుచేసుకుంది. ఇంటర్ విద్యార్థి సాయివర్ధన్ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. సూసైడ్ నోటు ఎటువంటిది లభించలేదని పోలీసులు వెల్లడించారు.

## రైతు భరోసాపై ఇంకా నిర్ణయించలేదు

### విధివిధానాలపై చర్చిస్తున్నాం: మంత్రి తుమ్మల

**ఖమ్మం, నినాదం:**



రైతు భరోసా మీద తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతు భరోసా మీద ఎలాంటి నిబంధనలు కానీ పంట వేయనటువంటి రైతులను తగ్గించటం కోసం చేసే ప్రయత్నం కానీ తమ ప్రభుత్వం ఇంత వరకు ఏ విధమైన ఆలోచన చేయలేదని అన్నారు. కేబినెట్ సబ్ కమిటీ కేవలం విధి విధానాల మీద చర్చించడం మాత్రమే చేశామన్నారు. సత్తుపల్లి శివారు వ్యవసాయ క్షేత్రంలో మంగళవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.

## పట్నం నరేందర్ రెడ్డికి నోటీసులు

### జారీ చేసిన బొంరాస్ పేట పోలీసులు



**వికారాబాద్, నినాదం:**

బీఆర్ఎస్ నేత, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి బొంరాస్ పేట పోలీసులు నోటీసులు జారీ చేశారు. కాంగ్రెస్ నేత శేఖర్‌పై రోటిబండ తండా వాసుల దాడి ఘటనలో విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

## సిఎంతో చర్చల్లో రహస్యమేమీ లేదు

### అంతా బహిరంగంగానే సినీ ప్రముఖుల భేటీ

### కెటిఆర్ వ్యాఖ్యలపై దిల్‌రాజ్ ఆవేదన

**హైదరాబాద్, (నినాదం):**



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తో జరిగిన తెలుగు చిత్ర పరిశ్రమ సమావేశంపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు బాధాకరమని ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు అన్నారు. సిఎం రేవంత్‌తో జరిగిన సమావేశం అందరికి తెలిసిందేనని అన్నారు. ఇందులో రహస్యం ఏదీ లేదని అంటూ..ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. 'సీఎంతో జరిగిన సమావేశం ఒకరిద్దరితో చాటుమాటున జరిగిన వ్యవహారం కాదు.. అందరికీ తెలిసే జరిగింది. తెలుగు చిత్రపరిశ్రమ బాగోగుల గురించి అత్యంత స్నేహపూర్వకంగా, ఎలాంటి దాపరికాలు లేకుండా జరిగిన

2లో..

## ఏటా ఫీజుల పెంపుతో విద్యార్థులపై భారం

### ప్రైవేట్ విద్యా సంస్థలపై ప్రభుత్వం అజమాయిషీ

### విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి

**హైదరాబాద్, నినాదం:**



ప్రైవేట్ విద్యా సంస్థలను ఈ ప్రభుత్వం నియంత్రిస్తుందని విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ అన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థలు ప్రతి ఏడాది ఫీజు పెంచులను కోవడం సమంజసం కాదన్నారు. ఫీజుల నియంత్రణ కోసం చట్టం తీసుకురావాలని, ప్రభుత్వానికి తాము సిఫార్సు చేస్తున్నామని తెలిపారు. పిర్యాదులు స్వీకరణ పరిష్కారం కోసం అధికారాలతో కూడిన ఒక ప్రత్యేక వ్యవస్థ ఉండాలన్నారు.



## 4న తెలంగాణ కేబినేట్ భేటీ

ఈ నేపథ్యంలో రైతు భరోసాపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశముంది. కొత్త రేషన్ కార్డులకు ఆదాయ పరిమితి, దరఖాస్తుల స్వీకరణపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లబ్దిదారులకు సబ్సిడీ రేట్లతో ఇసుక, సిమెంట్, స్టీల్ సరఫరా చేయాలన్న ప్రతిపాదనపై కేబినెట్ చర్చించనున్నట్లు సమాచారం. విద్యుత్ కమిషన్, బీసీ డెడికేటెడ్ కమిషన్, ఎస్సీ వర్గీకరణ కమిషన్ నివేదికలపై చర్చించే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట దేవాలయానికి తితిదే తరహాలో ప్రత్యేక బోర్డు ఏర్పాటుపై మంత్రిమండలి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట ఆలయానికి 20 మందితో పాలక మండలి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. నూతన టూరిజం పాలసీపై కేబినెట్ ఆమోదముద్ర వేసే అవకాశం ఉంది. కొత్త టూరిజం పాలసీపై ఇటీవల అసెంబ్లీలోనూ చర్చించారు. కొత్త ఏడాది కానుకగా తెలంగాణ ప్రభుత్వం పలు హామీల అమలుకు సంబంధించి నిర్ణయం తీసుకోనుంది. అందులో భాగంగా జనవరి 4న సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. సెక్రెటేరియట్ లో సాయంత్రం 4 గంటలకు ఈ కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. కేబినెట్ సమావేశంలో కొత్త రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా, బీసీ రిజర్వేషన్ లపై డెడికేటెడ్ కమిషన్ నివేదిక, ఎస్సీ వర్గీకరణ, భూమిలేని నిరుపేదలకు రూ.12 వేల సాయం మొదలైన అంశాలపై చర్చించనున్నారు. ఇప్పటికే రైతు భరోసా, భూభారతి, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి అసెంబ్లీలో చర్చించిన విషయం తెలిసిందే. సంక్రాతి కానుకగా కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. అందులో భాగంగా ఇటీవల ఉపముఖ్యంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన సబ్ కేబినెట్ భేటీ జరిగింది. కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, భూభారతి, నిరుపేదలకు 12 వేల ఆర్థిక సాయం తదితర అంశాలపై ఉపసంఘం సమావేశంలో చర్చించారు. మంత్రి వర్గ ఉపసంఘంలో చర్చించిన అంశాలను కేబినెట్ కు సిఫారసు చేశారు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. సబ్ కేబినెట్ లో చర్చించిన అంశాలను అభిప్రా యాలను జనవరి 4న జరగబోయే కేబినెట్ పరిగణన లోకి తీసుకోనుంది. ఉపసంఘం సిఫారసుల ఆదారంగా చర్చించి ఈ అంశాలపై నిర్ణయం తీసుకోనున్నారు. కొత్త సంవత్సరం, సంక్రాంతి కానుకగా రాష్ట్ర ప్రజలకు శుభవార్త చెప్పేందుకు మరికొన్ని పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ మొదలుపెట్టింది. జనవరి నాలుగున రాష్ట్ర ప్రజలకు దీనిపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన జారీ చేయనుంది .

## ప్రజా పాలనలో అంతా మంచే చేస్తున్నాం

మా బ్రదర్ 26 బోర్లు వేసినా నీళ్లు రాలేక పంట వదిలేశారు.. నల్గొండ అంత విపత్కర పరిస్థితిలో ఉందని, ముఖ్యమంత్రి , ఇరిగేషన్ మంత్రి , డిప్యుటీ సీఎం అందరూ సపోర్ట్ చేస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. అమెరికా ఇంజనీర్లతో కలిసి పనుల్ని వేగవంతం చేయండని, ప్రాజెక్ట్ కోసం ఏం కావాలన్నా చేసే మంత్రిగా నేనున్నానన్నారు. చిన్న చిన్న సమస్యలతో పనులు ఆపడంపై సీరియస్ అయిన మంత్రి కోమటిరెడ్డి.. ఎంత ఆలస్యం అయితే అంత ఖర్చులు పెరుగుతాయన్నారు. అమెరికన్ ఇంజినీర్లు ఆనాడు మిషన్ అమర్చిన రోజు 3 మూడు రోజులు ప్రాజెక్ట్ దగ్గరే ఉన్నానని, అదిపూర్తి అయితే, ఫర్ షోర్ నుంచి. నీళ్లు తీస్కోవచ్చన్నారు. ఈ ప్రాజెక్టుల విషయంలో నిధుల కొరత రాకుండా చూస్తున్నానని మంత్రి కోమటిరెడ్డి అన్నారు.

## భారీగా పెరిగిన మద్యం అమ్మకాలు

**హైదరాబాద్, నినాదం:**

న్యూ ఇయర్ వేళ రాష్ట్రంలో మద్యం అమ్మకాలు భారీగా పెరిగాయి. నిన్న ఒక్కరోజే మద్యం అమ్మకాల ద్వారా రూ. 402 కోట్ల 62 లక్షల ఆదాయం రాష్ట్ర ప్రభుత్వానికి సమకూరింది. డిసెంబర్ 31 నేపథ్యంలో నిన్నటి నుంచే బెవరేజ్ శాఖ నుంచి భారీగా కొనుగోళ్లు జరుగుతున్నాయి. ఇప్పటికే మద్యం దుకాణాలకు భారీగా లిక్కర్ చేరింది. నిన్న 3,82,265 కేసుల లిక్కర్, 3,96,114 కేసుల బీర్ల అమ్మకాలు జరిగాయి. ఇవాళ లిక్కర్ అమ్మకాలు మరింత పెరిగే అవకాశం ఉంది. అర్ధరాత్రి వరకు మద్యం షాపులు ఓపెన్ డిసెంబర్ 31న వైన్స్ షాపులు సమయ వేళలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అర్ధరాత్రి వరకు వైన్ షాపులు తెరిచి ఉంచేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. అలాగే బార్‌లు, రెస్టారెంట్‌లు కూడా తెల్లవారుజామున 1:00 గంటల వరకు తెరిచి ఉంచేందుకు అనుమతి ఇచ్చింది ప్రభుత్వం. ఈ మార్పులను ధృవీకరిస్తూ ఎక్సైజ్ శాఖ శనివారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.

## భగీరథమ్మ చెరువులో ఆక్రమణల కూల్చివేత

ఈ క్రమంలో డిసెంబర్ 31న బఫర్ జోన్ లో ఏర్పాటు చేసిన షెడ్ లు,ఆక్రమణలను కూల్చివేసింది.నాలుగు ఎకరాల్లో ఆక్రమంగా వేసిన ఫెన్సింగ్‌ను హైడ్రా సిబ్బంది తొలగించారు. 20కి పైగా దుకాణాలను తొలగించారు. నోటీసులు ఇచ్చిన 24 గంటల్లోనే దుకాణాలను ఎలా ఖాళీ చేయాలంటూ వ్యాపారుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో భారీ పోలీసు బందోబస్తు మధ్య ఆక్రమణలను తొలగిస్తోంది.

## కెటిఆర్‌ను అరెస్ట్ చేయొద్దు



పది రోజుల్లో కౌంటరు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను ధర్మాసనం ఈనెల 27కి వాయిదా వేసింది. ఆ తర్వాత విచారణ 31కి వాయిదా పడిరది. తాజాగా ఇరు వైపులా వాదనలు ముగియగా.. కేటీఆర్ పిటిషన్‌పై తీర్పును రిజర్వు చేసింది. తీర్పు ఇచ్చే వరకు అరెస్టు చేయొద్దని మధ్యంతర ఉత్తర్వులు పొడిగించింది. ఏసీబీ తరఫున అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ఫార్ములా – ఈ రేసు వ్యవహారంలో ఒప్పందం జరగక ముందే చెల్లింపులు చేశారని ఆయన కోర్టుకు తెలిపారు. బ్రిటన్ పౌండ్ల రూపంలో రూ.46 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. ఈ – కార్ల రేసింగ్ సీజన్ 10 ఒప్పందానికి ముందే నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు చేశారన్నారు. దర్యాప్తు ఏ దశలో ఉందని ఈ సందర్భంగా ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కేసు విచారణ ప్రాథమిక దశలోనే ఉందని.. అన్ని ఆధారాలు బయటపడతాయని ఏజీ తెలిపారు. ఇప్పటికే ఫిర్యాదుదారు దానకిశోర్ వాంగ్మూలం సేకరించినట్లు కోర్టుకు తెలిపారు. నిందితులు అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి ఏమైనా పిటిషన్లు దాఖలు చేశారా అని న్యాయస్థానం అడిగింది. ఇప్పటివరకు నిందితులు ఎలాంటి పిటిషన్లు దాఖలు చేయలేదని, ఈ కేసులో ఎవరినీ అరెస్టు చేయలేదని ఏజీ తెలిపారు. గవర్నర్ అనుమతి తర్వాతే ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ధర్మాసనానికి ఏజీ తెలిపారు. దానకిశోర్ తరఫున సీనియర్ న్యాయవాది సీపీ మోహన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పురపాలక శాఖ మంత్రి పర్యవేక్షణలోనే ఆ శాఖ అధికారులు విధులు నిర్వహిస్తారన్నారు. రేసింగ్‌కు సంబంధించిన చెల్లింపుల దస్త్రాన్ని అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆమోదించారని కోర్టుకు తెలిపారు. రేసింగ్ వ్యవహారంలో అన్ని రకాల నిబంధనలను ఉల్లంఘించారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

# కొత్త సంవత్సరం సమీపిస్తున్న వేళ

## ఉక్రెయిన్‌పై రష్యా క్షిపణి దాడులు

**కీవ్, నినాదం:**

ఉక్రెయిన్‌పై రష్యా దాడుల ఉద్ధృతి కొనసాగుతోంది. కొత్త సంవత్సరం సమీపిస్తున్న వేళ ఉక్రెయిన్‌పై భారీస్థాయిలో బాలిస్టిక్ క్షిపణులతో రష్యా మరోసారి విరుచుకుపడిరది. కీవ్‌తో పాటు మరికొన్ని ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని రష్యా భారీగా క్షిపణులు, డ్రోన్‌లను ప్రయోగించినట్లు ఉక్రెయిన్ వైమానిక దళ అధికారులు పేర్కొన్నారు. ఈ దాడుల్లో షోస్కా నగరానికి సమీపంలో ఉన్న పలు నివాస భవనాలు, పాఠశాలలు, వైద్యసదుపాయాలు దెబ్బతిన్నాయని వెల్లడిరచారు. కాగా రష్యా దాడుల్లో తమ దేశంలోని దాదాపు సగం మౌలిక సదుపాయాలు నాశనమయినట్లు అధికారులు పేర్కొన్నారు. పలు పాశ్చాత్య మిత్రదేశాలు తమకు వాయు రక్షణ వ్యవస్థలను అందించాయని తెలిపారు. వాటి సహాయంతో రష్యా డ్రోన్లను ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. కాగా ఉక్రెయిన్ ప్రయోగించిన 68 డ్రోన్లను మంగళవారం తెల్లవారుజామున కూల్చివేసినట్లు రష్యా అధికారులు పేర్కొన్నారు. డ్రోన్ శకలాలు చమురు డిపో భూభాగంలో పడడంతో మంటలు చెలరేగాయని అన్నారు. రష్యా గత కొన్ని నెలలుగా ఉక్రెయిన్‌లోని మౌలికసదుపాయాలపై భారీ దాడులు చేస్తోంది. క్రిస్మస్ పర్వదినాన కూడా ఉక్రెయిన్‌లోని పలు విద్యుత్ కేంద్రాలను లక్ష్యంగా చేసుకొని పుతిన్ సేనలు విరుచుకుపడ్డాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పేర్కొన్నారు.



## సిఎంతో చర్చల్లో రహస్యమేమీ లేదు

ఈ సమావేశం పట్ల చిత్రపరిశ్రమ చాలా సంతృప్తిగా ఉంది. తెలంగాణ అభివృద్ధి పయనంలో చిత్రపరిశ్రమ భాగస్వామ్యాన్ని గుర్తించి.. రాష్ట్రాభివృద్ధికి, సామాజిక సంక్షేమానికి, మా బాధ్యతగా తగిన సహకారం అందజేయాలని సీఎం కోరారు. హైదరాబాద్‌ను గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా తీర్చిదిద్దాలనే సీఎం బలమైన సంకల్పాన్ని చిత్రపరిశ్రమ ప్రతినిధులుగా మేమందరం స్వాగతించాం. అనవసర వివాదాల్లోకి చిత్ర పరిశ్రమను లాగి, పరిశ్రమకు లేనిపోని రాజకీయాలను ఆపాదించొద్దని మా మనవి. రాజకీయ దాడి, ప్రతిదాడులకు దయచేసి పరిశ్రమను వాడుకోవద్దని అందరినీ కోరుతున్నాం. లక్షలాది మందికి జీవనోపాధి కల్పిస్తోన్న చిత్ర పరిశ్రమకు అన్ని ప్రభుత్వాల సహకారం, ప్రజలందరి ప్రోత్సాహం ఎప్పటికీ ఉంటుందని ఆశిస్తున్నాం‘ అని దిల్ రాజు పేర్కొన్నారు. సోమవారం భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మాట్లాడుతూ... సినీ నటుడు అల్లు అర్జున్ వ్యవహారంపై మరోసారి స్పందించారు. కేవలం ప్రచారం కోసం, ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే సినిమా వాళ్ల గురించి సీఎం రేవంత్ రెడ్డి అలా మాట్లాడారని పేర్కొన్నారు. అటెన్షన్, డైవర్షన్ కోసమే సీఎం పాకులాడుతున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి.. సినిమా వాళ్లతో సెటిల్ చేసుకొని ఇప్పుడు ఏం మాట్లాడట్లేదని ఆరోపించారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ వ్యాఖ్యలపై దిల్ రాజు స్పందించారు.

## ఏటా ఫీజుల పెంపుతో విద్యార్థులపై భారం

మాతృ భాష నేర్చుకోవాలి కానీ.. మాతృ భాషలోనే బోధన అంటే కరెక్ట్ కాదని ఆకునూరి మురళీ పేర్కొన్నారు. 'ప్రైవేట్ విద్యా సంస్థలను ఈ ప్రభుత్వం నియంత్రిస్తుంది. ఫీజుల నియంత్రణ కోసం చట్టం తీసుకురావాలి. ఈ విషయమై ప్రభుత్వానికి సిఫార్సు చేస్తున్నాం. ప్రైవేట్ విద్యా సంస్థలను స్ట్రీమ్‌లైన్ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారు. ప్రైవేట్ స్కూల్స్ అసంబద్ధంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. ఒక స్కూల్లో అప్లికేషన్ ఫీజు రూ.4,500గా ఉంది. స్కూల్స్ సేల్స్ యాక్టివిటీ నుండి పూర్తిగా బయటకు రావాలి. ప్రభుత్వం ఆ వైపున చర్యలు తీసుకుంటుంది. పిర్యాదులు స్వీకరణ పరిష్కారం కోసం అధికారాలతో కూడిన ఒక ప్రత్యేక వ్యవస్థ ఉండాలి' అని విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ అన్నారు. 'మాతృ భాష నేర్చుకోవాలి కానీ.. మాతృ భాషలోనే బోధన అంటే కరెక్ట్ కాదు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీలో కొన్ని మంచి అంశాలు ఉన్నాయి. ప్రతి ఏడాది ఫీజు పెంచుకోవాలని అనుకోవడం సమంజసం కాదు.స్కూల్లోకి ఎఫ్డీఐలు కూడా వస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వానికి లేక రాస్తాము. స్కూల్లను కేటగిరీలుగా విభజిస్తాం. ఒక వారంలో ప్రభుత్వానికి రిపోర్ట్ ఇస్తాము' అని విద్యా కమిషన్ ఛైర్మన్ తెలిపారు.

## రైతు భరోసాపై ఇంకా నిర్ణయించలేదు

ఈ సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం ఏడాది పాలనలో రూ. 21 వేల కోట్ల రుణామాఫీ, రూ.7,625 వేల కోట్ల రైతు బంధు, రూ. 3 వేల కోట్ల రైతు భీమా ఇచ్చిందని ప్రకటించారు. సన్న ధాన్యానికి బోనస్ ఇచ్చామని స్పష్టం చేశారు. పంట వేసిన ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలనేదే స్థూలంగా తమ ప్రభుత్వం ఆలోచన అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ నిమిషం వరకు రైతు భరోసాపై ఎలాంటి నిర్ణయం చేయనటువంటి ప్రభుత్వంపై ప్రసార సాధనాల ద్వారా కానీ ప్రతి పక్షాలు దుష్ప్రచార చేసే ఆలోచన చేయొద్దని తెలిపారు. రైతు భరోసాపై తాము చేసిన చర్చల ఫలితాలను కేబినెట్‌లో పెడతామని అన్నారు. రైతు భరోసాపై కేబినెట్ నిర్ణయమే తుది నిర్ణయమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## కిష్టాపురం ఎస్సి గురుకులంలో విషాదం

సాయివర్ధన్ స్వస్థలం ముదిగొండ అని పోలీసులు తెలిపారు. సోమవారం సదరు విద్యార్థి ఇంటి నుంచి కళాశాలకు వచ్చినట్టు సమాచారం. గతంలో సంగారెడ్డి మండలం కోత్లాపూర్ జ్యోతిబాపులే గురుకులంలో స్వాతి అనే విద్యార్థిని గత నెలలో ఆత్మహత్య చేసుకున్న విషయం విధితమే. గురుకులాల్లో రోజుకో సంఘటన బయటకు వస్తోంది. పలు గురుకులాల్లో భోజనం చేసిన తరువాత విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. గతంలో గురుకులాల్లో విద్యార్థులను పాములు కాటేసిన విషయం వెలుగులోకి వచ్చింది.

## మహనీయులను అవమానించడం కాంగ్రెస్ డీఎన్ఏలోనే ఉంది : కేటీఆర్

హైదరాబాద్ : కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ పర్యటనపై కేటీఆర్ మండిపడ్డారు. దేశం కోసం సర్వస్వం ధారపోసిన నేతలను అవమానపరిచే డీఎన్ఏ కాంగ్రెస్‌లోనే ఉందని అన్నారు. కాంగ్రెస్ అంటేనే మహనీయులను అవమానపరచడం అని విమర్శించారు. ఈ మేరకు ట్విట్టర్ (ఎక్స్) వేదికగా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతితో దేశం మొత్తం విషాదంలో మునిగిపోయిన ఈ సమయంలో.. రాహుల్‌గాంధీ వియత్నాం పర్యటనకు వెళ్లడం ఆశ్చర్యకరంగా ఉందని కేటీఆర్ అన్నారు.

## ప్రధాని మోడీ పేరు చెప్పి నిరుద్యోగులకు టోకరా

### కిలాడీ జంటను అరెస్టు చేసిన పోలీసులు

న్యూఢల్లీ, డిసెంబర్ 31 (ఆర్ఎన్ఎ): రాజకీయ నాయకులు తమకు తెలుసని, వారిని కలిపిస్తామని చెబుతూ అమాయక ప్రజల నుంచి డబ్బులు గుంజేవాళ్ల గురించి మనం చాలా సందర్భాల్లో విన్నాం. కానీ ఓ కిలాడీ జంట మాత్రం అంతకంటే హైప్రోఫైల్ మోసాలకు పాల్పడిరది. ఏకంగా ప్రధాని నరేంద్రమోదీ పేరును అడ్డంపెట్టుకుని కోట్లు కొల్లగొట్టింది. ప్రధాని మోదీ కార్యదర్శి కుటుంబ సభ్యులమని నమ్మించి, కాంట్రాక్టుల పేరుతో అనేక మంది నుంచి కోట్లల్లో కమిషన్‌లు తీసుకుంది. చివరకు బండారం బయటపడటంతో కటకటాలపాలైంది. వివరాల్లోకి వెళ్తే.. ఒడిశాకు చెందిన 38 ఏళ్ల హన్సితా అభిలిప్సా , అనిల్ మొహంతి ఇద్దరూ భార్యాభర్తలు. వీరు భువనేశ్వర్‌లోని ఇన్ఫోసిటీ ప్రాంతంలో ఓ విలాసవంతమైన భవనం అద్దెకు తీసుకుని కార్యాలయాన్ని నిర్వహిస్తున్నారు. అభిలిప్సా తాను ప్రధాని నరేంద్ర మోదీ ప్రధాన కార్యదర్శి పీకే మిశ్రా కూతురునని చెప్పి పలువురిని పరిచయం చేసుకుంది. అందరినీ నమ్మించేందుకు అనేక మంది రాజకీయ ప్రముఖులతో కలిసి దిగిన ఫొటోలను కార్యాలయంలో పెట్టుకుంది. ఆమె భర్త మొహంతి కూడా తాను మిశ్రా అల్లుడినని పలువురిని నమ్మించాడు. ఈ విధంగా వారు ప్రభుత్వం నుంచి టెండర్లు ఇప్పిస్తామని, ఏవైనా పనులు కావాలన్నా చేసిపెడుతామని ప్రచారం చేసుకున్నారు. వారి మాటలు నమ్మిన వారి నుంచి కమిషన్‌ల పేరుతో కోట్ల రూపాయలు పిండుకున్నారు. అభిలిప్సా.. మై నింగ్, నిర్మాణం, వ్యాపార రంగాలకు చెందిన ధనవంతులను లక్ష్యంగా చేసుకుని వారితో పరిచయాలు పెంచుకుంది. వారి నుంచి కోట్లు వసూలు చేసింది. అయితే కమిషన్ ముట్టజెప్పినా కాంట్రాక్టులు ఇప్పించకపోవడంతో వారిపై ఈ నెల 26న ఓ వ్యక్తి ఫిర్యాదు చేశాడు. దాంతో కిలాడీ జంట బాగోతం బయటపడిరది. పోలీసులు ఆ జంటను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## పులల సంచారంతో గ్రామీణ ప్రాంతంలో భయాందోళనలు

నిర్మల్ :

నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలంలో చిరుతపులి సంచారం కలకలం సృష్టించింది. మంగళవారం తెల్లవారు జామున మండలంలోని కాల్వ లక్ష్మీనర సింహ స్వామి ఆలయం సమీపంలో నిర్మల్–భైంసా జాతీయ రహదారిపై వాహనదారులకు చిరుతపులి కనిపించింది. దీంతో తమ సెల్‌ఫోన్లలో చిరుతను బంధించారు. ప్రస్తుతం ఈ వీడియోలు సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్నాయి. కాగా, చిరుత సంచారంతో సమీపంలోని గ్రామస్థులు భయాందోళనలకు గురవుతున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్‌ను వణికిస్తున్న పులులుఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను పులులు వణికిస్తున్నాయి. కుమ్రంభీం ఆసిఫాబాద్–మంచిర్యాల జిల్లాల సరిహద్దుల్లో గతంలో ఉన్న రెండు పులులు కాస్తా.. 11కు పెరగడంతో ఇదిగో పులి.. అదిగో టైగర్ అన్న హెచ్చరికలతో స్థానికులు జంకుతున్నారు. పులుల భయంతో రోజువారీ పనులకు వెళ్లేందుకు అటవీ సమీప గ్రామాల ప్రజలు భయపడుతున్నారు. తాజాగా ఎర్రగుంట గ్రామశివారులో అటవీ అధికారులు పులి కదలికలను గుర్తించారు. మంచిర్యాల జిల్లా ముల్కల్లబీట్ పరిధిలోనూ మరో ఆడపులి సంచారాన్ని కనిపెట్టారు. ఇక్కడే మరో ఆడపులి ట్రాప్‌కెమెరాకు చిక్కింది. ఇదే ఏరియాలో మరో మగపులి సంచరిస్తున్నట్టు అధికారులు పేర్కొన్నారు. మందమర్రి, అందుగులపేట, తాందూరు మండలం నీలాయిపల్లి సమీపంలో పులి సంచారం కలకలం రేపుతోంది. బొంబాయిగూడ గ్రామ శివారులోని ఉచ్చమల్లవాగుతోపాటు సమీప పంటచేలల్లో మేకలకాపరులు పులి పాదముద్రలను చూసినట్టు తెలిపారు. పులల సంచారంతో అలర్ట్ అయిన అటవీశాఖ అధికారులు గ్రామాల్లో చాటింపు వేయిస్తూ అప్రమత్తం చేస్తున్నారు.


**IN THE COURT OF THE HON'BLE IV ADDL, SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT: LB NAGAR**
O.S.No 687 OF 2024
**Between:**
1) smt Muddasani@Rajamsetti sravanthi W/o late rajamsetti srinivas, age 32 yrs, house wife
2)Rajamsetti srladvyth s/o late rajamsetti srinivas age 6yrs Being minior represented by his natural mother
3)Smt rajamsetti sattamma w/o rajanna age 53 yrs House wife
All are resident of Qtr no. SD-889, A-ZONE Jawahar nagar, ramakrishnapur, mandamarri Mancherial district, TELANGANA-504301
...PLAINTIFF
**AND**
1) Tahasildar, Gandipet madal, Rangareddy district
2) All concerned ...Defendents
Please take notice that the above suit is filed for declaration to declare the plaintiffs as legal heirs of deceased Rajamsetti srinivas S/o rajanna in the above case the Defendant No.2. All concerned to appear before the court on 10.01.2025 If any person or persons having any objection/claims all that resident flat no 301, ? ?? 2- 5/301 [PTIN No 1260100622] in third floor Sai charan residency, plinth area of 1015.00 SFT UDS 32 sq yards out of 267 sq yards constructed on plot number 56, syrvey number 75 situated at Bundlaguda jagir, Gandipet mandal R R. district boundaries of the flat are north plot no 47, south 40 feet wide road, east plot no 55, west plot no 57. kindly appear either in person or through an advocate in the above Court at 10-30 a.m. on the above sald date, as otherwise the matter will be decided on merits.
**// By Order of Court//**
**B. KAMALAKAR**
**K. VYSHNAVI KRISHNA PRIYA**
**ADVOCATES**
Office at: H NO 52-140
Sachivalaya nagarcolony
Vanasthalipuram, opp kanyaka parameshwari temple, Hyderabad



**IN THE COURT OF HON'BLE II ADDL.JR.CIVIL JUDGE, M-M DIST. AT: KUSHAIGUDA**
**O S No: 1142 of 2024**
Between:
Smt Neelima Devi Thout Reddy, D/o Late Sri T Sudhakar Reddy, aged about 45 years, Occupation: House Wife, R/o Flat No: 406, Amulya Heights, Block-F, Padmavathi Colony, Kushaiguda, Kapra Mandal, M-M District.
...Plaintiff
**AND**
1.The Tahsildar, Kapra Revenue Mandal, Medchal-Malkajgiri District, Telangana State.
2.Smt Thout Reddy Swarna, W/o Late Sri Sudhakar Reddy, Aged about 77 years, Occupation: House Wife, R/o H.No:1-1-41, Chaitanyapuri, Near NIT-W, Hanamkonda Mandal, Hanamkonda District.
3.T Krishna Arjun Reddy, S/o Late Sri Sudhakar Reddy, Aged about 44 years, Occupation: Private Service, R/o H No: 1-1-41, Chaitanyapuri, Near NIT-W, Hanamkonda Mandal, Hanamkonda District.
4. All Concerned. …Defendants
**TO ALL CONCERNED,**
Sub: Publication matter for O S No: 1142 of 2024, req-reg;
Please take Notice that the above named Petitioner has filed the above said suit for declaration of her legal status that the Petitioner is daughter of Sri Thout Reddy Sudhakar Reddy who died on 03.10.2024 due to old age health issues in hospital at Hanamkonda. D2 and D3 are wife and son of deceased Sri Thout Reddy Sudhakar Reddy. In this regard, the Hon'ble Court posted said matter on 08.01.2025 at 10.30 A M, calling objections from the interested party. If any person or persons having any sort of objection or claim they may appear before the Hon'ble Court either in person or through an Advocate otherwise the matter will be decided as per Law.
**//BY ORDER OF COURT//**
M/s VENU CHEGGAM
Advocate
Off @ 2-2-1167/8, Tilak Nagar, New Nallakunta, Hyd-44.
Ph: 9392498819.


### పట్నం నరేందర్ రెడ్డికి మరోమారు నోటీసులు

జనవరి 2వ తేదీన బొంరాస్ పేట పీఎస్‌కు రావాలని పోలీసులు ఆదేశించారు. ఈ కేసులో పోలీసులు అరెస్ట్ చేయకుండా పట్నం నరేందర్ రెడ్డి ఇప్పటికే ముందస్తు బెయిల్ పొందారు. కాగా, కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్లలో అధికారులపై దాడి ఘటన తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. లగచర్లలో ఫార్మా కంపెనీ ఏర్పాటుపై అభిప్రాయ సేకరణకు వెళ్లిన అధికారులపై గ్రామస్తులు దాడి చేయడం సంచలనం సృష్టించింది. ఈ దాడికి మాస్టర్ మైండ్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డేనని ఆరోపించిన పోలీసులు

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో చేతివాటం...

**ఇంటికి రూ.500ల చొప్పున..**

తాము నమోదు చేసే వివరాల ప్రకారమే ఇందిరమ్మ ఇళ్లు మంజూరీ అవుతుందని, వివరాల్లో ఏ పొరపాటు జరిగిన ఇళ్లు మంజూరీ కావంటూ సర్వే సిబ్బంది అమాయక గిరిజనులను నమ్మిస్తున్నారు. ఈ క్రమంలో ఇంటికి రూ.500లు ఇస్తే ఇళ్లు మంజూరీ అయ్యేలా వివరాలు నమోదు చేస్తామని సర్వే సిబ్బంది చెప్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మహాముత్తారం మండలం దౌతుపల్లిలోని పలువురిని రూ.500ల చొప్పున సర్వే సిబ్బంది వసూలు చేసినట్లు బాధితులు తెలిపారు.

**పైసలెందుకని ప్రశ్నించడంతోనే..**

దౌతుపల్లి గ్రామంలో సర్వే సిబ్బంది రూ.500ల వసూలు చేస్తున్న క్రమంలో ఓ ఇంటి యజమాని సర్వేకు పైసలు ఎందుకు అంటూ ప్రశ్నించినట్లు తెలిసింది. ఈ క్రమంలో సదరు సిబ్బంది అతని నుంచి డబ్బులు తీసుకోకుండానే వివరాలు నమోదు చేసుకుని వెళ్లిపోయారు. ఈ విషయంలో గ్రామంలో ఆ నోటా ఈ నోటా బయటకు పొక్కి డబ్బులు ఇచ్చిన వారికి తెలియడంతో వసూళ్ల విషయం వెలుగులోకి వచ్చింది. తాము సర్వే వివరాల కోసం డబ్బులు ఇచ్చామంటూ కొంత మంది బాధితులు ఏకంగా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.



**ఎంపీడీఓకు బాధితుల ఫిర్యాదు..**

ఇందిరమ్మ ఇండ్ల సర్వే కోసం వచ్చిన సిబ్బంది తమ నుంచి రూ.500చొప్పున వసూలు చేశారంటూ దౌతుపల్లి గ్రామానికి చెందిన గిరిజన మహిళలు ఎంపీడీఓకు ఫిర్యాదు చేశారు. వివరాల నమోదుకు రూ.500చెల్లిస్తేనే ఇందిరమ్మ ఇళ్లు మంజూరీ అవుతుందని సర్వే సిబ్బంది చెప్పడంతో తాము ఇచ్చామంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. సదరు సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవడంతో పాటు తమకు డబ్బులు వాపస్ ఇప్పించాలని ఫిర్యాదులో కోరారు.

**చర్యలు తీసుకుంటాం..**
**శ్రీనివాసరావు ఎంపీడీఓ మహాముత్తారం**

ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో సిబ్బంది చేతివాటం ప్రదర్శించిన విషయం తన దృష్టికి వచ్చింది. ఇప్పటికే దౌతుపల్లికి చెందిన పలువురు బాధిత మహిళలు వచ్చి ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై విచారణ చేసి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటాం. ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేస్తున్న వారికి ఎవరూ డబ్బులు ఇవ్వవద్దు.

# స్మశాన వాటికకు నిధులు కేటాయించండి




- కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్ అర్ధనగ్న ప్రదర్శన
- జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం ఎదుట ఘటన

**జమ్మికుంట, డిసెంబర్ 31 (నినాదం న్యూస్)** : జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని రామన్నపల్లి గ్రామంలో గల స్మశాన వాటికకు నిధులు కేటాయించాలని వార్డ్ కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్ పలుమార్లు చైర్మన్ తో పాటు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోకుండా వ్యవహరించడంతో మంగళవారం కౌన్సిల్ సమావేశం జరుగుతున్న సమయంలో కార్యాలయం ఎదుట మోకాళ్లపై బైఠాయించి అర్ధ నగ్న ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామన్నపల్లి గ్రామంలో స్మశాన వాటిక లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గతంలో స్మశాన వాటికకు వెళ్లడానికి దారి లేదని తెలపడంతో స్థానిక తహసిల్దార్ తో మాట్లాడి దారిని సైతం ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు. అయినప్పటికీ మున్సిపాలిటీకి వచ్చిన నిధుల నుండి స్మశాన వాటికకు నిధులు మంజూరు చేయకుండా చైర్మన్ తో పాటు కమిషనర్ జాప్యం చేస్తున్నారని దీనికి తోడు వారికి అనుకూలంగా ఉన్న వారికి మాత్రమే నిధులు మంజూరు చేస్తున్నారు అంటూ ఆరోపించారు. వెంటనే అధికారులు స్పందించి ప్రజలకు అవసరమైన స్మశాన వాటికకు నిధులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాగా కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్ తీరు చర్చనీయాంశంగా మారింది.

# విభిన్నంగా హనుమజ్జయంతి

- తమిళనాట వింత సంస్కృతి



**చెన్నై, డిసెంబర్31 (నినాదం న్యూస్)** : హిందువులు జరుపుకునే పండగలలో హనుమాన్ జయంతి ఒకటి. అయితే ఈ హనుమాన్ జయంతిని ఒకొక్క రాష్ట్రంలో ఒకోక్క సారి జరుపుకుంటారు. తాజాగా తమిళనాడులోని ప్రముఖ నమక్కల్ ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇక్కడ ఆంజనేయ స్వామి విగ్రహం 18 అడుగుల పొడవుతో దేశంలోనే పొడవైన హనుమాన్ విగ్రహాలలో ఒకటిగా ప్రసిద్ధిగాంచింది. ఈ భారీ హనుమాన్ విగ్రహం ఏక శిలా విగ్రహం. ఇది 5వ శతాబ్దం నాటిదని నమ్మకం. ఈ ఆలయాన్ని ద్రావిడ శైలిలో పాండ్య పాలకులు నిర్మించారు. ఆలయ గర్భాలయానికి పైకప్పు ఉండదు. ఆంజనేయుడు తన నడుములో ఖడ్గాన్ని ధరించి సాలిగ్రామంతో చేసిన మాల చేతపట్టుకుని భక్తులకు దర్శనం ఇస్తాడు. దక్షిణ భారతదేశంలో హనుమంతుడి ఆలయాల్లో వడమాల నైవేద్యం ప్రసిద్ధి చెందింది. అయితే ఇలా వడలను స్వామికి నైవేద్యంగా సమర్పించడం వెనుక పురాణ కథ ఉంది. హనుమంతుడు చిన్నతనంలో.. బాల భానుడి చూసి.. అది తినే వస్తువుగా భావించి ఇష్టపడి.. సూర్యుడిని పట్టుకోవడానికి ఆకాశంలో ఎగురుతూ వెళ్తున్నాడు. అదే సమయంలో రాహు గ్రహం.. గ్రహణం కోసం సూర్యుడిని పట్టుకోవడానికి వస్తున్నాడు. ఇరువు ఒకే సమయంలో సూర్యుడి వైపు పయనించడం మొదలు పెట్టినా.. ఈ రేసులో, హనుమంతుడు, వాయు నందనుడు సులభంగా గెలిచాడు. బాల హనుమంతుని శౌర్యం చూసిన రాహువు హనుమంతుడిని మెచ్చుకున్నాడు. అంతేకాదు హనుమంతుడికి ఒక వరం ఇచ్చాడు. హనుమంతుడిని పూజించే వారు మినప పప్పుతో చేసిన ఆహారాన్ని నైవేద్యంగా సమర్పిస్తే రాహు దోషం నుంచి ఉపశమనం లభిస్తుందని పేర్కొన్నాడు. అయితే అలా సమర్పించే మినప పప్పు ప్రసాదం ఎలా ఉండాలో కూడా వివరించాడు. అందుకనే హనుమాన్ ఆలయాల్లో వడమాలలను భక్తులు సమర్పిస్తారు. అయితే ఈ వడమాలలోని వడల సంఖ్యకు నియమాలు లేవు.వాయుపుత్రుడి జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేకంగా అలంకరించారు. భారీ వడమాలను స్వామివారికి సమర్పించారు. మిళనాడులోని సేలం సమీపంలోని నమక్కల్ లో ఉన్న హనుమంతుడి ఆలయంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం తెల్లవారు జామున ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలను నిర్వహించి స్వామివారికి భారీ వడ మాలను సమర్పిమ్చారు. హనుమాన్ జయంతి వేడుకల నేపధ్యంలో మూల విరాట్ ను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ ప్రాంగణాన్ని వివిధ రకాల పువ్వులతో అలంకరించారు. స్వామివారిని భారీ సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఇక్కడ ఉన్న ఆంజనేయ స్వామి జయంతి ఉత్సవాలను ప్రతి ఏడాది మార్గశిర నెల తొలి నక్షత్రం రోజున నిర్వహిస్తారు. వేకువజామున 18 అడుగుల పొడవున్న స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు చేయడంతో పాటు 1,00,008 వడల తో తయారు చేసిన మాలను అలంకరించారు. విశేష పూజల అనంతరం కర్పూర హారతినిచ్చారు. మధ్యాహ్నం కొబ్బరి నూనె, పాలు, పెరుగు, చందనం, శనగ పిండి, పంచామృతంతో అభిషేకం చేశారు. సాయంత్రం 4 గంటలకు ఆంజనేయ స్వామికి ముత్తంగి అలంకరణ చేశారు. ఈ సందర్భంగా హనుమాన్ ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

# అడ్డగోలు హామీలతో ప్రజలను మోసం చేసిన రేవంత్‌రెడ్డి

- రైతులను రాబందుల్లా దోపిడీ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



**హైదరాబాద్, డిసెంబర్ 31 (నినాదం న్యూస్)** : అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. అన్ని వర్గాలను నట్టేట ముంచుతుందని బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. రైతులకు రైతుబంధు డబ్బులు జమ చేయకపోగా కాంగ్రెస్ రాబందులు ఉల్టా రైతులనే దోపిడీ చేస్తున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. జోగులాంబ జిల్లా ఐజ మండలంలో ఆర్డీఎస్ కెనాల్ కింద పండిరచిన వరి ధాన్యాన్ని గవర్నమెంట్ ఐకేపీ సెంటర్ల ద్వారా కొనుగోలు చేస్తున్నారు. చాలా చోట్ల మహిళా సమాఖ్య అధ్యక్షురాళ్ల అకౌంట్‌ను తమ గుప్పిట్లో పెట్టుకొని ఇదే అదనుగా ఐకేపీ సెంటర్ల దగ్గర కాంగ్రెస్ నాయకులు రైతులను పెద్ద ఎత్తున మోసం చేస్తున్నారు. క్వింటాల్‌కు నాలుగు కిలోల చొప్పున తక్కువ తూకం వేస్తున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఒక ఎకరం 30 క్వింటాలు దిగుబడి వస్తుంది.. కావున క్వింటాల్‌కి నాలుగు కిలోల చొప్పున తీసివేస్తే ఒక ఎకరం మీద రైతు రూ. 3500లు నష్టపోతున్నారు. మళ్లీ హమాలీ పేరిట క్వింటాల్ చొప్పున రూ. 46 వసూలు చేస్తున్నారు. ఈ లెక్క ప్రకారం సగటున ఒక ఎకరానికి ఐకేపీ సెంటర్ల ద్వారా గవర్నమెంట్‌కి విక్రయిస్తే రూ. 4880లు రైతులు నష్టపోతున్నామని ఇక్కడి రైతులు ఆవేదన చెందుతున్నారని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. కేసీఆర్ గవర్నమెంట్‌లో ఎకరాకు పెట్టుబడి సహాయంగా రూ. 5000 అందజేస్తే రేవంత్ రెడ్డి గవర్నమెంట్‌లో ఉల్టా ఎకరాకు రూ. 4880 నష్టపోతున్నారు. మొత్తం రైతుల నుండి దోచుకున్న సొమ్ము ఎకరాకు దాదాపు పదివేల రూపాయలన్న మాట! ఇట్ల గుట్టు చప్పుడు కాకుండా తెలంగాణ రైతులను ఇంకా ఎన్ని చోట్ల దోచుకుంటున్నారో ఈ కాంగ్రెసు కేడీలు! ఒక కన్నేసి ఉంచండి. రైతన్నలారా, తస్మాత్ జాగ్రత్త!! అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.

# ఐఆర్‌సీటీ మళ్లీ డౌన్

- ఇది నెలలో మూడోసారి.. తీవ్ర అసహనానికి గురైన ప్రయాణికులు




**న్యూఢిల్లీ, డిసెంబర్ 31 (నినాదం న్యూస్)** : ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజమ్ కార్పొరేషన్ వెబ్‌సైట్ మరోసారి డౌనయ్యింది. మంగళవారం ఉదయం ఆశ్చర్యకరంగా తత్కాల్ టికెట్ బుకింగ్ సమయంలోనే వెబ్‌సైట్ మొరాయించింది. దాంతో యూజర్లు తీవ్ర ఇబ్బందిపడ్డారు. ప్రస్తుతం వెబ్‌సైట్‌ను సరిదిద్దే పనులు కొనసాగుతు న్నాయని, అందువల్ల కొంతసేపు టికెట్ బుకింగ్‌లు, కాన్సిలేషన్‌లు చేయడం వీలుపడదని ప్రకటించారు. కాగా, ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ డౌన్ అవడం ఈ నెలలో ఇదే తొలిసారి కాదు. ఇప్పటికే రెండు సార్లు ఈ సమస్య వచ్చింది. తాజాగా మూడోసారి సమస్య తలెత్తింది. డిసెం బర్ 26న ఏకంగా గంటన్నర పాటు బుకింగ్స్ నిలిచిపోయాయి. అంత కు ముందు డిసెంబర్ 9న కూడా వెబ్‌సైట్ రెండు గంటలపాటు సతాయించింది. ఇప్పుడు న్యూ ఇయర్ సందర్భంగా టూర్ ప్లాన్ చేసు కున్నవాళ్లు టికెట్ బుక్ చేసుకుందామంటే సమస్య తలెత్తింది. వెబ్‌సైట్ ట్రాకర్ డౌన్ డిటెక్టర్ ప్రకారం దాదాపు 47 శాతం మందికి వెబ్‌సైట్ యాక్సెస్ కాలేదు. 42 శాతం మందికి యాప్ ఓపెన్ కాలేదు. 10 శాతం మంది టికెట్ బుకింగ్ చేసుకోలేకపోయారు. ఉదయం 10 గంటల నుంచి యూజర్లు పలు సమస్యలు ఎదుర్కొన్నారు. దీనిపై రైల్వేశాఖ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. గతంలో రెండుసార్లు సైట్ డౌన్ అయినప్పుడు కూడా రైల్వే శాఖ ఎలాంటి స్పందన తెలుపలేదు. కాగా ఈ నెలలో మూడు సందర్భాల్లోనూ తత్కాల్ టికెట్లు ప్రారంభం కావడానికి సరిగ్గా 10 నిమిషాల ముందే ఉదయం 9.50 గంటలకు సైట్ డౌన్ కావడం గమనార్హం.

# మన్మోహన్ భార్య గురుశరణ్ కౌర్‌కు భద్రత కొనసాగింపు

- కేంద్రం కీలక ప్రకటన విడుదల

**న్యూఢిల్లీ, డిసెంబర్31(నినాదం న్యూస్)** : ఇటీవల మృతి చెందిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ భార్యకు జడ్ ప్లస్ భద్రత కొనసాగించడంపై కేంద్ర ప్రభుత్వం మంగళవారం కీలక నిర్ణయం తీసుకుంది. మన్మోహన్ సింగ్ భార్య గురుశరణ్ కౌర్‌కు జడ్ ప్లస్ భద్రతను ఇకపై కొనసాగించాలని నిర్ణయించినట్లు కేంద్ర ప్రభుత్వం మంగళవారం స్పష్టం చేసింది. గురుశరణ్ కౌర్ విషయంలో జెడ్ ప్లస్ కేటగిరీ కింద సీఆర్‌పీఎఫ్ రక్షణ కొనసాగిస్తుందని వెల్లడిరచింది. అయితే ఆమె ప్రాణాలకు ముప్పునకు సంబంధించిన అంశంపై సమీక్ష తర్వాత నిర్వహిస్తామని తెలిపింది. ఈ రక్షణలో ఉన్నవారందరికీ భద్రత కొనసాగుతుందని వెల్లడిరచింది. సాధారణ ప్రక్రియలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది. 92 ఏళ్ల మన్మోహన్ సింగ్.. వృద్దాప్య సంబంధిత అనారోగ్య సమస్యలతో డిసెంబరు 26వ తేదీన ఢల్లీలోని ఎయిమ్స్‌లో తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. 1990వ దశకంలో ప్రధాని పీవీ నరసింహారావు కేబినెట్‌లో ఆర్థిక మంత్రిగా ఆయన పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దీంతో దేశంలో ఆర్థిక సరళీకరణ శకానికి ఆయన నాంది పలికారు. ఆయన అంత్యక్రియలు శనివారం రాజ్‌ఘాట్ సమీపంలోని నిగంబోధ్ ఘాట్‌లో ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించింది. ఇక మన్మోహన్ సింగ్ స్మారకంపై అటు అధికార బీజేపీ, ఇటు ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీల మధ్య విమర్శ, ప్రతి విమర్శలు చోటు చేసుకున్నాయి.

## కొండాపూర్ అపార్ట్‌మెంటులో అగ్నిప్రమాదం

- సకాలంలో మంటలు ఆర్పడంతో తప్పిన ముప్పు

**హైదరాబాద్,డిసెంబర్31(నినాదం న్యూస్)** : హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో మంగళవారం సాయంత్రం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. రాజరాజేశ్వరీ కాలనీ గెలాక్సీ అపార్ట్‌మెంట్‌లోని 9వ అంతస్తులో ఉన్న లాట్‌లో మంటలు చెలరేగాయి. ప్రమాద సమయంలో ఫ్లాట్‌లో ఎవరూ లేకపోవడంతో ముప్పు తప్పింది. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కొండాపూర్‌లోని గెలక్సీ అపార్ట్‌మెంట్స్ 9వ అంతస్తులో మంటలు చెలరేగాయి. గ్యాస్ సిలిండర్ పేలడంతో మంటలు వ్యాపించినట్లుగా స్థానికులు చెబుతున్నారు. మహిళ బాల్కనీలో ఉండటంతో ప్రమాదం తప్పింది ఇంట్లో వంట చేస్తున్న సమయంలో గ్యాస్ సిలిండర్ లీక్ అయ్యి మంటలు వ్యాపించాయి. ఈ ఘటన జరిగిన సమయంలో ఇంట్లో ఉన్న నలుగురు కుటుంబ సభ్యులు ఉన్నారు. ఎగిసిపడుతున్న మంటలను చూసి భయభ్రాంతులకు గురై ఇంట్లో ఉన్నవారు కిందకు వచ్చేశారు. ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం సంభవించింది. ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. . ఘటనస్థలికి అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఇదిలావుంటే హైదరాబాద్‌లోని బాలాపూర్ పరిధిలో మంగళవారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. బిస్మిల్లా కాలనీలోని ప్లాస్టిక్ గోదాంలో మంటలు చెలరేగాయి. మంటలు భారీగా ఎగసిపడుతున్నాయి. ఘటనస్థలికి అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ ఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళలనకు గురయ్యారు. ఈ ప్రమాదం ఎలా జరిగిందనే దానిపై పోలీసులు విచారణ చేపట్టారు. పక్కనున్న వారిని అక్కడ నుంచి దూరంగా పంపించి వేస్తున్నారు.

## కేసీఆర్ హయాంలో ఒక్క ప్రాజెక్ట్ పూర్తి కాలే

- మండిపడ్డ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్, డిసెంబర్31(నినాదం న్యూస్)** : కేసీఆర్ హయాంలో ఒక్క ప్రాజెక్టు పూర్తిగా నిర్మాణం చేయలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. గత ప్రభుత్వంలో రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేసి... నామమాత్రం ఆయకట్టు మాత్రమే చేశారని చెప్పారు. ప్రాజెక్టులపై ఆయన జలసౌధలో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..పాలమూరు రూ.27వేలు, సీతారామ ప్రాజెక్టు రూ.8వేలు ఖర్చు చేసి ఒక్క ఎకరా ఆయకట్టు కూడా ఇవ్వలేదన్నారు. 800 టీఎంసీల తెలంగాణకు 299 టీఎంసీ, ఆంధ్రాకు 519 టీఎంసీ గతంలో ఒప్పుకున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 500 టీఎంసీ నీళ్ల కోసం సర్కార్ ÷ట్ చేస్తోందని చెప్పారు. సమక్క సారలమ్మ 44 టీఎంసీలు త్వరలోనే క్లియర్ కాబోతున్నాయన్నారు.. రాబోయే ఐదేళ్లలో రికార్డు స్థాయిలో కొత్త ఆయకట్టు తేవాలని ముందుకు వెళ్తున్నామని చెప్పారు. 18వందల లష్కర్‌లను ఔట్ సోర్సింగ్ పద్ధతిలో నియమించబోతున్నామని తెలిపారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు వచ్చేలా ప్రణాళికలు చేస్తున్నామన్నారు.ఇరిగేషన్ శాఖలో పదోన్నతులు వచ్చే పది నెలల్లో పూర్తి చేస్తామన్నారు. అధికారులు బాధ్యతగా ఉండకపోతే కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎమ్మెల్యే ఫిర్యాదు మేరకు మిర్యాలగూడ ఏఈసీ సస్పెండ్ చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.


**MANAPPURAM HOME FINANCE LTD.**

**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**

ఇంతకముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్

CIN: U65923K12010PIC039179, యూనిట్ నెం. 301 -315, 3వ అంతస్తు, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093.

**స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

అది అలావుండగా, **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("MAHOFIN")** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ *(యాక్ట్), 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోపుగా నోటీసు నందు తెలియజేయబడిన మొత్తం మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా **రుణగ్రహీతలను మరియు సహ-రుణగ్రహీతలను** కోరుతూ **డిమాండ్ నోటీసు** జారీ చేసినారు. రుణగ్రహీత బకాయి మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 9తో చదువబడు సదరు *(యాక్ట్) యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇచ్చట దిగువ వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు **లాంఛనప్రాయంగా స్వాధీనము** చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేస్తూ నోటీసు ఇవ్వడమైనది. సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైననూ సంబంధిత ఆస్తుల ఒక్కొక్కటి కొరకు దిగువ తెలిపిన విధముగా **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారి ఛార్జికి లోబడి యుండునని ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు /రుణ ఖాతా నెంబర్ / బ్రాంచ్ | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తుల వివరణ | డిమాండ్ నోటీస్ పంపిన తేది & రావలసిన బకాయి మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1 | తాళ్ళపెల్లి పద్మ, తాళ్ళపెల్లి శ్రావణ్ /MHL01090016016/ కరీంనగర్ | తెలంగాణ, పిన్-505209, కరీంనగర్, పిఓ గోదావరిఖని, పెద్దపల్లి జిల్లా, రామగుండం మండలం, గోదావరిఖని టౌన్ లోకాలిటీ, ద్వారకానగర్ వద్ద 266 చ.గ.ల విస్తీర్ణము గల నెం. 17-3-351 గల ఇంటి యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** రోడ్డు, **పడమర:** కలవేన రాజీరు ఇ.నెం. 17-3-351/1, **దక్షిణం:** గాదర్ల రాయమల్లు ఇ.నెం. 17-3-337, **ఉత్తరం:** రోడ్డు. | 16-09-2024 & Rs.741715/- | 27-12-2024 |
| 2 | తస్లీమ్ సుల్తానా మొహమ్మద్, మొహమ్మద్ గౌస్ పాషా /MLAP0072000497/ వరంగల్ | తెలంగాణ, పిన్-506015, వరంగల్, పి.ఓ పెద్దపల్లి బిట్, వరంగల్ జిల్లా, క్రిష్ చర్చ్ దగ్గర, హన్మకొండ మండలం, కుమార్‌పల్లి గ్రామం, గుండ్ల సింగారం జీపి, సర్వే నెం. 177, జి.పి.హెచ్.నెం. 2-48 (పాత), ఇ.నెం. 54-1-159 (భాగము), 80.00 చ.గ.లు లేదా 66.88 చ.మీ.ల విస్తీర్ణము. **సరిహద్దులు: తూర్పు:** ఎండి. మోయిన్ పాషాకు బహుమతిగా ఇచ్చిన దాత ఇ.నెం. 54-1-159 (భాగము), **పడమర:** మీరున్నీసా బేగం భర్త అహ్మద్ అలీ ఖాళీ ప్రదేశము, **దక్షిణం:** గుండ్ల సింగారం జిపి రోడ్డు, **ఉత్తరం:** గాదె ఎల్లయ్య ఖాళీప్లాటు. | 18-09-2024 & Rs.633720/- | 27-12-2024 |
| 3 | జంగం బ్రాహ్మణి, జంగం అంజయ్య /MLAP0109007473/ కరీంనగర్ | తెలంగాణ, పిన్: 505505, కరీంనగర్, ఊటూరు పి.ఓ బస్టాప్ దగ్గర, కరీంనగర్ జిల్లా, మానకొండూరు మండలం మరియు లక్ష్మీపురం గ్రామం, 606.00 చ.గ.లు లేదా 509.4 చ.మీ.ల విస్తీర్ణానికి ఇ.నెం. 2 34. **సరిహద్దులు: తూర్పు:** రాపాక సంపత్ ఇల్లు, **పడమర:** కాలువ కనుకయ్య ఖాళీ ప్రదేశము, **దక్షిణం:** వేగురుపల్లి నుండి కరీంనగర్ రోడ్డు, **ఉత్తరం:** రాపాక చంద్రయ్య ఇల్లు. | 18-09-2024 & Rs.491042/- | 27-12-2024 |

తేది: 01.01.2025, ప్రదేశము: తెలంగాణ — సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

**UNITY Small Finance Bank**

**యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

కార్పొరేట్ కార్యాలయము: సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలిన, సాంటాక్రుజ్ (ఈ), ముంబయి-400098

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తుల కొరకు) రూల్ 8(1) చూడుము

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు దిగువ తెలిపిన తేదీనా జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదార్లను నోటీసులో తెలిపిన బకాయి మొత్తము నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. కానీ దిగువ తెలిపిన రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారులు సదరు మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు క్రింద తెలిపిన **ఆస్తిని స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను/సహ-రుణగ్రహీతలను మరియు హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు దానిపై తదుపరి వడ్డీ క్రింద వర్తించును.
సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)లోని నిబంధనల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీతలను/సహ-రుణగ్రహీతలను మరియు హామీదారులను కోరడమైనది.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/ హామీదారుల పేరు & రుణ ఖాతా నెం. | తనఖా ఆస్తులు/ సెక్యూర్డ్ ఆస్తి (ల) వివరణ | డిమాండ్ నోటీస్ తేది మరియు రావాల్సిన బకాయి మొత్తం |
|---|---|---|
| 1. సమ్మక్క సారక్క షీప్స్ అండ్ గోట్స్ సేల్స్ 2. మొగిలి సారయ్య 3. మొగిలి సరిత రుణ ఖాతా నంబర్లు: - USFB-WARLOAN000005007600 స్వాధీనం రకం: లాంఛనప్రాయముగా స్వాధీనత తేదీ: 27-12-2024 | తెలంగాణ రాష్ట్రం, కరీంనగర్ జిల్లా, చొప్పదండి మండలం, జిల్లా పరిషత్ కరీంనగర్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా గంగాధర, ఆర్నకొండ జిల్లా గ్రామం వద్ద ఉన్న దిగువ సరిహద్దులతో 611.80 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా, ఎసిసి రూఫ్ ఇంటి ఏరియాలో 314.58 చదరపు మీటర్లకు సమానమైన 374.50 చదరపు గజాల విస్తీర్ణం గల మొత్తం ఏరియాలో చొప్పదండి మండలం, ఆర్నకొండ గ్రామం, అర్నకొండ గ్రామపంచాయతీ, ఇంటి నెంబర్ 7-60/5/ఎఫ్2 లో సర్వే నంబర్ 57/ఎ లోని ఖాళీ ప్రదేశముతో ఇంటి స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు: తనఖా డాక్యుమెంట్ ప్రకారం సరిహద్దులు: తూర్పు: 12 అడుగుల దారి, పడమర: కాటం రాజమౌళి భూమి, ఉత్తరం: 9 అడుగుల నలుపు దారి, దక్షిణం: కాటం పుష్పమ్మ భూమి. | డిమాండ్ నోటీసు తేది: 08.10.2024 మొత్తం 08.10.2024 నాటికి రూ.20,59,501.18/- (రూపాయలు ఇరవై లక్షల యాభై తొమ్మిది వేల ఐదు వందల ఒకటి మరియు పైసలు పద్దెనిమిది మాత్రమే) + వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలు. |
| 1. ఎస్ఎస్ఎస్ కంప్యూటర్ సర్వీస్ పాయింట్ సాయి టెక్నాలజీ 2. బల్లికొండ సతీష్ 3. బల్లికొండ సంధ్య రుణ ఖాతా నంబర్లు: USFBHYD-LOAN000005008115 స్వాధీనం రకం: భౌతికముగా స్వాధీనం తేదీ: 30-12-2024 | జిల్లా రిజిస్టర్ వరంగల్ మరియు జాయింట్ సబ్ రిజిస్టర్ వరంగల్ (ఆర్. ఓ) అధికార పరిధిలోని రిజిస్ట్రేషన్ లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వరంగల్ జిల్లా ప్రస్తుతం హనుమకొండ జిల్లా, హంటర్ రోడ్డు, సంతోషిమాత కాలనీ, హంటర్ రోడ్ సంతోషిమాత కాలనీ వద్ద ఉన్న జి డబ్ల్యు ఎం సి ఇంటి నెంబర్ 12/08/236/4/1 గల 100 చదరపు గజాలు లేదా 83.61 చదరపు మీటర్లు విస్తీర్ణం గల ఉరూస్ గ్రామంలోని సర్వేనెంబర్ 661 లో ప్లాట్ నెంబర్ 14 మరియు 12/బి (పార్ట్) లోని ఖాళీ ప్రదేశముతో మొదటి అంతస్తు యొక్క స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం) సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: 30 అడుగుల వెడల్పు రోడ్డు మరియు ఖాళీ ప్రదేశం, పడమర: ఖాళీ ప్రదేశం. | డిమాండ్ నోటీసు తేది: 21.05.2024 మొత్తం 18.05.2024 నాటికి రూ.27,63,018/- (రూపాయలు ఇరవై ఏడు లక్షల అరవై మూడు వేల పద్దెనిమిది మాత్రమే) + వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలు. |

తేది: 01.01.2025
ప్రదేశం: తెలంగాణ
సం/- (అధీకృత అధికారి) యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

**కెనరా బ్యాంక్**
భారత ప్రభుత్వ రంగ సంస్థ
సిండికేట్ Syndicate

**రీజినల్ ఆఫీస్ సౌత్**
**రికవరీ సెక్షన్, హైదరాబాద్**
**ఫోన్: 040-23208655 / 8332940061**
**Email : rohyd3rec@canarabank.com**

**అమ్మకపు ప్రకటన**

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002) నందలి రూల్ 8(6)లోని నిబంధనలతో చదవబడుతూ స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలము అమ్మకపు ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా దిగువ తెలిపిన స్థిరాస్తిని సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/ కుదువ పెట్టగా వాటిని **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **లాంఛనముగా స్వాధీనము** చేసుకొని, కెనరా బ్యాంక్‌కు బకాయి ఉన్న మొత్తం మరియు దానిపై లెక్కించని వడ్డీ మరియు బ్యాంక్ చార్జీలతో వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తులను ఎక్కడ ఎలా వుందో, ఏది ఎలా ఉందో, ఏదైతే ఎలా ఉందో అది అలానే ప్రాతిపదికన అమ్మబడును.

**ఇ-వేలము తేది & సమయం: 17.01.2025న ఉ॥ 11.30 గం॥ల నుండి మ॥ 1.30 గం॥ల వరకు**
(అమ్మకం పూర్తగు వరకు ప్రతి 5 నిమిషములకు ఒకసారి అపరిమిత పొడిగింపుతో)

క్ర.సం. 1) జెఎన్ఎన్ కాలనీ బ్రాంచ్: రుణగ్రహీత(లు)/హామీదారు(ల) పేరు మరియు చిరునామా: మెస్సర్స్ సునీత టెక్నాలజీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్., ఫ్లాట్ నెం 102, 1వ అంతస్తు కెఎస్ఆర్ అపార్ట్‌మెంట్స్. 3. ఉజ్గిరే సునీత భర్త ఉజ్గిరే చంద్రకాంత్, స్నేహ నగర్ కాలనీ, ఇ.నెం. 1-4- 55/102, ఫ్లాట్ నెం 4, సర్వే నెం. 19 & 20 (భాగం), స్ట్రీట్ నెం. 8, హబ్సిగూడ, హైదరాబాద్ - 500007, ఫ్లాట్ నెం.102, కెఎస్ఆర్ అపార్ట్‌మెంట్స్, స్ట్రీట్ నెం. 8, హబ్సిగూడ, హైదరాబాద్-500007. 2. ఉజ్గిరే చంద్రకాంత్, ఫ్లాట్ నెం.102, కెఎస్ఆర్ అపార్ట్‌మెంట్స్, స్ట్రీట్ నెం. 8, హబ్సిగూడ, హైదరాబాద్-500007.
(27.12.2024) నాటికి మొత్తం ఒప్పంద బకాయిలు: రూ. 76,77,779.64 (రూపాయలు డెబ్బై ఆరు లక్షల డెబ్బై ఏడు వేల ఏడు వందల డెబ్బై తొమ్మిది మరియు పైసలు అరవై నాలుగు మాత్రమే) + 27.12.2024 నుండి లెక్కించని వడ్డీ మరియు బ్యాంక్ ఛార్జీలు అదనము. డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత ఏవైనా చెల్లించినచో లెక్కించబడును. తేది: 27.12.2024 నాటి అమ్మకపు నోటీసు ప్రకారం.

స్థిరాస్తి పూర్తి వివరణ మరియు వివరములు:

తెలంగాణ, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా (పూర్వపు రంగారెడ్డి జిల్లా) ఉప్పల్ మండలం మరియు మున్సిపాలిటీ, హబ్సిగూడ గ్రామం, స్నేహ నగర్ కాలనీ వద్ద గల సర్వే నెం. 19 & 20 (భాగము)లో ప్లాట్ నెం. 4 పై మొత్తం 480 చ.గ.లు లేదా 397 చ.మీ.ల విస్తీర్ణము గల భూమిలో 34.00 చ.గ.లు లేదా 28.42 చ.మీ.ల విస్తీర్ణము గల అవిభాజ్యవాటాతో పాటు 1200 చ.అ.ల (కామన్ ఏరియాలు కలుపుకొని) విస్తీర్ణము గల ప్లింత్ ఏరియాతో మున్సిపల్ నెం. 1-4-55/102తో గల ఆవరణములో నిర్మించిన కె.ఎస్.ఆర్. అపార్ట్‌మెంట్స్‌లోని 1వ అంతస్తులో రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. 102 యావదాస్తి. భూమి సరిహద్దులు: ఉత్తరం: ఇ.నెం. 4-43/3, పి.నెం. 1 & రోడ్డు, దక్షిణం: పొరుగువారి భూమి, తూర్పు: టార్షన్ ప్రొడక్ట్స్, పడమర: ప్లాట్ నెం. 5. ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశము, దక్షిణం: ఫ్లాట్ నెం. 101, తూర్పు: ఫ్లాట్ నెం. 103, లిఫ్ట్ & కారిడార్, పడమర: ఖాళీ ప్రదేశము (యు. చంద్రకాంత్)

**రిజర్వు ధర: రూ. 56,60,000/-** **బయానా: రూ. 5,66,000/-**

* బ్యాంక్‌కు తెలిసినంతవరకు తాకట్టు రుణభారములు ఏమీ లేవు.
* అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వారి వెబ్‌సైట్ (www.canarabank.com)లో ఏర్పాటు చేసిన ఇ-వేలంకు అనుసంధానం చేస్తూ రెఫర్ చేయడమైనది లేదా శ్రీ ఎన్. హనుమప్ప, జెఎన్ఎన్ కాలనీ బ్రాంచ్, హైదరాబాద్, కెనరా బ్యాంక్, ఫోన్ నెం. 9440905033 వారిని ఏదైనా పని దినమున కార్యాలయ పని వేళలో సంప్రదించవచ్చును. రిజర్వుధరలో 10% బయానా మొత్తాన్ని అధీకృత అధికారి, కెనరా బ్యాంక్, జెఎన్ఎన్ కాలనీ వారి పేరున డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో డిపాజిట్ చేయవలెను లేదా కెనరా బ్యాంక్, జెఎన్ఎన్ కాలనీ బ్రాంచ్, ఖాతా నెం. 209272434, IFSC Code: CNRB0013045 ఖాతాకు జమ అయ్యేలా RTGS/NEFT/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా 16.01.2025 రా॥ 11.00గం॥లోగా డిపాజిట్ చేయవలెను. లేదా రిజర్వు ధర 10% బయానా మొత్తముగా మెస్సర్స్ PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (E-bkray) యొక్క ఇ-వ్యాలెట్ పోర్టల్‌కు నేరుగా లేదా చలాన్ జనరేట్ చేయుట ద్వారా, సదరు చలాన్‌లో RTGS/NEFT ఖాతా వివరముల ద్వారా ఇఎండి డిపాజిట్ చేయవచ్చును.

క్ర.సం. 2) హైదరాబాద్ ఉప్పల్ బ్రాంచ్: రుణగ్రహీత(లు)/హామీదారు(ల) పేరు మరియు చిరునామా: 1. మెస్సర్స్ ఆక్వా పాలీప్లాస్ట్, ప్లాట్ నెం.80ఎ/ 80బి, ఫేజ్-3, ఐడిఎ శ్రీ ఉదయ్ శంకర్ సాగర్ డోర్ నెం. 1-7-71/67/ఎ, ప్లాట్ నెం. 67, చర్లపల్లి, ఘట్‌కేసర్ మండలం, మేడ్చల్ జిల్లా, తెలంగాణ- 500051, 2. శ్రీ నగిడి జగన్ మోహన్ రెడ్డి తండ్రి ఎన్. కృష్ణా రెడ్డి, నివాసం: ఇం.నెం. 4 9 1 1, బుద్ధా నగర్, పీర్జాదిగూడ, హైదరాబాద్- 500039. దేవి నిలయం, మహేశ్వరి నగర్, స్ట్రీట్ నెం. 8, హబ్సిగూడ- 500007
(27.12.2024) నాటికి మొత్తం బకాయిలు: రూ. 2,19,94,593.41 (రూపాయలు రెండు కోట్ల పంతొమ్మిది లక్షల తొంభై నాలుగు వేల ఐదు వందల తొంభై మూడు మరియు పైసలు నలభై ఒకటి మాత్రమే) + 24.10.2024 నుండి లెక్కించని వడ్డీ మరియు బ్యాంక్ ఛార్జీలు అదనము. డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత ఏవైనా చెల్లించినచో లెక్కించబడును. తేది: 27.12.2024 నాటి అమ్మకపు నోటీసు ప్రకారం.

స్థిరాస్తి పూర్తి వివరణ మరియు వివరములు:

శ్రీ ఉదయ్ శంకర్ సాగర్ పేరున ఉంది రంగారెడ్డి జిల్లా, ఉప్పల్ మండలం, హబ్సిగూడ గ్రామం, సర్వే నెం.లు 30 మరియు 31లలోని ప్లాట్ నెం.67లో 200 చ.గ.ల విస్తీర్ణము గల భూమితో పాటు డోర్ నెం. 1-7-70-67/ఎ (మున్సిపల్ రికార్డ్ ప్రకారం డోర్ నెం. 1-7-71/67/ఎ) గల నివాస గృహం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.62, దక్షిణం: 30' వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం.66, పడమర: ప్లాట్ నెం.68.

**రిజర్వు ధర: రూ. 2,27,03,000/-** **బయానా: రూ. 22,70,300/-**

* బ్యాంక్‌కు తెలిసినంతవరకు తాకట్టు రుణభారములు ఏమీ లేవు. * అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వారి వెబ్‌సైట్ (www.canarabank.com)లో ఏర్పాటు చేసిన ఇ-వేలంకు అనుసంధానం చేస్తూ రెఫర్ చేయడమైనది లేదా వి. శ్రీనివాస రావు, హైదరాబాద్ బ్రాంచ్, కెనరా బ్యాంక్, ఫోన్ నెం. 9440423680 వారిని ఏదైనా పని దినమున కార్యాలయ పని వేళలో సంప్రదించవచ్చును.

రిజర్వుధరలో 10% బయానా మొత్తాన్ని అధీకృత అధికారి, కెనరా బ్యాంక్, ఉప్పల్ బ్రాంచ్ వారి పేరున డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో డిపాజిట్ చేయవలెను లేదా కెనరా బ్యాంక్, ఉప్పల్ బ్రాంచ్, ఖాతా నెం. 209272434, IFSC Code: CNRB0000670 ఖాతాకు జమ అయ్యేలా RTGS/NEFT/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా 16.01.2025 రా॥ 11.00గం॥లోగా డిపాజిట్ చేయవలెను. లేదా రిజర్వు ధర 10% బయానా మొత్తముగా మెస్సర్స్ PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (E-bkray) యొక్క ఇ-వ్యాలెట్ పోర్టల్‌కు నేరుగా లేదా చలాన్ జనరేట్ చేయుట ద్వారా, సదరు చలాన్‌లో RTGS/NEFT ఖాతా వివరముల ద్వారా ఇఎండి డిపాజిట్ చేయవచ్చును.

క్ర.సం. 3) సైదాబాద్ కాలనీ బ్రాంచ్: రుణగ్రహీత(లు)/హామీదారు(ల) పేరు మరియు చిరునామా: రుణగ్రహీత/తనఖాదారు: శ్రీ వంగల యాదగిరి రెడ్డి తండ్రి వి చిన్న రామి రెడ్డి, 8-6-1117/5, బాలాజీ నగర్, బిఎన్ రెడ్డి నగర్, వనస్థలిపురం, హైదరాబాద్ -500070. (27.12.2024) నాటికి మొత్తం బకాయిలు: రూ. 42,59,051.86 (రూపాయలు నలభై రెండు లక్షల యాభై తొమ్మిది వేల యాభై ఒకటి మరియు పైసలు ఎనభై ఆరు మాత్రమే) + 27.12.2024 నుండి లెక్కించని వడ్డీ మరియు బ్యాంక్ ఛార్జీలు అదనము. డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత ఏవైనా చెల్లించినచో లెక్కించబడును. తేది: 27.12.2024 నాటి అమ్మకపు నోటీసు ప్రకారం.

స్థిరాస్తి పూర్తి వివరణ మరియు వివరములు:

తెలంగాణ రాష్ట్రం-500035, రంగారెడ్డి జిల్లా, సరూర్ నగర్ మండలం, మన్సూరాబాద్ గ్రామం, చంద్రపురి కాలనీ వద్ద ఉన్న సర్వే నెం. 64లో ప్లాట్ నెం. 26 పై 80 చ.గ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో పాటు 1030 చ.అ.ల కట్టుబడి ప్రదేశముతో నిర్మించిన సాయి జ్యోతి మ్యాన్షన్, జిహెచ్ఎంసి నెం. 3-8-314 (పాత నెం. 3-8-170) ఆవరణములో 1వ అంతస్తులో దక్షిణం వైపు (సైట్‌లో మార్క్ చేసినట్లు) ఫ్లాట్ నెం. 4తో రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ యావదాస్తి. మొత్తం భూమి కొరకు సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి భూమి, దక్షిణం: ప్లాట్ నెం. 23, తూర్పు: 30 అ.ల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం.27. ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: స్టెయిర్‌కేస్, కారిడార్ మరియు ఉత్తరం వైపు ఫ్లాట్ (నెం. 3 గా మార్క్ చేసినట్లు), దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: ఖాళీ ప్రదేశం.

**రిజర్వు ధర: రూ. 54,61,000/-** **బయానా: రూ. 5,46,100/-**

* బ్యాంక్‌కు తెలిసినంతవరకు తాకట్టు రుణభారములు ఏమీ లేవు. * అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వారి వెబ్‌సైట్ (www.canarabank.com)లో ఏర్పాటు చేసిన ఇ-వేలంకు అనుసంధానం చేస్తూ రెఫర్ చేయడమైనది లేదా శ్రీ రాజేష్ కుమార్, సైదాబాద్ బ్రాంచ్, హైదరాబాద్ కెనరా బ్యాంక్, ఫోన్ నెం. 7282082480 వారిని ఏదైనా పని దినమున కార్యాలయ పని వేళలో సంప్రదించవచ్చును.

రిజర్వుధరలో 10% బయానా మొత్తాన్ని అధీకృత అధికారి, కెనరా బ్యాంక్, ఉప్పల్ బ్రాంచ్ వారి పేరున డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో డిపాజిట్ చేయవలెను లేదా కెనరా బ్యాంక్, ఉప్పల్ బ్రాంచ్, ఖాతా నెం. 209272434, IFSC Code: CNRB0002818 ఖాతాకు జమ అయ్యేలా RTGS/NEFT/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా 16.01.2025 రా॥ 11.00గం॥లోగా డిపాజిట్ చేయవలెను. లేదా రిజర్వు ధర 10% బయానా మొత్తముగా మెస్సర్స్ PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (E-bkray) యొక్క ఇ-వ్యాలెట్ పోర్టల్‌కు నేరుగా లేదా చలాన్ జనరేట్ చేయుట ద్వారా, సదరు చలాన్‌లో RTGS/NEFT ఖాతా వివరముల ద్వారా ఇఎండి డిపాజిట్ చేయవచ్చును.

ఇతర నియమ నిబంధనలు: ఎ) సదరు వేలం/ బిడ్డింగ్ "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్" ద్వారా వెబ్‌సైట్: https://ebkray.in/. ద్వారా నిర్వహించబడును. బిడ్డర్లు ఇ-వేలం అమ్మకపు ప్రొసీడింగ్స్‌లో భాగముగా వెబ్‌సైట్‌లోని వివరణాత్మక నిబంధనలు చదువుకోవలసిందిగా కోరడమైనది. బి) సదరు ఆస్తిని అధీకృత అధికారి ముందస్తు అనుమతితో తేది: 15.01.2025న ఉ॥ 11.00గం॥ల నుండి మ॥ 3.00గం॥ల మధ్య తనిఖీ చేసుకోవచ్చును. సి) పైన తెలిపిన విధంగా రిజర్వు ధర ప్రకారం వేలం ప్రారంభమవుతుంది. బిడ్డర్లు రూ. 10,000/- గుణాంకాలలో వారి ఆఫర్‌లను పెంచుకోవచ్చును. డి) వేలం ముగిసిన మీదట అత్యధిక బిడ్డు (రిజర్వుధర కంటే ఎక్కువగా) దాఖలు చేసిన బిడ్డరు గెలుపొందిన బిడ్డరుగా ప్రకటించబడతారు. సెక్యూర్డ్ క్రెడిటార్‌చే నిర్ధారణకు లోబడి గెలుపొందిన బిడ్డరుపేరున అమ్మకం నిర్ధారించబడుతుంది. ఇ) అమ్మకం ప్రొసీడింగ్స్‌లో రూ. 50.00 లక్షలు (రూపాయలు యాభై లక్షలు మాత్రమే) మరియు అంతకు మించినచో విజేత బిడ్డరు అమ్మకం ప్రొసీడింగ్స్‌లో 1% టిడిఎస్ రేటుగా తగ్గించబడును మరియు టిడిఎస్ సర్టిఫికెట్ యొక్క ఒరిజినల్ రశీదు బ్యాంకుకు దాఖలు చేయవలెను.

ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి, కెనరా బ్యాంక్




సంపాదకీయం

# కొత్త సంవత్సరంలో ప్రజల కోసం పనిచేయాలి !

కొత్త సంవత్సరంలో అధికార విపక్షాలు పరస్పర విమర్శలు మాని ఇక ప్రజల కోసం పనిచేయాలి. ప్రజలు లక్ష్యంగా సమస్యలపై పోరాడాలి. నిర్మాణాత్మక పాత్ర పోషించాలి. లేకుంటే ప్రజల్లో ఇరు పక్షాల పట్ల ఏహ్యాభావం ఏర్పడగలదు. ఇకపోతే రాజకీయంగా 2024 సంవత్సరం కాంగ్రెస్‌కు కలసి రాగా..ప్రధాని మోడీకి మాత్రం హెచ్చరిక చేసింది. రెండు పర్యాయాలు అత్యధిక మెజార్టీతో గెలిచిన బిజెపి..మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో మాత్రం బాగా దెబ్బతిని మెజార్టీకి దూరంగా ఉండాల్సిన దుస్థితి ఏర్పడిరది. ఇదో హెచ్చరికగా గుర్తించాల్సిన మోడీ..అలా చేయడం లేదు. పాలనలో మార్పు కనిపించడం లేదు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పెద్దగా దృష్టి పెట్టడం లేదు. ఇదే ఏడాది కాంగ్రెస్ పార్టీకి కొద్దో గొప్పో కలిసొచ్చిందనే చెప్పాలి. ఎందుకంటే.. ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆ పార్టీ ప్రతిపక్ష హోదాను దక్కించుకొంది. దీంతో లోక్‌సభలో ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేతగా బాధ్యతలు చేపట్టారు. ఇక కేరళలోని వయనాడ్ లోక్ సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో ప్రియాంకగాంధీ భారీ మెజార్టీతో గెలుపొందారు. దాంతో ఆమె సైతంపార్లమెంట్ సభ్యురాలిగా తొలిసారిగా లోక్ సభలో అడుగు పెట్టారు. ఇది ఓ రకంగా సోనియా కుటుంబానికి కలిసి వచ్చిన అంశంగా చెప్పుకోవాలి. వారికి పార్టీలో ఇక తిరుగు లేదన్న విధంగా పరిస్థితి మారింది. అన్నా చెల్లెళ్లు లోక్‌సభలో, తల్లి సోనియా రాజ్యసభలో ఉన్నారు. 2004 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి సారథ్యంలో మోదీ పాలన పగ్గాలు చేపట్టిన నాటి నుంచి వరుసగా జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో.. అంటే 2019లో సైతం కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష హోదాను దక్కించుకోలేదు. కానీ 2024 ఎన్నికల్లో మాత్రం ఆ పార్టీ ఆ హోదాను దక్కించుకోవడమే కాకుండా.. ప్రియాంక సైతం ఎంపీగా గెలుపొందారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ గాంధీ.. తమ కుటుంబానికి కంచుకోట అయిన ఉత్తరప్రదేశ్‌లోని అమేథితోపాటు కేరళలోని వయనాడ్ నుంచి ఎన్నికల బరిలో నిలిచారు. అయితే అమేథి నుంచి బీజేపీ అభ్యర్థిగా స్మృతీ ఇరానీ బరిలో నిలిచారు. దీంతో ఈ నియోజకవర్గం ప్రజలు ఆమెకు పట్టం కట్టారు. వయనాడ్ నుంచి రాహుల్ గెలుపొందారు. ఇక 2024 ఎన్నికల పోలింగ్ మొత్తం 7 దశల్లో జరిగింది. దీంతో వయనాడ్ ఎంపీ అభ్యర్థిగా రాహుల్ గాంధీ నామినేషన్ వేశారు. తొలి దశలోనే ఈ నియోజకవర్గం పోలింగ్ జరిగింది. అనంతరం రాయబరేలి నుంచి సైతం పోటీ చేయాలని ఆయనపై పార్టీ ఒత్తిడి తీసుకు వచ్చింది. దీంతో ఆయన ఆ స్థానం నుంచి బరిలో దిగారు. ఇక ఎన్నికల ఫలితాల్లో ఆయన రెండు స్థానాల నుంచి విజయకేతనం ఎగుర వేశారు. అయితే ఈ రెండు స్థానాల్లో ఒక స్థానాన్ని ఆయన వదులుకోవాల్సి వచ్చింది. దీంతో రాహుల్ గాంధీ వయనాడ్ స్థానాన్ని వదులు కోవాగా, ఈ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. దాంతో ఈ స్థానం నుంచి ప్రియాంక గాంధీని కాంగ్రెస్ పార్టీ బరిలో నిలిపింది. ఈ ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీ అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. అలా ఆమె సైతం లోక్ సభలో అడుగు పెట్టారు. అదీకాక.. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా దేశంలోని వివిధ ప్రాంతాల్లో ప్రచార కార్యక్రమాల్లో మాత్రమే పాల్గొనే ప్రియాంక గాంధీ ఇలా లోక్ సభలో అడుగు పెట్టేందుకు వయనాడ్ వేదికగా మారింది. లోక్ సభలో ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీకి మరో గొంతుక ప్రియాంక రూపంలో తోడు అయినట్లు అయింది. మొన్నటి శీతాకాల సమావేశాల్లో ఆమె గట్టిగానే నిలబడ్డారు. తన సత్తా చాటారు. హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా పరాజయం పాలైన తర్వాత ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గురించి కాంగ్రెస్ తన ఆందోళనా స్వరాన్ని పెంచింది. ఎన్నికల సమగ్రతకు సంబంధించి చాలా అంశాలున్నాయి. వాటి పట్ల భారత ఎన్నికల సంఘం స్వచ్ఛంగా వుండాల్సిన అవసరముంది. ఇదే సమయంలో ఎన్నికల సంఘం తీరుపై సుప్రీంలో కేసు కూడా దాఖలు చేసింది. ఇ.వి.ఎం లను ఎలక్ట్రానిక్ ట్యాంపరింగ్ చేసే ముప్పు కొనసాగిందన్న వాదనతో కాంగ్రెస్ గొంతెత్తుతోంది. అది కూడా ఎంపిక చేసుకున్న అంశాలపైనే, అందులోనూ ఓడిపోయిన వాటిపైనే మాట్లాడుతోంది. ఇ.వి.ఎం లకు సంబంధించి అవకతవకల ముప్పు వుందని సూచించేలా పరోక్షంగా లేదా ముందుగానే ప్రోగ్రామింగ్ చేయడం ద్వారా ట్యాంపరింగ్ జరిగి వుంటుందన దానికి ఎలాంటి ఆధారాలు లేవని కాంగ్రెస్ నేతలే కొందరు బహిరంగంగా అభిప్రాయపడ్డారు. ఇద్దరు ప్రతిపక్ష నేతలు నేషనల్ కాన్ఫరెన్స్ నేత, జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, తృణమూల్ కాంగ్రెస్ నేత అభిషేక్ బెనర్జీ కూడా ఈ ఆరోపణలతో తమకు సంబంధం లేదని అన్నారు. ఇ.వి.ఎం లలో చాలా కచ్చితంగా, తెలివిగా అవకతవకలకు పాల్పడ్డారని భావించేందుకు వీల్లేదు. ఎందుకంటే, కొన్ని రాష్ట్రాల్లో బిజెపి విజయం సాధించింది, మరికొన్ని రాష్ట్రాల్లో ఓడిపోయింది. కాబట్టి ఇక్కడ ఆ లాజిక్ పని చేయడం లేదు. ఇదంతా కాకపోయినా 2024 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి సంపూర్ణ మెజారిటీని సాధించలేకపోయింది. పైగా, ఈ ఫలితాలన్నీ మరీ ముఖ్యంగా హర్యానా, మహారాష్ట్ర, జార్ఖండ్ ఫలితాలు సామాజిక, రాజకీయ సమీకరణలు ఎలా పనిచేసినవో సరిగానే వివరించాయి. మహారాష్ట్రలో ఇవిఎంల ట్యాంపరింగ్‌పై సుప్రియా కూడా విభేదించారు. ఇలా జరిగివుంటే అందరం ఓడిపోయేవారమన్న భావనను వ్యక్త పరిచారు. అంతెందుకు ఇవిఎంల ట్యాంపరింగ్ జరిగివుంటే బిజెపి కేంద్రంలో భారీ మెజార్టీతో గెలిచేవారు. రాయబరేలీ, అమేథీ, వయనాడ్‌లలో కూడా బిజెపి గెలిచివుండేది. కాబట్టి ఈ విషయాల జోలికి ఇక పోకపోవడమే మంచిది. ఇవిఎంల గురించి గతంలో ఎన్నికల సంఘం పలుమార్లు వివరణ ఇచ్చింది. కాంగ్రెస్ ఈ విషయంలో అతిగా మాట్లాడడం మానుకోవాలి. ఎందుకంటే ఇవిఎంల ట్యాంపరింగ్ జరిగివుంటే కాంగ్రెస్ ఈ స్థాయికి వచ్చేది కాదు. అలాగే మోడీ కూడా భారీ మెజార్టీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే వారు. ఇకపోతే మోడీ కూడా ఎన్నికల ఫలితాలను బేరీజు వేసుకుని ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై దృష్టి పెట్టాలి. క్షుద్ర రాజకీయాలు మాని ప్రజా సంక్షేమంపై దృష్టి సారించకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. కాంగ్రెస్ కూడా ప్రజల సమస్యలు ఎజెండాగా నిర్మాణాత్మక విపక్ష పాత్రను పోషించాలి.

# ఆందోళనకరంగా ఆహార ద్రవ్యోల్బణం


**పెరుగుతున్న ధరలతో సామాన్యలకు కష్టం దిగజారుతున్న జీవన ప్రమాణాలపై నిర్లక్ష్యం**

**న్యూఢిల్లీ :**
ద్రవ్యోల్బణాన్ని అదుపులోనే ఉంచామని చెబుతున్న మోడీ ప్రభుత్వం ఆహార ద్రవ్యోల్బణం పెరుగుదలపై మాత్రం అబద్దాలు చెబుతోంది. మరో వైపు నిత్యావసరాల ధరల అదుపునకు ఆహార పదార్థాల నిల్వలపై పరిమితులు, ఎగుమతులపై నిషేధం, ఎక్స్‌పోర్టులపై సుంకాల పెంపు వంటి కాయకల్ప చర్యలతో ప్రజలను మభ్య పెట్టాలని చూస్తోంది. ఆ చర్యలు ధరల పెరుగుదలను స్వల్పంగా కూడా కట్టడి చేయలేక పోతున్నాయని పూట గడవటం కష్టంగా పరిణమించిన ప్రజల దైనందన జీవనం తెలియజేస్తోంది. ఆహార ద్రవ్యోల్బణం పెరగడానికి మరొక ముఖ్య కారణం వ్యవసాయ సంక్షోభం, వాతావరణ మార్పులు. ప్రభుత్వ విధానాలు వ్యవసాయ రంగాన్ని బలిపీఠం మీదికి ఎక్కించగా, కరువులు, తుపాన్లు, ఇతర విపత్తులు సాగును ఛిన్నాభిన్నం చేస్తున్నాయి. దేశంలో ఆహార పదార్ధాల ధరలు ఠారెత్తిస్తున్నాయని కేంద్ర గణాంక శాఖ తాజాగా విడుదల చేసిన 'కుటుంబ వినియోగ వ్యయం–2023–24'

నివేదిక స్పష్టం చేసింది. కొత్త గృహ వినియోగ సర్వే డేటా అంతకు ముందు సంవత్సరం కంటే ఆహార పదార్ధాలపై వ్యయం పెరిగిందని వెల్లడిరచింది. ఈ సర్వే గతేడాదికి సంబంధించినది. ఈ సంవత్సరం డేటా కనుక వస్తే ధరల వికటాట్ట హాసం మరింత ఆవిష్కృతం అవుతుంది. 2023–24లో కుటుంబ నెలవారీ ఖర్చుల్లో గ్రామీణులు ఆహారం కోసం చేసిన ఖర్చు 47.04 శాతం కాగా అంతకు ముందు సంవత్సరం ఆ వ్యయం 46.40 శాతంగా ఉంది. నిరుడు పట్టణ వాసుల్లో ఆహారం కోసం చేసిన ఖర్చు 39.68 శాతం కాగా మునుపటి ఏడాది అది 39.17 శాతం. కుటుంబాల ఆహార ఖర్చు అంతకంతకూ పెరగడమంటే దానర్థం నిత్యావసరాలైన బియ్యం, ఉప్పు, పప్పు, చక్కెర, వంట నూనె, కూరగాయల ధరలు పెరుగుతున్నాయనే. ధరల పెరుగుదల ఆహార ద్రవ్యోల్బణం పెరుగుదల తీవ్రతను సూచిస్తోంది. పెరుగుతోందన్నది వాస్తవ చిత్రం.పోషకాహార లోపం వలన చిన్నారుల్లో, మహిళల్లో ఎదురవుతున్న ఆరోగ్య సమస్యలు రోజూ చర్చించుకుంటున్నవే. ప్రపంచ ఆకలి సూచిలో భారత దేశం స్థానం ఎక్కడో చిట్ట చివరన కునారిల్లుతోంది. కొన్నేళ్లుగా మన స్థానంలో ఎలాంటి మార్పు లేదు. 2030 నాటికి ఆకలి లేని ప్రపంచాన్ని సాధించాలని ఐక్య రాజ్యసమితి నిర్దేశిరచిన లక్ష్యం సమీప భవిష్యత్తులో నెరవేరే జాడ కనిపించట్లేదు. ఈ పరిస్థితుల్లో ఆహార వస్తువుల ధరల పెరుగుదల, ప్రమాదకర స్థాయికి ఆహార ద్రవ్యోల్బణం ప్రజలను ఇంకా ఆహారాన్ని దూరం చేస్తుంది.ఆహారంపై ఖర్చు గడచిన పన్నెండేళ్లల్లో, సంవత్సర సంవత్సరానికీ పెరుగుదల రేటు అంత పెద్దది కానప్పటికీ, మునుపటి సంవత్సరంనాటి ద్రవ్యోల్బణం పెరుగుదల రేటుతో పోల్చితే గృహ వినియోగ అంశాలను ప్రభావితం చేశాయని నివేదిక తెలుపుతోంది. ఏ గణాంకాలను ఏ రకంగా విశ్లేషించినా వాస్తవంలో జనసామాన్యానికి ధరలు మంట పుట్టిస్తున్నాయని, వారు ఆహారం కోసం చేసే ఖర్చు అధిక ఆహార ద్రవ్యోల్బణం అధిక రిటైల్ ద్రవ్యోల్బణానికి దారి తీస్తుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) వడ్డీ రేట్లు తగ్గించకుండా అడ్డుకునేలా చేస్తుంది. వడ్డీ రేట్ల తగ్గింపునకు ఆహార ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకోరాదన్న డిమాండ్ ప్రముఖంగా ముందుకొస్తోంది. ప్రస్తుతానికి దానిపై ఆర్‌బిఐ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కానీ భవిష్యత్తులో ఆ దిశగా ఆర్‌బిఐ అడుగులు పడవచ్చన్నది ఆర్థిక విశ్లేషకుల అభిప్రాయం. ప్రాతిపదిక సంవత్సరాలను మార్చినా, మరే జిమ్మిక్కు చేసినా ద్రవ్యోల్బణం తగ్గినట్టు చూపించవచ్చునేమో కానీ ఆహార ద్రవ్యోల్బణం సవాల్ అలాగే ఉంటుంది. నయా–ఉదారవాద విధానాలే అందుకు కారణం. ప్రభుత్వ ఖర్చు పెరిగితే ప్రజల ఉపాధి, ఆదాయాలు, సంక్షేమం మెరుగవుతాయి. ఆ ప్రభావం ద్రవ్యోల్బణాన్ని, ఆహార ద్రవ్యోల్బణం తగ్గించవచ్చునేమో కానీ నయా–ఉదారవాద విధానాలను విడనాడటం కాదు, వాటిని మరింత వేగంగా అమలు చేయసిద్ధమైంది కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వం. కాబట్టి ప్రజలు ధరల పెరుగుదలను, ఆ విధానాలను వ్యతిరేకించడమే ముఖ్యం.

# బ్రిటీషు ఇండియాలో భారత ప్రామాణిక కాలమానం అమలు

**1906, జనవరి 1 నుండి భారత దేశంలో ఏకైక ప్రామాణిక సమయం అమలు కావడం ప్రారంభం అయింది.**




భారత దేశంలో అమలులో ఉన్న భిన్నాంశ కాలమానాన్ని (UTC+5:30) ఖగోళకారుడు జాన్ గోల్డింగ్‌హామ్ స్థాపించాడని భావిస్తారు. భారత ప్రామాణిక కాలమానం (Indian Standard Time – IST) భారతదేశమంతటా పాటించే సమయం. ఇది గ్రీన్‌విచ్ (Greenwich) సమయానికి ఐదున్నర గంటలు (UTC+5:30) ముందు ఉంటుంది. బ్రిటీషు నావికుడు–ఖగోళకారుడు మైఖెల్ టాపింగ్ కృషి ఫలితంగా 1792లో, బ్రిటీషు ఈస్టిండియా కంపెనీ అప్పటి మద్రాసులో మద్రాసు అబ్జర్వేటరీని ప్రారంభించింది. 1802లో భారత దేశంలో ఈస్టిండియా కంపెనీ అధికారిక ఖగోళ కారునిగా నియమితుడైన జాన్ గోల్డింగ్‌హామ్, గ్రీన్‌విచ్ ప్రామాణిక సమయానికి ఐదున్నర గంటలు ముందున్న మద్రాసు రేఖాంశం (13°5′24″N 80°18′30″E / 13.09000°N 80.30833°E) ను స్థానిక ప్రామాణిక సమయంగా స్థిర పరిచాడు. దీనితో ప్రస్తుతము ఉపయోగిస్తున్న ప్రమాణిక సమయానికి అది ప్రాతిపదిక అయింది. అప్పటి వరకు ప్రామాణికంగా ఉపయోగిస్తున్న సమయంలో రోజు సూర్యోదయంతో ప్రారంభ మయ్యేది. అయితే కొత్త పద్ధతిలో రోజు అర్ధరాత్రి ప్రారంభ మవుతుంది. బొంబాయి నౌకాశ్రయములో నౌకా కార్యకలపాలకు సమయ పాలనా మద్దతును 1862లో స్థాపించబడిన కొలాబా అబ్జర్వేటరీ అందించేది.

చరిత్రలో మొట్టమొదటగా ప్రామాణిక సమయం వివరణ భారతదేశంలో 4వ శతాబ్దపు భారతీయ ఖగోళశాస్త్ర ఆధారిత సూర్య సిద్ధాంతంలో ఇవ్వబడింది. దీనిలో భూమి గుండ్రంగా ఉందని ప్రతిపాదిస్తూ, ప్రైమ్ మెరీడియన్ లేదా "జీరో డిగ్రీల రేఖాంశం" అవంతీ నగరం ( ఉజ్జయినికి (23°10′58″N 75°46′38″E / 23.18278°N 75.77722°E), పూర్వపు పేరు) , రోహితక ( కురుక్షేత్ర యుద్ధభూమి దగ్గరలోని నగరం రోహ్‌తక్) (28°54′N 76°38′E / 28.900°N 76.633°E) గుండా వెళుతుందని నిర్వచించ బడింది. రోహితక, అవంతి నగరాలు (భూమధ్యరేఖ, 76° తూ) , దేవతల ఆవాసమైన కైలాస పర్వతం (ఉత్తర ధృవం) గుండా వెళుతున్న సరళ రేఖపై ఉన్నాయి.సాధారణ ఉపయోగములో ఉన్న సమయమే గణించగల సమయము. ప్రాణంతో (ఒక శ్వాసకు పట్టే సమయం) ప్రారంభమై, ఆరు ప్రాణాలు ఒక విఘటిక లేదా పలం, 60 విఘటికలు ఒక ఘటిక, 60 ఘటికలు ఒక నక్షత్ర అహోరాత్రి, లేదా ఒక ఖగోళ దినంగా గణిస్తారు. ఒక నక్షత్ర మాసం లేదా ఖగోళ మాసంలో 30 అహోరాత్రులు లేదా రోజులు ఉంటాయి.

ఒక రోజుకు 24 గంటలుగా పరిగణిస్తే, ఈ కాలమానంలోని అత్యంత చిన్న కొలత, ప్రాణం, లేదా ఒక ఉచ్ఛ్వాసనిశ్వాసం నాలుగు సెకన్లకు సమాన మవుతుంది. ఇది ఆధునిక వైద్యశాస్త్ర పరిశోధనలు సాధారణ ఉచ్ఛ్వాసనిశ్వాస పౌనపున్యంగా భావించే నిమిషానికి 15 శ్వాసలకు సరిపోతుంది. సూర్య సిద్ధాంతం, స్థానిక సమయము నుండి ఉజ్జయినీ ప్రామాణిక సమయాన్ని గణించే పద్ధతిని కూడా వివరించింది. భారతీయ కాలమానం చాలా ముందే ఈ ప్రగతిని సాధించినప్పటికీ, ప్రామాణిక సమయం, ఖగోళ శాస్త్రంలో తప్ప వేరెక్కడా విరివిగా ఉపయోగించ బడలేదు.

భారతదేశాన్ని పరిపాలించిన రాజులు, తమ సామ్రాజ్యాలలో, చాలా వరకు భారతీయ పంచాంగం సహాయముతో గణించిన స్థానిక సమయాన్నే పాటించారు.
పూర్వపు భారతీయ ఖగోళ శాస్త్రజ్ఞులు ఉపయోగించే రోజు ఉజ్జయిని లోని ప్రైమ్ మెరీడియన్ వద్ద సూర్యుడు ఉదయించ డముతో ప్రారంభ మవుతుంది. అలా ప్రారంభ మయిన రోజు చిన్న చిన్న సమయ ఖండాలుగా విభజించ బడినది.

1884లో, వాషింగ్టన్, డి.సిలో జరిగిన అంతర్జాతీయ మెరిడియన్ సమావేశం ప్రపంచమంతటా ప్రామాణిక కాలమండలాలను వ్యవస్థీకరించింది. ఆ సమావేశంలో భారతదేశంలో రెండు కాల మండలాలు ఉండాలని నిర్ణయించింది. కలకత్తా తూర్పు 90 డిగ్రీల రేఖాంశంను, బొంబాయి తూర్పు 75డిగ్రీల రేఖాంశం ఉపయోగించేది. కలకత్తా సమయం గ్రీన్విచ్ కంటే 5 గంటల 30 నిమిషాల 21 సెకన్లు, బొంబాయి సమయం గ్రీన్విచ్ కంటే 4 గంటల 51 నిమిషాలు ముందు ఉండేట్టు నిర్ణయమైంది. 1880ల చివరికల్లా, చాలామటుకు రైల్వే కంపెనీలు రెండు కాలమండలాలకు మధ్యే మార్గంగా రైల్వే సమయంగా పేరొందిన మద్రాసు సమయంను ఉపయోగించడం ప్రారంభించాయి. అండమాన్ నికోబార్ దీవులు రాజధాని అయిన పోర్ట్ బ్లెయిర్ లో పోర్ట్ బ్లెయిర్ మీన్ టైం అనే మరొక ప్రత్యేక కాలమండలం స్థాపించ బడింది. పోర్ట్ బ్లెయిర్ సమయం, మద్రాసు సమయం కంటే 49 నిమిషాల 51 సెకన్లు ముందు ఉండేది.

భారత ప్రామాణిక కాలమానాన్ని 82.5°తూర్పు రేఖాంశం ఆధారంగా లెక్కకడతారు. ఈ రేఖాంశం ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అలహాబాదు నగరం దగ్గరున్న మిర్జాపూర్ పట్టాణానికి కొంచెం పశ్చిమంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని కాకినాడ నగరం మీదుగా వెళుతుంది. మిర్జాపూరు, యునై టెడ్ కింగ్‌డం యొక్క గ్రీన్‌విచ్ లోని రాయల్ అబ్జర్వేటరీల మధ్య రేఖాంశ అంతరం కచ్చితంగా 5 గంటల 30 నిమిషాలు. అధికారిక సమయపాలనా యంత్రాగం ఢిల్లీ లోని భారత జాతీయ భౌతిక ప్రయోగశాలకు సమయ పాలన బాధ్యతను అప్పగించినా, స్థానిక సమయాన్ని అలహాబాద్ అబ్జర్వేటరీ (25.15° N 82.5° E) వద్ద ఉన్న గడియార స్తంభం నుండి లెక్కకడతారు.

భారతదేశంలో అనేక పట్టణాలు 1850లలో రైల్వేలు వచ్చిన తర్వాత కొద్ది సంవత్సరాలకు కూడా తమ సొంత స్థానిక సమయాన్నే ఉపయోగించేవి. రైల్వేల రాకతో ఒక సమైక్య ప్రామాణిక సమయం యొక్క ఆవశ్యకత ఏర్పడింది. అప్పటి బ్రిటీషు ఇండియాలోని రెండు ముఖ్యపట్టణాలైన బొంబాయి , కలకత్తాల స్థానిక సమయాలు ప్రాధాన్యత సంతరించు కున్నాయి. క్రమేణ వాటి చుట్టుపక్కల ప్రాంతాలు , సంస్థానాలు ఈ ప్రామాణిక సమయాన్ని అవలం బించాయి. 19వ శతాబ్దంలో గడియారాలను టెలిగ్రాపు ద్వారా ఒకే సమయము ఉండేట్టు చేసేవారు (సింక్రొనైజ్) ఉదాహ రణకు రైల్వేలు తమ గడియారాలని ప్రతిరోజూ ఒక నిర్ణీత సమయంలో ముఖ్య కార్యాలయం లేదా ప్రాంతీయ కార్యాలయం నుండి పంపే సమయ సంకేతం ద్వారా సింక్రొనైజ్ చేసేవారు.

అయితే బ్రిటీషు ఇండియా 1905 వరకు అధికారికంగా ప్రామాణిక కాలమండలాలను నిర్ణయించ లేదు. 1905లో ఏకైక ప్రామాణిక సమయాన్ని స్థాపిస్తూ అలహా బాదుకు తూర్పుగా వెళ్ళే 82.5 డిగ్రీల తూర్పు రేఖాంశాన్ని భారత దేశ కేంద్ర మెరిడియన్ గా ఎంచు కున్నది. ఇది 1906, జనవరి 1 నుండి భారత దేశంతో పాటు శ్రీలంకలో కూడా అమలులోకి వచ్చింది. కానీ, కలకత్తా సమయంను మాత్రం 1948 వరకు అధికారికముగా, ప్రత్యేక కాలమండలంగానే నిర్వహించారు.

ఇతర సరిహద్దు దేశాలతో సంబంధంలో
భాప్రాకా
1925లో, టైం సింక్రొనైజేషన్ సంకేతాన్ని ఆమ్నిబస్ టెలిఫోన్ వ్యవస్థ ద్వారా, నియంత్రిత సర్క్యూట్ల ద్వారా కచ్చితమైన సమయం కావలసిన సంస్థలకు ప్రసారం చేసేవారు. ఈ పద్ధతి 1940ల వరకు కొనసాగింది. తర్వాత ప్రభుత్వ సమయ సంకేతా లను రేడియో ద్వారా ప్రసారం చెయ్యటం ప్రారంభించింది.

1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, భారత ప్రభుత్వం భారత ప్రామాణిక సమయాన్ని దేశం మొత్తానికి అధికారిక సమయంగా ప్రకటించింది.

వాణిజ్య , అధికారిక ఉపయోగాల కోసం అధికారిక సమయ సంకేతాలు కొత్త ఢిల్లీలోని జాతీయ భౌతిక పరిశోధనశాల వద్ద ఉన్న సమయ, పౌన:పున్య ప్రామాణిక పరిశోధనశాల ద్వారా వెలువడ తాయి. ఈ సంకేతాలు విశ్వవ్యాప్త సమన్వయ సమయ మునకు మద్దతునిచ్చే ప్రపంచ వ్యాప్త గడియార వ్యవస్థతో అను సంధానించ బడిన అటామిక్ క్లాక్ ఆధారంగా వెలువడుతాయి.
నిర్దిష్టమైన సమయాన్ని దేశ మంతటా ప్రభుత్వాధీనంలో ఉన్న ఆలిండియా రేడియో , దూరదర్శన్ టెలివిజన్ నెట్‌వర్కుల ద్వారా ప్రసారం చేస్తారు. టెలిఫోన్ కంపెనీలు వినియోగదారులకు కచ్చితమైన సమయాన్ని తెలియజేసేందుకు ప్రత్యేకంగా నియమిం చిన టెలిఫోన్ నంబర్లు టైం సర్వర్ మిర్రర్లకు అనుసంధా నించబడి ఉంటాయి. కచ్చితమైన సమయం తెలుసు కోవటానికి గణనీయంగా పెరుగు తున్న మరో ప్రాచుర్యమైన పద్ధతి గ్లోబల్ పొజిషనింగ్ సిస్టం (జి.పి.ఎస్) రిసీవర్లు.

**– రామ కిష్టయ్య సంగన భట్ల...**


# మహిళా తేజం ఆరుట్ల కమలాదేవి



తెలంగాణ సాయుధ పోరాట నాయకురాలు, స్వాతంత్ర సమరయోధురాలు ఉన్నత ఆశయాలు కలిగిన కమ్యూనిస్టు, ఆంధ్ర రాష్ట్ర మహిళా ఉద్యమ నిర్మాణంలో నిరంతర కృషి చేసిన "ధీర వనిత" నిజాం పాలనను అంతమొందించుటకు జరిగిన పోరాటంలో నిస్వార్థంగా, అంకితభావంతో పోరాటం వీర వనిత ఆరుట్ల కమలాదేవి, ఆరుట్ల కమలాదేవి యాదాద్రి జిల్లా, ఆలేరు మండలం, మంతపురి గ్రామంలో పుట్టింది. తల్లిదండ్రులు ఆమెకు రుక్మిణి అని పేరు పెట్టారు. మధ్యతరగతి రైతు కుటుంబం వారిది. అది నిజం పాలనలో పౌర హక్కులకు స్వేచ్ఛ లేని కాలం మూడవిశ్వాసాలు కులం మతతత్వం అంటరానితనం వ్యవస్థని శాసిస్తున్న రోజులవి, పల్లెటూర్లలో పాఠశాలలు ఉండేవి కావు ఊహించడం కూడా తప్పే, అటువంటి కాలంలో భర్త రామచంద్ర రెడ్డి, కమలాదేవిని చదివించాలని అనుకున్నాడు. కమలాదేవి మాడపాటి హనుమంతరావు, నెలకొల్పిన బాలికల పాఠశాలలో చేరింది. అక్కడే బాలికల హాస్టల్ లో కమలదేవి ప్రథమ విద్యార్థిగా ప్రవేశించింది. పట్టుదలతో చదివి మెట్రిక్ పూర్తి చేసింది.విద్యాతో పాటు రాజకీయాలు అర్థం చేసుకుని మహిళా ఉద్యమాలలో పాల్గొని అప్పుడే తెలంగాణలో నిజాం పాలన ఉండేది, బ్రిటిష్ సామ్రాజ్యవాదుల ఆలోచనల ప్రకారం నిజాం పాలన సాగేది. సంస్థానాధీశులు, దేశ్ ముఖ్ లు లక్షల ఎకరాల భూమిని తాము ఆధీనంలో ఉంచుకునేవారు, భూస్వాములు గ్రామీణ పెత్తందార్ల కింద గ్రామ ప్రజలు, రైతులు కష్టాలు పడ్డారు. అన్ని కులాల వారు అణిగి ఉండాల్సిందే. వెట్టిచాకిరి పేరుతో ప్రతిఫలం లేకుండా భూస్వాములు ఇండ్లలో పని చేయాలి. తెలుగు భాషలో చదువుకునే అవకాశాలు లేవు పాఠశాలలు,గ్రంథాలయాలు స్థాపనకు అడ్డంకులు ఉండేవి. ఇట్లాంటి గోసను కమలాదేవి సహించలేకపోయింది. వంటశాల పేరుతో తలుపులు, కిటికీలూ లేని స్థలంలో విద్యార్థులను పోగు చేసి కమలాదేవి బడిని, గ్రంథాలయాన్ని నడిపింది. తెలంగాణలో ప్రజోద్య మజ్వాలాలు. ఆంధ్ర మహాసభ ఒక ఉద్యమంగా రూపొందుతున్న సందర్భం. ఇటువంటి సమయంలో స్త్రీలకు ఆత్మ రక్షణ అవసరమని భావించింది కమలాదేవి. "మహిళ ఆత్మ రక్షణ" శిబిరంలో సైనిక శిక్షణ పొందింది. భర్తతోపాటు తెలంగాణ సాయుధ సమరంలో అడుగు పెట్టింది. పోరాటాల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నది. చల్లూరు గుట్టలో జరిగిన చారిత్రాత్మక పోరాటంలో ఆపరాకళివలె విజిరింబించింది. కమలాదేవి పోరాటంలో జబ్బు చేసింది, ఆసుపత్రికి తీసుకెళ్తుండగా నిజాం పోలీసులు కమలాదేవి అరెస్టు చేశారు. వరంగల్, ఔరంగాబాద్,సికింద్రాబాద్ లో జైలు శిక్షను అనుభవించింది. జైలలోను హక్కుల కోసం పోరాడిన ధీశాలి భూస్వాముల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన విప్లవ యోధురాలు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఎగిసిన అగ్నిజ్వాల, 1952 మొదటి సాధారణ ఎన్నికల్లో ఆలేరు నుండి అత్యధిక ఓట్లు మెజారిటీతో శాసనసభకు ఎన్నికయింది. స్వతంత్ర భారతదేశంలోని రాష్ట్రంలో మొట్టమొదటి ప్రతిపక్ష నాయకురాలుగా చరిత్ర సృష్టించింది. ప్రజల దైవానందిన సమస్యల అసెంబ్లీ లోపల బయట క్రియాశీలకంగా పోరాడింది. కమలాదేవికి 1998లో కాకతీయ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ తో సత్కరించింది. కమలాదేవిది సహృదయం సత్య అన్వేషి ఆమె, కష్టాల నుండి శాశ్వత విముక్తిని సాధించే వరకు నిద్రపోని వ్యక్తిత్వం ఆమెది, తెలుగు మహిళలకు వెలుగు బాట చూపిన పుణ్యమూర్తి గొప్ప మానవత వాది కమలాదేవి.జనవరి 1వ తేది 2001న ఈలోకం విడిచింది.
ఆరుట్ల కమలాదేవి వర్ధంతి, జనవరి 1,సందర్భంగా..

# ప్రజల కష్టాల్లో భాగం పంచుకోవడానికే వచ్చా..



- ప్రతి ఒక్కరికీ న్యాయంగా పనులు చేయించాలనే తపన
- పల్నాడు జిల్లా యల్లమందలో పెన్షన్ల పంపిణీలో చంద్రబాబు

**గుంటూరు, డిసెంబర్31 (నినాదం న్యూస్):** ప్రజల కష్టాల్లో భాగం పంచుకోవడానికే తాను ఇక్కడికి వచ్చానని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పనులు చేయించాలనేదే తన తపన అని పేర్కొన్నారు. పల్నాడు జిల్లా యల్లమందలో చంద్రబాబు పర్యటించారు. లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా సీఎం వెళ్లి.. వారి కష్టాలను తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన గ్రామ సభలో చంద్రబాబు ప్రసంగించారు. 'గత ఐదేళ్లు ప్రజలు బయటకు వెళ్లలేని పరిస్థితి. కనీసం నవ్వలేకపోయారు. ఇప్పుడు ఇంటింటికీ వచ్చి పింఛన్లు అందిస్తున్నాం. ఇంటి వద్ద కాకుండా ఆఫీస్‌లో ఇస్తే వెంటనే మెమో పంపిస్తా. ఫోన్లో జీపీఎస్ ద్వారా సమాచారం వస్తుంది. డ్రోన్లను కూడా సహాయ కార్యక్రమాల్లో వినియోగిస్తున్నాం. పేదవాళ్ల జీవితాల్లో వెలుగు చూడాలన్న ఏకైక లక్ష్యంతో పనిచేస్తున్నాం. ఐదు కోట్ల మంది ప్రజల కోసమే నేను కష్టపడుతున్నా. ఏ ఇంట్లో కష్టమొచ్చినా వాళ్ల ఇంట్లో నేనొక ప్రాణ స్నేహితుడి గా ఉండి వాళ్లను కాపాడుకుంటాను. నేను ఏం చేసినా అందరికీ న్యాయం జరగాలనేదే నా ఆలోచన. నాకు హైకమాండ్ ఎవరూ లేరు. ఐదు కోట్ల మంది ప్రజలే నాకు హైకమాండ్ ' అని చంద్రబాబు అన్నారు. పార్టీ కోసం పనిచేసిన వారిని ఎప్పటికీ మరిచిపోలేమని చంద్రబాబు అన్నారు. 90 లక్షల మంది పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. పార్టీ సిద్ధాంతాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చెప్పాలని.. కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని చంద్రబాబు హామీ ఇచ్చారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సామాజిక భద్రతా పింఛన్లను ఒక రోజు ముందుగానే రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేపట్టారు. అందులో భాగంగా మంగళవారం ఉదయం పల్నాడు జిల్లా, నర్సరావుపేట మండలం యలమందల గ్రామంలో సీఎం చంద్రబాబు ఇంటింటికి వెళ్లి అర్హులైన లబ్ధిదారులకు ఫెన్షన్ పంపిణీ చేసారు. అనంతరం ప్రజాప్రతినిధులు జిల్లా అధికారులతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు.కాగా రాష్ట్రంలో మంగళవారం ఉదయం నుంచి ముమ్మరంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతోంది. 63,77,943 మందికి పింఛన్ల పంపిణీ కోసం రూ.2717 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. కొత్త సంవత్సరం నేపథ్యంలో 31వ తేదీనే పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం చేపట్టింది. జనవరి 1కి ముందే పేదల ఇళ్లల్లో పింఛను డబ్బు ఉండాలని ఒక రోజు ముందుగానే పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టింది. మంగళవారం ఉదయం నుంచి ఇప్పటి వరకు 85.45 శాతం మందికి పింఛన్ల పంపిణీ పూర్తి చేశారు. ఉదయం 10 గంటలకు సమయానికే 53,22,406 మందికి రూ.2256 కోట్లు పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇళ్లను జీయో ట్యాగింగ్ చేసి పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు పరిశీస్తున్నారు. ఇళ్ల వద్దే పింఛన్లు ఇస్తున్నారా లేదా అనే విషయాన్ని జీయో ట్యాగింగ్ ద్వారా గమనిస్తున్నారు. ప్రతి ఒక్కరికి ఇంటి వద్దనే పింఛన్లు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో జీయో ట్యాగింగ్ విధానాన్ని ప్రభుత్వం తీసుకువచ్చింది. కృష్ణా జిల్లా, గుడివాడ 11వ వార్డులో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. పలువురు లబ్ధిదారులకు ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఫౌజ్ పింఛన్ల నగదు కూడా ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా వార్డులో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 'మీ కోసం మీ వెనిగండ్ల' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాము నిర్వహించారు. ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు ఒకరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు పాల్గొన్నారు. మంగళవారం తెల్లవారుజామున ఆరు గంటలకే పెన్షన్ లబ్ధిదారుల ఇంటికి వెళ్లి స్వయంగా పెన్షన్లు ఆయన అందజేశారు. న్యూ ఇయర్‌కు ఒకరోజు ముందుగానే ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందజేయడంతో పెన్షన్ దారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.


**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్** BAJAJ FINSERV

కార్పొరేట్ కార్యాలయ చిరునామా: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఆఫీస్ పూణె- అహ్మెద్‌నగర్ రోడ్, విమాన్ నగర్, పూణె -411014
బ్రాంచ్ కార్యాలయం: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఎం సి ఆర్కేడ్, 26 16 370, మిని బైపాస్ రోడ్, కొండయపాలెం, నెల్లూరు 524003

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8-(1)తో చదువబడు (అనుబంధం-4) ప్రకారం)

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా, బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ (బిఎఫ్ఎల్) వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోపుగా నోటీసులో తెలియజేయబడిన మొత్తమును తిరిగి చెల్లించవలసిందిగా క్రింద తెలిపిన రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలను కోరుతూ రిజిస్టర్డ్ పోస్ట్ ("నోటీస్") ద్వారా డిమాండ్ నోటీస్ జారీ చేయడమైనది. సదరు రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు రుణబకాయి తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్-8తో చదవబడే సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) కింద నాకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని క్రింద తెలిపిన ఆస్తిని దిగువ సంతకందారు స్వాధీనము చేసుకున్నారని రుణగ్రహీతలు/ తనఖాదారులు/ హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమునకు హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినచో బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జీకి లోబడి క్రింద తెలిపిన మొత్తము మరియు అంగీకరించిన రేటు వంతున దానిపై తదుపరి వడ్డీ క్రింద వర్తించును.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13(8)లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణ ఖాతా నెం./ రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు) /హామీదారు(ల) పేరు & చిరునామా | సెక్యూర్డ్ స్థిరాస్తి వివరణ | 13(2) నోటీసు తేదీ & మొత్తం / స్వాధీనత తేదీ |
| --- | --- | --- |
| Lan: P468PRO6612276 1. నిత్య శ్రీ సూపర్ మార్కెట్ ప్రతినిధిగా బూరగడ్డ ప్రసాద్ (రుణగ్రహీత) నివాసం: గ్రౌండ్ ఫ్లోర్ 26 3 ఎ 1738 కెపిహెచ్‌బి కాలనీ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు 524004, మరియు నివాసం: ఫ్లాట్ నెం.547 2వ వీధి శ్రీ నిత్యశ్రీ నిలయం ఇందిరమ్మ కాలనీ కల్లూరుపల్లె గ్రామం నెల్లూరు మండలం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా 524004 నివాసం: ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా గూడూరు రిజిస్ట్రేర్ జిల్లా బుజబుజ నెల్లూరు సబ్ రిజిస్ట్రేర్ నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ నెల్లూరు సిటీ కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ టి.ఎస్. నెం.4 ఎల్ఐజి-2 ఇంటి నెం.176 ఫేజ్ 2 అసెస్‌మెంట్ నెం. 1031108602 ఎపి-524004 2. బూరగడ్డ శ్రీదేవి భర్త బూరగడ్డ ప్రసాద్, నివాసం: 26/3-ఎ/1480 హౌసింగ్ బోర్డ్ కాలనీ కల్లూరుపల్లి రెవెన్యూ సబ్ వార్డ్ నెం. 26/3-ఎ నెల్లూరు 524004 3. బూరగడ్డ ప్రసాద్ తండ్రి బూరగడ్డ సుబ్బారావు క్ర.సం. 2 & 3 నివాసం: ఎల్ఐజి 2 176 కెపిహెచ్‌బి కాలనీ కల్లూర్‌పల్లి, మరియు నివాసం: 10/701 సంత పేట నాళం బిల్డింగ్స్ నెల్లూరు ఆంధ్ర ప్రదేశ్ 524001. | ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా గూడురు రిజిస్ట్రేర్ జిల్లా బుజాబుజా నెల్లూరు సబ్ రిజిస్ట్రేర్ నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ నెల్లూరు సిటీ కల్లురుపల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ టి.ఎస్.నెం. 4 ఎల్ఐజి-2 ఇంటి నెం. 176 ఫేజ్ 2 అస్సెస్‌మెంట్ నెం. 1031108602 ఎపి 524004 మరియు కామన్ ఏరియాలలో దామాషా వాటా (1000 చ.అ.ల విస్తీర్ణము) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 20 అ.ల రోడ్డు, పడమర: ఎల్ఐజి 2 ఇంటి నెం. 168, ఉత్తరం: ఎల్ఐజి 2 ఇంటి నెం.177, దక్షిణం: ఎల్ఐజి 2 ఇంటి నెం.175 | 06.09.2024 & Rs. 33,69,494/- / 28-12-2024 |

ప్రదేశం: నెల్లూరు, తేది: 01.01.2025 — బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున అధీకృత అధికారి


## రసాభాసగా చీరాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశం



**బాపట్ల, డిసెంబర్31 (నినాదం న్యూస్):** బాపట్లలోని చీరాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశం రసాభాసగా మారింది. డ్రైనేజీ మురుగు కాల్వ పూడికలు సరిగ్గా తీయడం లేదంటూ వైసీపీ కౌన్సిలర్ రాములు చైర్మన్ శ్రీనివాసరావుకు వినతి చేశారు. ఎమ్మెల్యే కొండయ్య సారధ్యంలో డ్రైనేజీ పనులు చురుగ్గా సాగుతున్నాయని టీడీపీ కౌన్సిలర్లు స్పష్టం చేశారు. ఈ అంశంపై కౌన్సిల్ సమావేశంలో టీడీపీ, వైసీపీ కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం చోటు చేసుందకుంది. సభలో తీవ్ర గందరగోళ పరిస్థితి నెలకొనడంతో సభను చైర్మన్ శ్రీనివాసరావు అర్ధాంతరంగా వాయిదా వేశారు.

## సీఐ దురుసు ప్రవర్తనపై న్యాయవాదుల నిరసన



**అనంతపురం,డిసెంబర్31(నినాదం న్యూస్):** అనంతపురం జిల్లా బార్ అసోసియేషన్ కు చెందిన సీనియర్ న్యాయవాది బివి శేషాద్రి పట్ల దురుసుగా ప్రవర్తించి అతని చావుకు కారణమైన అనంతపురం త్రీటౌన్ సీఐ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గిద్దలూరు బార్ అసోసియేషన్ కు చెందిన న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి మంగళవారం తమ నిరసనలు తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సీఐపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఇస్రో ప్రయోగం విజయవంతంతో చంద్రబాబు హర్షం



**అమరావతి,డిసెంబర్31 (నినాదం న్యూస్):** ఇస్రో ప్రయోగించిన పీఎస్ఎల్వి-సి 60 మిషన్ మరో మైలురాయిని చేరుకోవడం పట్ల ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. కక్ష్యలో స్పేస్ డాకింగ్ ప్రయోగం విజయవంతం అవడం ఆర్బిటాల్ డాకింగ్‌లో భారతదేశ సామర్థ్యాన్ని ప్రపంచానికి తెలియజేస్తోందన్నారు. ఇది మానవ సహిత అంతరిక్ష యానానికి, ఉపగ్రహాల మెయింటినెన్స్‌కు ఈ ప్రయోగం ఎంతో ఉపయోగంగా ఉంటుందని అన్నారు. ఈ మిషన్ సక్సెస్ కావడంతో చంద్రయాన్ 4, చంద్రుని నమూనాలతో తిరిగి రావడం, భారతీయ అంతరిక్ష స్టేషన్ వంటి లక్ష్యాలకు మరింత చేరువ చేసిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## ఏపీ సీఎస్‌గా విజయానంద్ బాధ్యతల స్వీకరణ



**అమరావతి,డిసెంబర్31 (నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా విజయానంద్ నియమితులయ్యారు. ఇప్పటి వరకు ఉన్న నీరబ్‌కుమార్ ప్రసాద్ పదవీకాలం నేటితో ముగియడంతో ఆయన స్థానంలో విజయానంద్‌ను నియమించారు. మంగళవారం కొత్త సీఎస్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. వచ్చే ఏడాది నవంబర్‌లో ఆయన పదవీ విరమణ చేయనున్నారు. 1992 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి విజయానంద్ స్వస్థలం వైఎస్సార్ జిల్లా రాజుపాలెం మండలం అయ్యవారిపల్లె. ట్రాన్స్‌కో, జెన్‌కో ఎండీగా సుదీర్ఘకాలం పనిచేశారు. ఏపీలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చంద్రబాబు సీఎస్‌గా ఉన్న జవహర్‌రెడ్డిని బదిలీ చేసి నీరబ్‌కుమార్‌కు సీఎస్‌గా బాధ్యతలు అప్పగించారు. కేవలం ఆరునెలల పాటు మాత్రమే నీరబ్‌కుమార్ రాష్ట్రానికి సేవలందించారు.

## రేషన్‌బియ్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం

- మాజీమంత్రి పేర్ని నాని మెడకు బిగుస్తున్న ఉచ్చు
- నానిని ఏ6గా చేరుస్తూ పోలీసుల కేసు నమోదు



**మచిలీపట్నం,డిసెంబర్31(నినాదం న్యూస్):** రేషన్ బియ్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది.రేషన్ బియ్యం మాయం వ్యవహారంలో వైకాపా నేత, మాజీ మంత్రి పేర్ని నానిపై కేసు నమోదైంది. ఆయన్ను ఏ6గా చేరుస్తూ మచిలీపట్నం తాలూకా పీఎస్‌లో పోలీసులు కేసు నమోదు చేశారు. పేర్ని నాని ఆదేశాల మేరకే లావాదేవీలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. కేసు నమోదైన నేపథ్యంలో ఆయన పరారీలో ఉన్నారు. త్వరలోనే పోలీసులు అరెస్ట్ చేసే అవకాశముంది. రేషన్ బియ్యం కుంభకోణంలో పేర్నినాని చుట్టు ఉచ్చు బిగిస్తోంది. బియ్యం మాయం కేసులో ప్రధాన సూత్రధారిగా నాని ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కాగా ఏపీ హైకోర్టులో పేర్ని నాని ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు. లంచ్ మోషన్ వేశారు. మచిలీపట్నంలో రేషన్ బియ్యం మాయం కేసులో పోలీసులు పేర్నినానిని ఏ6 గా కేసు నమోదు చేశారు. విషయం తెలుసుకున్న ఆయన ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై కోర్టులో వాదనలు జరుగుతున్నాయి. మరోవైపు రేషన్ బియ్యం మాయం కేసులో ఇప్పటికే నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారికి మచిలీపట్నంలోని స్పెషల్ మొబైల్ జడ్జి 12 రోజుల రిమాండ్ విధించారు. దీంతో నిందితులను మచిలీపట్నం సబ్‌జైలుకు తరలించారు. ఈ కేసులో పేర్ని నాని సతీమణి జయసుధను ఏ1గా పోలీసులు పేర్కొన్నారు. ఆమెకు న్యాయస్థానం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఇప్పటికే అరెస్టయిన నలుగురు నిందితుల్లో గోదాము మేనేజర్ మానస్ తేజ, పౌరసరఫరాల శాఖ అసిస్టెంట్ మేనేజర్ కోటిరెడ్డి, రైస్ మిల్లు యజమాని బొర్రా ఆంజనేయులు, లారీ డ్రైవర్ బోట్ల మంగరాజు ఉన్నారు. వైకాపా హయాంలో జయసుధ పేరిట గోదామును పేర్ని నాని నిర్మించారు. దాన్ని పౌరసరఫరాల శాఖకు అ÷-దదెకు ఇచ్చారు. ఇటీవల ఆ గిడ్డంగిని అధికారులు తనిఖీ చేశారు. ఈ క్రమంలో బియ్యం నిల్వల్లో వ్యత్యాసాన్ని గుర్తించారు. పెద్ద ఎత్తున పీడీఎస్ బియ్యం మాయమైనట్లు తేల్చారు. గోదాము మేనేజర్ మానస్‌తేజ, పౌరసరఫరాల అధికారి కోటిరెడ్డి మిగిలిన ఇద్దరి బ్యాంకు ఖాతాల లావాదేవీల్లో సుమారు రూ.25 లక్షల నుంచి రూ.30లక్షల మేర లావాదేవీలు జరిగాయని పోలీసులు గుర్తించినట్లు సమాచారం. వీటి ఆధారంగానే మిగిలిన నిందితులను గుర్తించినట్లు తెలుస్తోంది. మరోవైపు పేర్ని నాని కుటుంబంలోని పలువురి ఖాతాలకు కూడా మానస్‌తేజ ఖాతా నుంచి డబ్బు లావాదేవీలు జరిగాయని ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. కేసు విచారణలో భాగంగా సివిల్ సప్లయిస్ అసిస్టెంట్ మేనేజర్ కోటిరెడ్డిని సోమవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే గోడౌన్ మేనేజర్ మానస తేజాను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో కోటిరెడ్డి ప్రమేయం ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే బియ్యం మాయం అయినట్లు తనపై అనుమానం రాకుండా ముందుగానే కోటిరెడ్డి ఫిర్యాదు చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కాగా రేషన్ బియ్యం మాయం కేసులో మాజీ మంత్రి పేర్ని నాని సతీమణి పేర్ని జయసుధకు కోర్టు ముందస్తు బెయిలు మంజూరు చేసింది. సోమవారం కృష్ణాజిల్లా కోర్టు ఆమెకు ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ.. ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఈ కేసులో పోలీస్ విచారణకు సహకరించాలంటూ పేర్ని జయసుధకు జిల్లా కోర్టు న్యాయమూర్తి ఆదేశించారు. ఈ మేరకు న్యాయమూర్తి జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. బందరు మండలం పోట్లపాలెంలో సమీపంలో పేర్ని నాని తన భార్య జయసుధ పేరు మీద.. బఫర్ గోడౌన్ నిర్మించారు. అయితే వార్షిక తనిఖీల్లో భాగంగా ఇటీవల ఆ గోడౌన్లలో పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు తనిఖీలు చేపట్టారు. అయితే గోడౌన్‌లో ఉన్న బియ్యం నిల్వకు.. అధికారిక పత్రాల్లో ఉన్న నిల్వలకు భారీ వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. ఆ క్రమంలో దీనిపై మాజీ మంత్రి పేర్ని నాని భార్యను వివరణ కోరారు. వే బ్రిడ్జ్ సరిగ్గా పని చేయడం లేదంటూ.. తొలుత పేర్ని నాని వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. దీంతో పేర్ని జయసుధకు ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. దాంతో బియ్యం షార్టేజ్‌కు సంబంధించి.. 1.79 కోట్ల డీడీని ప్రభుత్వానికి ఆమె చెల్లించారు. మరోవైపు ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. అందులోభాగంగా గోడౌన్‌లో మొత్తం 378 మెట్రిక్ టన్నుల బియ్యం షార్టేజ్ వచ్చినట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో అదనంగా మరో రూ. 1.67 కోట్లు చెల్లించాలంటూ పేర్ని జయసుధకు జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ సోమవారం నోటీసులు జారీ చేశారు. ఈ వ్యవహారంపై పేర్ని కుటుంబం ఎలా స్పందిస్తుందనే చర్చ జిల్లాలో వాడి వేడిగా నడుస్తోంది. వార్షిక తనిఖీల్లో పేర్ని నాని సతీమణికి సంబంధించిన గోడౌన్లలో రేషన్ బియ్యం మాయం కావడంతో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అంతేకాదు.. ఈ బియ్యం మాయం కేసులో తమ తప్పు ఒప్పుకున్నట్లుగా ప్రభుత్వానికి కోట్లాది రూపాయిలు సైతం చెల్లించడం రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశంగా మరింది. అలాగే ఈ వ్యవహారంపై తీవ్ర చర్చ సాగుతోన్న సమయంలో.. మాజీ మంత్రి పేర్ని నాని సరైన రీతిలో స్పందించక పోవడం పట్ల విమర్శలు సైతం వెల్లువెత్తాయి.

# రెండెకరాలతో వెయ్యి కోట్లు ఎలా సంపాదించావు..

- ఏపీ సీఎం చంద్రబాబును నిలదీసిన గుడివాడ అమర్‌నాథ్

**అమరావతి,డిసెంబర్31 (నినాదం న్యూస్):** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడిపై మాజీ మంత్రి, వైసీపీ నేత గుడివాడ అమర్‌నాథ్ మండిపడ్డారు. రూ.931 కోట్ల ఆస్తులతో దేశంలోనే అత్యంత సంపన్న ముఖ్యమంత్రిగా నిలిచినట్లు అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్ ( ఏడీఆర్ ) ఇచ్చిన నివేదికపై పలు ప్రశ్నలు సంధించారు. రెండెకరాల నుంచి వందల కోట్ల రూపాయలు ఎలా సంపాదించారని ప్రశ్నించారు. తన ఆస్తులపై చంద్రబాబు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో మూడు లక్షల కోట్ల అప్పు చేస్తే.. వచ్చిన ఆరు నెలల్లోనే కూటమి ప్రభుత్వం లక్షా 12 వేల కోట్ల అప్పు చేసిందని గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. రాష్ట్రం శ్రీలంక అయిపోయిందని గగ్గోలు పెట్టిన చంద్రబాబు నేడు రాష్ట్రాన్ని ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. గతంలో 400 కోట్లు ఉంటే దేశంలోనే ధనిక సీఎం వైఎస్ జగన్ అని ప్రచారం చేశారని గుడివాడ అమర్‌నాథ్ గుర్తుచేశారు. కానీ ఇప్పుడు దేశంలోనే అత్యంత సంపన్న ముఖ్యమంత్రి చంద్రబాబు అని సర్వేలు చెబుతున్నాయని తెలిపారు. రెండెకరాలతో వెయ్యి కోట్లు ఎలా సంపాదించారో చెప్పాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు ఆస్తుల పక్కన ఇంకా ఒకటో రెండో సున్నాలను ఏడీఆర్ మరిచిపోయి ఉంటుందని ఎద్దేవా చేశారు. ఉంగరాలు, వాచీ, ఫోన్



పెట్టుకోనంత మాత్రన ఏపీ సీఎం చంద్రబాబు దగ్గర ఆస్తులు లేవంటే ప్రజలు నమ్మరని విమర్శించారు. వైసీపీకి ఈ ఏడాది చేదు జ్ఞాపకాలు ఇచ్చిందని గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. ఎన్నికల ఫలితాలు ఎన్నో పాఠాలు నేర్పించాయని తెలిపారు. పార్టీని, నిర్ణయాలను సమీక్షించుకునే అవకాశం కల్పించాయని చెప్పారు. ప్రజలు తీసుకున్న నిర్ణయం మంచిదే అనిపించేలా ఈ కూటమి పాలన లేదని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పేరుతో ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. ఈ ఏడాది వైసీపీ, కూటమి ప్రభుత్వాల మధ్య ప్రజలు వ్యత్యాసం చూశారని గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. ప్రజలను నమ్మించి మోసం చేసిన పార్టీ కూటమి పార్టీ అని.. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పార్టీ వైసీపీ అని తెలిపారు. కూటమి పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

తల్లికి వందనం, నిరుద్యోగ భృతి, అన్నదాత సుఖీభవ పథకాల ఊసే లేదని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఒక్కో మహిళకు రూ.1500 ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. సంక్షేమ పథకాలు అమలు చేయకపోవడంతో ప్రజల ఆర్థిక శక్తి క్షీణించిపోయిందని అన్నారు. చివరికి దేవుడి గుడిలోని హుండీలో కూడా డబ్బులు వేయలని దుస్థితి వచ్చిందని పేర్కొన్నారు. ఇంతకీ చంద్రబాబు తెచ్చిన లక్ష కోట్ల అప్పు అంతా ప్రజలకూ చేరక, పథకాలకూ అమలు కాక ఏమైనట్లు అని ప్రశ్నించారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం లేదని కూడా అక్కడికి ఎంపీకి తెలియదట అని ఎద్దేవా చేశారు. వైఎస్ జగన్ నిర్దేశకత్వంలో ప్రజా వ్యతిరేక పాలనపై వైసీపీ పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# మౌలిక వసతుల కల్పనకు కృషి



**● కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్**

**అల్వాల్, డిసెంబర్ 31 (నినాదం న్యూస్):** మచ్చ బొల్లారం డివిజన్లోని ప్రతి కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ అన్నారు. మంగళవారం కౌకూర్ భరత్ నగర్, సామల లక్ష్మి ఎన్క్లేవ్ లో కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ప్రతి కాలనీలలో మౌలిక వసతులు కల్పించుట ముఖ్య ఉద్దేశం అని ఆయన తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ బొబ్బిలి సురేందర్ రెడ్డి, మల్లికార్జున్, వెంకటేష్, దేవేందర్ కాలనీవాసులు ఉద్యమకారుడు ముత్యాలు రాజిరెడ్డి, జి.రాజు, వీరేశం, లావణ్య, సంధ్యారాణి పావని, స్వరూప శైలజ పాల్గొన్నారు.

## నవీన ఆదర్శ పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు







**కొడంగల్, డిసెంబర్ 31 (నినాదం న్యూస్):** కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ హైస్కూల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా 2024కి వీడ్కోలు పలికి నూతన సంవత్సర 2025కు స్వాగతం పలికారు. విద్యార్థులు గుడ్ బాయ్ టు 2024 వెల్కమ్ టు 2025 ఆకారం కూర్చుని ముందస్తు నూతన సంవత్సర 2025 వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు పంచుకుంటూ ఉత్సాహంగా ఉల్లాసంగా కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఫౌండర్ డి వెంకటయ్య ,ప్రిన్సిపాల్ డి.వి.నరేష్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష. ఉపాధ్యాయుల బృందం శకుంతల, నాగేంద్రమ్మ, మేరాజ్, సునీత, సంగీత, అరుణ , సన ,నాజియా, అరుణ జ్యోతి,ప్రభాకర్ అత్తిక్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన భవనంలోకి కేబిఎస్ బ్యాంక్



**కొడంగల్, డిసెంబర్ 31 (నినాదం న్యూస్):** కొడంగల్ పట్టణ కేంద్రంలో మంగళవారం కేబిఎస్ బ్యాంకు ను హైదరాబాద్ రోడ్డున గల మంజునాథ ఫంక్షన్ హాల్ సమీపంలోని ఓ నూతన భవనంలోకి మార్చినట్లు బ్రాంచ్ మేనేజర్ తెలిపారు. కృష్ణ బీమా సమృద్ధి లోకల్ ఏరియా బ్యాంక్ మొదటగా 2000 సంవత్సరం లో స్థాపించబడిందని ,గత24 సంవత్సరాల నుండి కస్టమర్లకి డోర్ టు డోర్ సర్వీస్ అందిస్తున్నామని కేబిఎస్ బ్యాంక్ వెయ్యి కోట్ల టర్న్ అవర్ ఉందని కస్టమర్ సేవలు అందిస్తున్నామని అన్నారు. మంగళవారం నూతన బిల్డింగ్ లోకి బ్రాంచ్ ని బ్యాంక్ ఎండి దుర్గాప్రసాద్ టిఆర్వి సత్యనారాయణ చేతుల మీదుగా కొడంగల్ మేనేజర్ బుచ్చిరెడ్డి బ్రాంచ్ సిబ్బంది కలిసి నూతన బిల్డింగ్ ఎండి దుర్గాప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎండి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ గోల్డ్ లోన్స్ హౌసింగ్ లోన్స్ బిజినెస్ లోన్స్ వెహికల్ లోన్స్ అందిస్తూ డిపాజిట్ కస్టమర్లకు మంచి వడ్డీ రేటు ఇస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈడి నరేందర్ కుమార్ జిఎం మరియు సి ఓ వో, బ్రాంచ్ సిబ్బంది తో పాటు కస్టమర్లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన భీమ్ భరత్

**చేవెళ్ల, డిసెంబర్ 31(నినాదం న్యూస్):** 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ కొత్త వొరవడితో నూతన సంవత్సరంలోకి అడుగు పెడుతున్న నేపథ్యంలో చేవెళ్ల నియోజకవర్గ ప్రజలకు పామేన భీమ్ భరత్ ఓ ప్రకటన ద్వారా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.కొత్త సంవత్సరం ప్రతి ఇంట కాంతులతో వెల్లవిరియాలని ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.విద్యార్థుల యువకులు మహిళలు విద్య వైద్య రంగాలలో, ఉద్యోగ కష్టపడి విజయాలను అందిపుచుకోవాలని ఆకాంక్షించారు.



# వేగంగా ధ్యాన మండపం పనులు

**భీమదేవరపల్లి, డిసెంబర్ 31 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం కొత్తకొండ మంగళవారం రోజు తెలంగాణ రాష్ట్ర మంత్రి తండ్రి జ్ఞాపకార్థం కీర్తిశేషులు పొన్నం సత్తయ్య గౌడ్ జ్ఞాపకార్థము పొన్నం ప్రభాకర్ గౌడ్ ధ్యాన మండప నిర్మాణం చేపట్టడం జరిగినది. సుమారు 35 లక్షల వ్యయంతో ఈ నిర్మాణం చేపట్టగా, ఈ సంవత్సరాలు జాతర బ్రహ్మోత్సవాలు సమీపిస్తుండడంతో మంగళవారం రోజు దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ జోన్ ఇంజనీరింగ్ విభాగం నుండి డిఇ ఏఈ కొత్తకొండ దేవస్థానం కార్యనిర్వాణా అధికారి కి మాజీ చైర్మన్ పిడిశెట్టి కనకయ్య కాంగ్రెస్ పార్టీ లీడర్లు కాంట్రాక్టర్ చింతరాజు అన్ని పార్టీల ప్రముఖులు భక్తులు దేవాలయ అర్చకులు సిబ్బంది అందరూ మండపము లో డిఈ ఏఈ ఇంజనీరింగ్ ప్లాన్ ప్రకారంగా గద్దె నిర్మాణం చేయుటకు కొలతలు ఇవ్వడం జరిగినది.



# బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

**మహేశ్వరం, డిసెంబర్ 31 (నినాదం న్యూస్):** ఇళ్ళు కోల్పోయిన బాధితుడికి రూ.10వేలు తక్షణ ఆర్థిక సహాయాన్ని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అందజేశారు. మంగళవారం కల్వకుర్తి నియోజకవర్గ తర్నికల్ తండాకు చెందిన సీత్యా నాయక్ ఇల్లు షాక్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధమైపోయింది,కట్టు బట్టలతో సహా అన్ని పూర్తిగా దగ్ధమైపోయాయి. ఈ విషయం తెలుసుకున్న టాస్క్ సిఓఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అండగా నిలబడి నేనున్నానని భరోసా కల్పిస్తున్న బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయంగా 10 వేలు అందజేశారు. బాధితునితో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ... ధైర్యంగా ఉండాలని మళ్లీ ఇల్లు కట్టుకోవడానికి తన వంతు సహాయాన్ని ఖచ్చితంగా చేస్తానని చెప్పి మనోధైర్యాన్ని కల్పించడం జరిగింది. ఈ నగదును యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రాపోతు అనిల్ గౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బీస బాలరాజు,తండా యువజన కాంగ్రెస్ నాయకుడు రాజు నాయక్ లు



అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు, చంద్రు, వసురాం, గోపాల్, లక్ష్మి, వినోద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన గోలి శ్రీనివాస్ రెడ్డి

**మహేశ్వరం, డిసెంబర్ 31 (నినాదం న్యూస్):** కల్వకుర్తి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఆంగ్ల నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా మైసిగండి మైసమ్మ అమ్మవారి ఆశీస్సులతో దినదిన అభివృద్ధి చెందాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అభివృద్ధి లక్ష్యంగా తెరాస ప్రభుత్వం పని చేస్తోందన్నారు నూతన సంవత్సరము ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలన్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి 2025 సంవత్సరానికి ఆనందంగా గడపాలన్నారు. సీఎం కేసీఆర్ తోనే అన్ని రంగాల అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు.



# మణుగూరులో భారీ బందోబస్తు






**● న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని పోలీసులు సూచన**

**మణుగూరు, డిసెంబర్ 31(నినాదం న్యూస్):** నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకునేందుకు మణుగూరులో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మంగళవారం సాయంత్రం 8 గంటల నుంచి పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. వేడుకలను ప్రశాంతంగా జరుపుకునేందుకు ముందుగానే పోలీసులు ఫ్లెక్సీలు బ్యానర్స్ తో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ప్రజలు సహకరించాలని మణుగూరు డిఎస్పి రవీంద్రరెడ్డి పిలుపునిచ్చారు. న్యూ ఇయర్ వేడుకలను పురస్కరించుకొని యువకులు ప్రతి విషయానికి రెచ్చిపోకుండా సమన్వయం పాటించాలని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా మద్యం మత్తులో వాహనాలు నడపడం ప్రజలను ఇబ్బందులు చేయటం లాంటి చర్యలకు పూనుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. పెద్ద పెద్ద డీజిల్ పెట్టడం శబ్ద కాలుష్యాన్ని ప్రేరేపించడం లాంటి చర్యలకు పూనుకోవద్దని పోలీసులు హెచ్చరిస్తున్నారు. నూతన సంవత్సర వేడుకలను ప్రజలందరూ పిల్లాపాపలతో ప్రశాంత వాతావరణంలో ఇంటి వద్దనే జరుపుకోవాలని పోలీసులు పిలుపునిస్తున్నారు. బజార్లో తిరుగుతూ మద్యం సేవిస్తూ టపాసులు పేలుస్తూ డీజిల్ సౌండ్లతో ప్రజలకు ఇబ్బంది కలిగించవద్దని ఫ్లెక్సీలు ద్వారా విజ్ఞప్తి చేశారు. మణుగూరు పారిశ్రామిక ప్రాంతం కావడంతో ప్రజలు వివిధ రకాల ప్రాంతాల నుంచి వచ్చి మణుగూరులో ఏర్పరచుకున్నారని, వారి పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. న్యూ ఇయర్ వేడుకలు జరుపుకునేందుకు ప్రజలందరూ సహకరించాలని పోలీసులు పిలుపునిచ్చారు. నూతన సంవత్సర ఎన్నికల సందర్భంగా మన వాడ మన ఊరు మన బజారు ప్రశాంతంగా ఉంచుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పోలీసులు ఫ్లెక్సీలు బ్యానర్స్ తో ప్రచారం నిర్వహించారు. ఎముకలు పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని మైనర్లకు వాహనాలు ఇచ్చి బయటకు పంపొద్దని అటువంటి వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. న్యూ ఇయర్ వేడుకలు అనేవి అందరూ కలిసిమెలిసి ఆనందోత్సవాల మధ్యలో ప్రశాంతంగా జరుపుకునే పండుగని ఈ పండుగని జరుపుకునేందుకు ప్రజలందరూ సహకరించాలని పోలీసు పిలుపునిచ్చారు.




## బీసీ హాస్టల్ విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ





**చేవెళ్ల, డిసెంబర్31(నినాదం న్యూస్):** చేవెళ్ల మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ విద్యార్థులకు బీఆర్ ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దిలీప్ రెడ్డి దుప్పట్లు పంపిణీ చేశారు. న్యూ ఇయర్ సందర్భంగా హాస్టల్ విద్యార్థులకు సాయం చేయాలని మాజీ మంత్రి హరీష్ రావు ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం బీసీ హాస్టల్ కు వెళ్లి విద్యార్థుల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం 50 మందికి పైగా విద్యార్థులకు దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యూ ఇయర్ వేడుకల్లో పటాకులు, మద్యానికి డబ్బులు ఖర్చు పెట్టే బదులు విద్యార్థులకు సాయం చేయాలని సూచించారు. ఈ మేరకు కొందరు ముందుకొచ్చినా ఎంతో మంది విద్యార్థులు అవసరాలు తీర్చిన వాళ్ళం అవుతామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోనపురం శశిపాల్, వార్డెన్ రవికుమార్, బీఆర్ ఎస్వీ నేతలు నందు, కార్తీక్, మహేందర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర

## శుభాకాంక్షలు తెలిపిన దూదు చౌహాన్

**మహేశ్వరం, డిసెంబర్ 31 (నినాదం న్యూస్):** నూతన సంవత్సరం సందర్భంగా భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.... ఆంగ్ల నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదుచౌహాన్ ఆకాంక్షించారు. భక్తులంతా నిత్యం భగవాన్ అనుగ్రహం కోసం ఎంతో భక్తి శ్రద్ధలతో పూజించాలన్నారు. ప్రపంచ దేశ వ్యాప్తంగా నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించాలన్నారు. భారతదేశంలో నూతన సంవత్సరం శోభ తుది ఘట్టానికి చేరుకుంటోంది. దేశవ్యాప్తంగా నూతన సంవత్సరం ఉత్సవాలు రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని తప్పనిసరి భగవాన్ ఆశీస్సులు కావాలని చైర్మన్ వేడుకున్నారు.



## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రాఘవేందర్ రెడ్డి

**మహేశ్వరం డిసెంబర్ 31 (నినాదం న్యూస్):** కల్వకుర్తి నియోజకవర్గం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ అభివృద్ధి మోడల్ దేశానికి పరిచయం చేయడం కోసమే సీఎం రేవంత్ రెడ్డి దేశ రాజకీయాల్లోకి వెళు న్నారని తెలిపారు. తెలంగాణ తరహా దేశవ్యాప్తంగా అభివృద్ధి జరగాలంటే సీఎం కేసీఆర్ తోనే సాధ్యమవుతుందన్నారు దేశ సంపదను సామాన్యులకు పంచేలా సీఎం రేవంత్ రెడ్డి పరిపాలన ఉంటుందన్నారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా దేశ ప్రజల కోరుకుంటున్నారని తెలిపారు అదేవిధంగా కల్వకుర్తి నియోజక అభివృద్ధి జరగాలంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోనే సాధ్యమవుతుందని తెలిపారు.



## ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**అల్వాల్, డిసెంబర్ 31( నినాదం న్యూస్):** మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆంగ్ల నూతన సంవత్సరంసందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా మల్కాజిగిరి నియోజక వర్గ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి గారు ఒక ప్రకటనలో " తెలంగాణ వాసులు, దేశవిదేశాలలో స్థిరపడిన, నివసిస్తున్న తెలంగాణ బిడ్డలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు..నూతన సంవత్సరం-2025 ఆరంభం సందర్భంగా వేడుకలను ప్రశాంతంగా, ఆనందంగా, ఎటువంటి ప్రమాదాలుచోటుచేసుకోకుండాజరుపుకోవలసిందిగా,మద్యంసేవించి వాహనాలు నడుపొద్దని యువతకు శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి ఉద్బోధించారు.కొత్త ఆలోచనలు, ఆకాంక్షలు,సుస్పష్టమైన లక్ష్యాన్ని ఎంచుకుని క్రమశిక్షణ, నిబద్ధత,పట్టుదలతో ముందుకు సాగుతూ .కొత్త సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం పాడిపంటలతో తులతూగాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి అభిలషించారు.



## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పట్నం మహేందర్ రెడ్డి

**చేవెళ్ల, డిసెంబర్ 31(నినాదం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి తెలంగాణ ప్రజలకు ముఖ్యంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలోని రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి ప్రజలందరికీ 2025 నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గత సంవత్సరం అనుభవాలను, విజయాలను, వైఫల్యాలను గుర్తుంచుకొని ఈ కొత్త సంవత్సరంలో విజయాల కోసం తపించాలని ఆయన ఆకాంక్షించారు. 2025 వ సంవత్సరంలో ప్రతి ఒక్కరికి శుభాలను చేకూర్చాలని, ప్రతి కుటుంబంలో ఆనందం వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలందరూ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత, రైతులు, మహిళలు ప్రభుత్వ ఉద్యోగులు పట్టుదల క్రమశిక్షణతో ముందుకు సాగి విజయాలను అందిపుచ్చుకోవాలని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని తద్వారా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.



## ఏపీవోల సంఘం జిల్లా అధ్యక్షుడిగా కుమారస్వామి

**భీమదేవరపల్లి, డిసెంబర్ 31 (నినాదం న్యూస్):** జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం అదనపు కార్యక్రమ అధికారుల సంఘం (ఏపిఓ) హనుమకొండ జిల్లా నూతన కమిటీ ఎన్నిక మంగళవారం జరిగింది. భీమదేవరపల్లి మండలంలో పనిచేస్తున్న ఏపీవో పెరుమాండ్ల కుమారస్వామి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క కుమారస్వామి, ఉపాధ్యక్షులు కీర్తి అనిత, ప్రధాన కార్యదర్శి నలుమాసుల రమేష్, కోశాధికారి మార్క సంపత్, సహాయ కార్యదర్శి కలకోట్ల విజయలక్ష్మి, ఇసి మెంబర్స్ మార్త ఇందిర, కె. విజయ ఎన్నికయ్యారు. ఏపీవోల సమస్యలపై కలిసి కట్టుగా పోరాడాలని తీర్మానం చేసారు.



# సివిల్ సప్లై గోదాంను తనిఖీ చేసిన ఎమ్మార్వో

## - అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయి

## -ఎమ్మార్వో సైదులు



**డోర్నకల్ /మరిపెడ డిసెంబర్ 31(నినాదం న్యూస్ ):** మరిపెడ మండలం సివిల్ సప్లై గోదాంను ఎమ్మార్వో సైదులు ఆకస్మికంగా తనిఖీ నిర్వహిం చారు. డీలర్లను ఒకరిని కూడా ఎక్కువ తక్కువ చేసి చూడకుండా అందరినీ సమానంగా చూడాలని ఎలాంటి భేదాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో పని చేసుకోవాలన్నారు.సన్న బియ్యం దారి మళ్లించే విషయంలో సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారని బయట ప్రజలు బహిరంగనే చర్చించుకుంటున్నారని అలాంటి విషయాలు మరోసారి వినిపిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరికలు జారీ చేశారు.ఆరా కోర సన్న బియ్యం వస్తే హాస్టల్ లకు అందజేయాలే తప్ప చేతివాటం ప్రదర్శించి డీలర్లకు అందజేయవద్దన్నారు.

# శాస్త్రీయ విధానం వైపు యువత దృష్టి సారించాలే

## - రాజ్యాంగ పరిరక్షణ సమితి కన్వీనర్ జన్ను రవి



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** శాస్త్రీయ విధానం వైపు దేశంలోని యువత దృష్టిసారిం చాలని బారత రాజ్యాంగ పరిరక్షణ సమితి కన్వీనర్ జన్ను రవి అన్నారు. దేశం లోని ఇస్రో సాంకేతిక రాకెట్ సంస్థ స్పెండెక్స్ మిషన్ ఇన్ స్పేస్ డాకింగ్ అనే రాకెట్లను ప్రయోగించి విజయవంతం కావడం పట్ల మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో విజయోత్సవ కేక్ కట్ చేసి టపాసులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో శాస్త్రీయ విద్యా విధానం ఎంత గొప్పదన్నారు. ఈ క్రమంలో ప్రజల్లో నెలకొన్న మూఢనమ్మకాలను రూపుమాపాలనే ఉద్దేశంతో విజయోత్సవం జరుపుకోవడం జరిగిందని తెలిపారు. సాంకేతికత, శాస్త్రీయ పరిజ్ఞానం పెరిగిన తరుణంలో ప్రతి ఒక్కరు గొప్పగా ఆలోచన చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి కో కన్వీనర్ నదునూరు రమేష్, అంబేద్కర్ భవన్ విగ్రహ నిర్మాణ సమితి చైర్మన్ నెమలి నర్సయ్య మాదిగ , యండి పాషా, ఓరుగంటి అనిల్, మాదారపు రాజు, అల్వాల రాజకుమార్, సామర్ల నరేష్, బొచ్చు సమ్మయ్య, ఎండి మౌలానా, రత్నం ప్రవీణ్, కలవల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త సంవత్సరంలో అందరికీ విజయాలు కలగాలి

## -జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్



**భూపాలపల్లి, డిసెంబర్ 31 (నినాదం న్యూస్):** జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2025 సంవ త్సరం అందరికీ శాంతి, సంతోషం, ఆరోగ్యం, అభి వృద్ధి కలిగించాలని ఆకాంక్షిం చారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాలు అర్హులైన చిట్ట చివరి కుటుంబం వరకు చేరేలా అన్ని శాఖల అధికారుల సమిష్టి కృషితో ముందుకు ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి జీవితాలు ఆనందమయం కావాలని అన్నారు. జిల్లా అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలని ఆయన పేర్కొన్నారు. అధికారులకు బొకేలు, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలపడం సహజమని, అయితే వాటికి బదులుగా పేద విద్యార్థులకు ఉపయోగపడేలా నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, ఇతర సామగ్రి ఇవ్వాలని ఆయన సూచించారు. శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చే వివిధ శాఖల అధికారులు, తదితరులు బొకేలు, పుష్ప గుచ్ఛాలకు బదులు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు వంటివి అందించి పేద విద్యార్థులకు చేదోడువాదోడుగా నిలవాలని తెలిపారు. త్వరలోనే వాటిని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి

## -జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



**భూపాలపల్లి, డిసెంబర్ 31 (నినాదం న్యూస్):** ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పదవీ విరమణ పొందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ యాటకాల సుధాకర్ ను ఎస్పీ సన్మానించారు. గత 41 ఏళ్లుగా పోలీస్ శాఖలో పనిచేసి సేవలు అందించడం అభినందనీయం అన్నారు. పదవి విరమణ అనంతరం ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనకు తెలియజేయాలని ఎస్పి కిరణ్ ఖరే సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ వేముల శ్రీనివాస్, రిజర్వు ఇన్స్పెక్టర్ నగేష్, జిల్లా పోలీస్ అధికార సంఘం నేత యాదిరెడ్డి, పదవి విరమణ పొందిన సుధాకర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్‌ఆర్సీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్వర్లు



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** జాతీయ మానవ హక్కుల కమిటీ ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టేం రాజు అధ్యక్షతన జరిగిన జిల్లాస్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు గోగులమూడి హరికృష్ణ హజరై జిల్లాలోని పలువురి నియామకాలు ప్రకటించారు. ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శిగా సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, జిల్లా సంయుక్త కార్యదర్శిగా దేవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, వెంకటాపూర్ మండల అధ్యక్షులుగా ఎనబోతుల రాజు, ప్రధాన కార్యదర్శిగా వెలిశోజు లతాసాగర్, గోవిందరావుపేట మండల అధ్యక్షులుగా వంగరి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా యలగందుల వెంకటేశ్వరరావు, మండల ఉపాధ్యక్షులుగా బుద్దె మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా కోడిపాక మహేందర్, ప్రచార కార్యదర్శిగా మర్రికుక్కల రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శిగా ఎస్.కె ఒమర్ షేక్ లను నియమిస్తూ నియామకపు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య మాట్లాడుతూ అవినీతి, అక్రమాలకు తావులేని సమాజం కోసం బాధ్యతగల భారత పౌరులుగా తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.నూతనంగా నియమితులైన సభ్యులను స్టేట్ సోషల్ మీడియా కో కన్వీనర్ కోడిపాక రవి, ములుగు మండల అధ్యక్షులు డాక్టర్ వీరమల్ల రాము అభినందించారు.

# దొంతం బుచ్చమ్మ మృతి బాధాకరం



**చింతపల్లి, డిసెంబర్ 31(నినాదం న్యూస్)** మండలంలోని మాల్ వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దొంతం సంజీవ రెడ్డి మాతృమూర్తి దొంతం బుచ్చమ్మ మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి,చింతపల్లి మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి లు అన్నారు.మంగళవారం వింజమూరు గ్రామంలో ఆమె మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఆరెకంటి జంగయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పూల యాదయ్య,దండేటికార్ పాల్గొన్నారు.

# కొత్త సంవత్సరం కోటి ఆశలు









- మంత్రి సీతక్క చొరవతో కార్మిక క్షేత్రానికి బిల్ట్ కళ
- కమలాపురంకు త్వరలో మళ్ళీ మంచి రోజులు
- ములుగు వెలుగే స్తానికులలో హర్షం

**మంగపేట, డిసెంబర్ 31 ( నినాదం న్యూస్ ) :** గత పదేండ్ల క్రితం మూతపడిన బిల్ట్ కర్మాగారం త్వరలో పున ప్రారంభమవుతుందని కొత్త సంవత్సరం కోటి ఆశలతో ఎదురు చూస్తున్నారు ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురం వాసులు. ఇందిరాగాంధీ ఆరు సూత్రాల పథకంలో భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో జలగం వెంగళరావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం థాపర్ గ్రూప్ జాయింట్ వెంచర్ తో ఏపీ రేయాన్స్ పేరుతో 1977 అక్టోబర్ 11న శంఖుస్థాపన జరిగిన బిల్ట్ కర్మాగారం 2014 ఏప్రిల్ 5వ తేది సి షిఫ్ట్ ( రాత్రి 10 గంటలకు ) మూత పడింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బిల్ట్ కంపెనీ పునరిద్దరిస్తామని హామీ ఇచ్చి కొన్ని రాయితీలు కూడా ప్రకటించింది. అయితే రాయితీలు ఇచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం బిల్ట్ కంపెనీ పున ప్రారంభం విషయంలో అంత శ్రద్ధ చూపించలేదని కార్మిక వర్గాలలో విమర్శలు వినిపించాయి.

**మంత్రి సీతక్క పైనే గంపెడాశలు ...**

బిల్ట్ రీ ఓపెనింగ్ పై కార్మికులు, స్థానికులు రాష్ట్ర మంత్రి సీతక్క పైనే గంపెడాశలు పెట్టుకున్నారు. ములుగు నుండి ఎంఎల్ఏ గా గెలిచిన సీతక్క ప్రస్తుతం రాష్ట్ర మంత్రిగా ఉన్నారు . బిల్ట్ కంపెనీ మూత పడినప్పటి నుండి ఎంఎల్ఏగా ఉన్న సమయంలో , ఎంఎల్ఏగా లేని సమయంలో కూడా సీతక్క బిల్ట్ కార్మికులకు పూర్తి అండగా ఉన్నారు. కార్మికులు చేపట్టిన ఉద్యమాలు, ఆందోళనలకు సంపూర్ణ మద్దతు ప్రకటించి దీక్షల్లో సైతం పాల్గొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క బిల్ట్ పై ప్రత్యేక దృష్టి సారించారు. బిల్ట్ ఫ్యాక్టరీ రీ ఓపెనింగ్ గురించి ఐటీసీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. కొన్ని టెక్నికల్ ప్రాబ్లమ్స్ ఉన్నాయని, అవి కూడా త్వరలో తొలిగిపోతాయని తొందరలోనే బిల్ట్ ఫ్యాక్టరీ రీ ఓపెనింగ్ అవుతుందని ఇటీవల మంగపేట మండలంలో పర్యటించిన సమయంలో మంత్రి సీతక్క తెలిపారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే త్వరలో కమలాపురంకు పూర్వ వైభవం వస్తుందని కార్మికులు, స్థానికులు.

### కమలాపురంకు పూర్వ వైభవం వస్తుంది



పదేండ్ల క్రితం మూతపడిన బిల్ట్ కర్మాగారం తెరిపించడా నికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క ప్రత్యేక దృష్టి సారించడం హర్షణీ యం. కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం ఈ ప్రాంత ప్రజలకు శుభవార్త. బిల్ట్ ఫ్యాక్టరీ రీ ఓపెనింగ్ అయితే కమలాపురానికి పూర్వ వైభవం వస్తుంది. ప్రత్యక్షంగా కార్మికులకు, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి లభిస్తుంది.కమలాపురం, మంగపేటలలో వర్తక, వ్యాపార కాలాపాలు మరింత అభివృద్ధి చెందు తాయి. బిల్ట్ ఫ్యాక్టరీ రీ ఓపెనింగ్ చర్యలు తీసుకుం టున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , మంత్రి సీతక్కకు, ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతిని ధులకు, నాయకులకు కృతజ్ఞతలు.

- చింతా పున్నారావు (కాంగ్రెస్ సీనియర్ నాయకులు )

# క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకోవాలి

- విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి
- మరిపెడ ఎస్సై సతీష్ గౌడ్



**డోర్నకల్ /మరిపెడ డిసెంబర్ 31(నినాదం న్యూస్):** భవిష్యత్తుకి బంగారు బాటలు వేసుకోవాలంటే విద్యార్థి దశ ఎంతో ముఖ్యమని గ్లోబల్ కేరళ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ జరుపుల కాలు నాయక్ అన్నారు.దేశంలో గౌరవప్రదమైన ఉన్నత స్థానమైన పదవులను పొందాలంటే క్రమశిక్షణతో కూడిన విద్య ఎంతో అవసరం అన్నారు.పిల్లలు ప్రయోజకులుగా మారి ఉన్నతమైన శిఖరానికి ఎదిగినప్పుడే సమాజంలో తల్లిదండ్రులకు కూడా గౌరవం లభిస్తుందన్నారు.మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని గ్లోబల్ కేరళ మోడల్ స్కూల్ లో క్రమశిక్షణ, విద్యపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.మరిపెడ ఎస్సై సతీష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు చదువులో రాణిస్తూనే ఒక లక్ష్యాన్ని ఎంపిక చేసుకోవాలన్నారు.విద్యార్థి దశలోనే క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకుంటే భవిష్యత్ భావితరాలకు బంగారు బాటని వేసుకోవచ్చు అన్నారు.కార్పొరేట్ కళాశాలలకు ఏ మాత్రం తక్కువ లేకుండా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని సకల సౌకర్యాలతో గ్లోబల్ కేరళ మోడల్ స్కూల్ ఉండడం విద్యార్థులకు మంచి అవకాశం అన్నారు.తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకొని విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలను మెరుగుపరచుకోవాలన్నారు.చెడు స్నేహాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోకూడదన్నారు.తల్లితండ్రుల శ్రమను గుర్తించి విద్యను నేర్చుకుని భవిష్యత్తును చక్కదిద్దుకోవాలన్నారు. నటన రంగంలో ఉండే రంగుల చిత్రాలను వేషధారణలకు అలవాటు పడకుండా,నిజ జీవితంలో పిల్లల భవిష్యత్తు కోసం ఆలోచించే తల్లిదండ్రులనే హీరోలుగా భావించుకోవాలన్నారు.విద్యార్థులు చట్టాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉంటే భవిష్యత్తులో లీగల్ సమస్యల ఇబ్బందులు ఎదుర్కొనే ఆస్కారం ఉంటుందన్నారు.18 సంవత్సరాలు నిండకుండా ద్విచక్ర వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని, సమాజంలో తక్కువ సమయంలో ఎక్కువ సంపాదన చేయాలని అనుకునేవారు అధికంగా ఉన్నారు కావున తప్పుడు మార్గాన్ని ఎంచుకోవద్దన్నారు.విద్యార్థులు సిగరెట్,గంజాయి,మత్తు పదార్థాలకు అలవాటు పడితే భవిష్యత్తు నాశనం అవుతుంది.కావున విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు అఫ్జల్,ప్రిన్సిపాల్ బెన్నీ థామస్,స్కూల్ టీచర్లు,విద్యార్థిని, విద్యార్థులు ఇంకా తదితరులు పాల్గొన్నారు..

# నేరాలకు తగిన శిక్షలు విధించడంలో సఫలీకృతం

- విసిబుల్ పోలీసింగ్‌తో చట్టవిరుద్ధ చర్యలకు కట్టడి చేశాం
- జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్




**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** గత సంవత్సరంతో పోల్చితే ఈ ఏడాది జిల్లాలో క్రైం రేటు పెరిగిందని, నేరస్తులకు నేరానికి తగ్గ శిక్షలు విధించడంలో పూర్తిగా సఫలీకృతం అయిందని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ తెలిపారు. మంగళవారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో 2024 సంవత్సరంలో జరిగిన నేరాలు, నిందితులకు పడిన శిక్షలు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్, నేరాల నియంత్రణకు తీసుకొన్న ప్రత్యేక చర్యలు తదితర అంశాలపై మాట్లాడారు. జిల్లాలోని 375 సీసీ టీవీ కెమెరాలని కలిపి కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం ద్వారా నేరాల తగ్గింపు,కేసులని ఇన్వెస్టిగేషన్ చేయడం సులభతరం అయిందన్నారు. 2024 సంవత్సరంలో ముఖ్యంగా విసిబుల్ పోలీసింగ్ ద్వారా చట్టవిరుద్ధంగా ట్రాన్స్పోర్ట్ చేస్తున్న పిడిఎస్ రైస్, ఇసుక, గంజాయిని అరికట్టడం జరిగిందని, ఇందులో భాగంగా 59 కిలోల గంజాయిని పట్టుకున్నట్లు ఆయన వివరించారు. గత సంవత్సరంలో జిల్లా పరిధిలో 1597 కేసులు నమోదు కాగా, ఈ సంవత్సరం డిసెంబర్ 27 వరకు 2148 కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. 2024 సంవత్సరంలో రేప్ కేసులు 2023 సంవత్సరం కన్నా తక్కువగా నమోదు అయ్యాయన్నారు. ఈ సంవత్సరంలో జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా మేడారం,ఎం పి. ఎలెక్షన్ ని నిర్వహించడం జరిగిందని, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పార్లమెంటు ఎన్నికలు, వీవీఐపీ పర్యటనల సమయంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. సమాజంలో శాంతిని నెలకొల్పడంలో, ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించడంలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. నేరాలను నివారించడంలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రజల భద్రత కోసం నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.సైబర్ నేరాల పట్ల ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, భరోసా సెంటర్ ఏర్పాటు, రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలలో నివారణా చర్యలు చేపట్టి రోడ్డు ప్రమాదాలను నివారించినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో యాంటీ డ్రగ్ అవర్నెస్‌లో భాగంగా యువతకి క్రికెట్ అండ్ వాలీబాల్ టోర్నమెంట్ లని నిర్వహించి వారికి మత్తు వల్ల కలిగే నష్టాలను వివరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ, ములుగు అదనపు ఎస్పీ సదానందం, డీఎస్పీ కిశోర్ కుమార్, ములుగు డీఎస్పీ రవీందర్, ఎస్ బి ఇన్స్పెక్టర్ అజయ్,సిసిఎస్ ఇన్స్పెక్టర్ రమేష్ , సిఐ శ్రీనివాస్ , సిఐ రవీందర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మాతృత్వం గొప్ప వరం... అందుకు దత్తత ఓ మార్గం



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** మాతృత్వం గొప్ప వరం అని అందుకు దత్తత ఓ మార్గం జిల్లా సంక్షేమాధికారిణి కూచన శిరీష అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బాల రక్షా భవన్‌లో దత్తతపై తల్లితండ్రులకు అవగాన, సాంకేతిక సహకార కార్యక్రమం నిర్వహించారు. పరిరక్షణ అధికారి హరికృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తల్లితండులు పోషించలేక, కొన్ని భాధాకరమైన సందర్భాలలో పసి పిల్లలను విడిచి పెట్టి వెళు తుంటారని, అలాంటి చిన్నారులను చేరదీసి మహిళాభివృద్ధి శిశు సంక్షేమ ఆధ్వర్యంలో సంరక్షించడం జరుగుతుందన్నారు. ఈ చిన్నారులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వానికి పెద్ద భారం కాదని, కానీ తల్లి ప్రేమను, తండ్రి ఆప్యాయతలను ఆ పిల్లల హక్కు కాబట్టి వారికి అవి చూడడం కొరకు ప్రభుత్వం పారదర్శకమైన పద్ధతిలో ఆన్ లైన్ విధానంలో దత్తత కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, తద్వారా ఎలాంటి అపోహలకు తావులేకుండా చట్టబద్ధమైన విధానంలో పిల్లలు ప్రభుత్వం నుండి దత్తతకు ఇవ్వబడుతారని తెలిపారు. ప్రభుత్వం ద్వారా చట్టబద్ధమైన దత్తతను చేసుకోని వారిపై చట్టపరంగా చర్యలు తప్పవని అన్నారు. అనంతరం పరిరక్షణాధికారి హరికృష మాట్లాడుతూ దత్తత మార్గదర్శకాలను దత్తతకోరు తల్లితండ్రులకు వివరించారు. ముఖ్యంగా దత్తత రకాలు, దత్తతకు అర్హత, దత్తత ఇచ్చే క్రమంలో అనుసరించు విధానాలు, దత్తత సందర్భంగా పాటించాల్సిన జాగ్రత్తలు, దత్తత అనంతరం పిల్లల పోషణ, సంరక్షణ వారితో వ్యవహరించవలసిన విధానం గురించి వివరించారు. ముఖ్యంగా రక్త సంబంధీకుల మధ్య జరిగే దత్తతని కూడా ఆన్ లైన్ లో పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, అది కూడా చట్టబద్ధం కానీ దత్తత క్రిందకే వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిరక్షణ అధికారి కృష్ణవేణి, ఎల్‌సీపీఓ సంజీవ, సీహెచ్‌ఎల్ కౌన్సిలర్ రజిని, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది స్వప్న, డీసీపీయూ సిబ్బంది సదయ్య, రాజు, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సీఐ, ఎస్సై



**డోర్నకల్ /మరిపెడ డిసెంబర్ 31(నినాదం న్యూస్ ):** మరిపెడ మండల ప్రజలకు, అధికారులకు సీఐ రాజ్ కుమార్ గౌడ్,ఎస్సై సతీష్ గౌడ్ నూతన ( ఆంగ్ల ) సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.2025 లో ఇంటింటా ఆనందాలు,ప్రతి కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లివిరియాలి.నూతన ఆలోచనలతో కొత్త సంవత్సరాన్ని స్వాగతం పలుకుతూ కుటుంబ సభ్యుల నడుమ పండుగను జరుపుకుని సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు.

# పోరాట ఫలితంగానే ప్రభుత్వ భూమి గుర్తింపు



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** దళిత సంఘాల పోరాట ఫలితంగానే అధికారులు ప్రభుత్వ భూమిని గుర్తించారని బారత రాజ్యాంగ పరిరక్షణ సమితి నాయకులు తెలిపారు. ములుగు జిల్లాలోని అంబేద్కర్ భవన నిర్మాణానికి ములుగును ఆనుకొని ఉన్న బండారపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వం 20 గుంటల భూమిని కేటాయించిందని తెలిపారు. ఈ భూమి పక్కనే ఉన్న ఏడు గుంటల ప్రభుత్వ భూమి అదనంగా ఉండటంతో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మౌంటరింగ్ కమిటీ గత కలెక్టర్‌ను కలిసి ఏడు గుంటల భూమి అంబేద్కర్ భవన నిర్మాణానికి ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. అయితే కొందరు ప్రైవేటు వ్యక్తులు ఆ భూమికి పట్టా ఉందని, తాము ఇవ్వమని గొడవ చేశారని, ఈ విషయంపై జిల్లాలోని దళిత సంఘాలు ఏకమై అది ప్రభుత్వ భూమి అని అంబేద్కర్ భవనానికి చెందాలని పోరాటం చేసినట్లు వివరించారు. ఈ విషయంలో ప్రస్తుత జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని విచారణ చేపట్టి అది ప్రభుత్వ భూమిగా గుర్తించడం జరిగిందని, ఇది దళిత సంఘాల విజయమని వారు అన్నారు. ఈ స సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు జన్ను రవి మాదిగ, భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి కో-కన్వీనర్ నదునూరి రమేష్ మాదిగ, అంబేద్కర్ భవన విగ్రహాల నిర్మాణ కమిటీ చైర్మన్ నెమలి నరసయ్య మాదిగ, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ చుంచు రవి, తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా ప్రజలందరూ సంతోషంగా ఉండాలి

## -కారింగుల అంజన్ గౌడ్



**కోదాడ,డిసెంబర్ 31 ( నినాదం న్యూస్):** జిల్లా ప్రజలు నూతన సంవత్సర వేళ సంతోషంగా ఉండాలని సూర్యాపేట జిల్లా ప్రజలకు, జర్నలిస్టుల తరపున జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఆయన నినాదంతో మాట్లాడుతూ... కొత్త ఏడాదిలో సరి కొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలి. మీ అందరికీ మంచి జరగాలి. ఈ సంవత్సరం ప్రతి ఇంటా సంతోషాలు వెల్లివిరియాలి. ప్రతిఒక్కరూ ఆనందక రమైన జీవితం గడపాలి. విద్యార్థులు, యువత, నూతన లక్ష్యాలు ఏర్పర్చుకుని ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. 2024కు వీడ్కోలు పలుకుతూ.. 2025 సంవత్సరంలో అడుగుపెడుతున్న వేళ అందరికీ శుభం కలగాలని ఆభగవంతుడిని కోరుకుంటు న్నట్లుగా తెలిపారు. నూతన సంవత్సరంలో నూతన ప్రభు త్వంలో జర్నలిస్టుల కల నెరవేరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామీణ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు.

## ఎల్ఐసి క్యాలెండర్ ఆవిష్కరణ



**చేవెళ్ల, డిసెంబర్31(నినాదం న్యూస్):** నూతన సంవత్సరం 2025 స్వాగతం పలుకుతూ చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. మంగళవారం చేవెళ్ల మండలం గొల్లగూడ గ్రామానికి చెందిన ఎల్ఐసి ఏజెంట్ నాగుల శంకర్ గురు ప్రసాద్‌కు సంబంధించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను మంగళవారం చేవెళ్ల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎల్ఐసి ఏజెంట్ శంకర్ గురు ప్రసాద్ మాట్లాడుతూ... ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరికి జీవిత బీమా, ఆరోగ్య బీమా కలిగి ఉండాలని తెలిపారు. ఆరోగ్య భీమా లేకపోవడం వల్ల కార్పొరేట్ ఆస్పత్రుల్లో వేలకు వేలు ఖర్చవుతాయని, ఆరోగ్య బీమా ఉండడం వల్ల కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఆరోగ్య భీమా జీవిత బీమా తీసుకోవాలని సూచించారు. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఎల్ఐసి క్యాలెండర్ ఆవిష్కరించడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు గోపాల్, రాజేష్, రాకేష్, మధు, రాజశేఖర్ రెడ్డి, సుభాష్ రెడ్డి, శ్రీనివాస్, ప్రవీణ్, రమేష్ సలీం యాదయ్య రమేష్, సత్యం, నరేందర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రామస్వామి, బిజెపి మండల కార్యదర్శి అత్తిలి అనంతరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనార్ధన్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గౌండ్ల యాదయ్య, నాయకులు తాజుద్దీన్, రాఘవేందర్ రెడ్డి, విజయ్ తదితరులు అన్నారు.

## రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు



**మహేశ్వరం, డిసెంబర్ 31 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ సంతోష్ నగర్ ఏసీపీ మహమ్మద్ గౌస్ నూతన సంవత్సరం, సంక్రాంతి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఆంగ్ల సంవత్సరం నూతన సంవత్సరం జరుపుకునే సంక్రాంతి పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఏసిపి శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం ఆనందోత్సహాలతో ను జరుపుకోవాలని ఆకాంక్షించారు. శాంతి భద్రత పరిరక్షణ ప్రజలందరూ పోలీసులను సహకరించాలన్నారు. ఈ సందర్భముగా హైదరాబాద్ సిపి సివి ఆనంద్, హైదరాబాద్ సౌత్ ఈస్ట్ జోన్ కాంతిలాల్ పాటిల్ సుభాష్ ఆదేశం అనుసారంగా సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ హైదరాబాద్ సౌత్ ఈస్ట్ జోన్ కమిటీ సభ్యులు అడ్వకేట్ శ్రీ కిషన్ శర్మ, ఆల్ జోన్ జనరల్ సెక్రెటరీ ఖాజా ఘుజవుద్దీన్ ఆధ్వర్యంలో సంతోష్ నగర్, ఐ ఎస్ సదన్, మాదన్న పేట్ పీస్ కమిటీ సౌత్ ఈస్ట్ జోన్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ గోవింద్ సాగర్ కమిటీ సభ్యులు సంతోష్ నగర్ డివిజన్ అధ్యక్షులు చింతల శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ సింగ్, సయ్యద్ అబ్దుల్ అజీమ్, మహమ్మద్ కాజా సలీం పీస్ కమిటీ సభ్యులతో నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ ఏసిపి, ఐఎస్ సదన్ సిఐ నాగరాజుకు మర్యాదపూర్వ కలిసి మిఠాయి తినిపిస్తూ శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడారు.. ఏమైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. కాలనీ ఆలయం, మసీద్, పాఠశాల పరిధిలోని పార్క్ వద్ద ఏలాంటి సమస్య ఉన్న పోలీసులను సహకరించాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ శాంతి భద్రత పరిరక్షణ ప్రజలు పోలీసులకు సహకరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పీస్ కమిటీ సభ్యులు నర్సింగ్ రావు, రవి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సాలివీర నాయక్



**మహేశ్వరం, డిసెంబర్ 31 (నినాదం న్యూస్):** మహేశ్వరం మండలం గంగారం గ్రామపంచాయతీ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముణావత్ సాలి వీర నాయక్ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఆంగ్ల నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం మాజీ తెలంగాణ రాష్ట్ర విద్య శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు ఆయన మాట్లాడుతూ... అభివృద్ధి లక్ష్యంగా తెరాస ప్రభుత్వం పని చేస్తోందన్నారు నూతన సంవత్సరము ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలన్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి 2025 సంవత్సరానికి ఆనందంగా గడపాలన్నారు. సీఎం కేసీఆర్ తోనే అన్ని రంగాల అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన దూదు చౌహాన్



**మహేశ్వరం, డిసెంబర్ 31 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్ ప్రజలందరికీ నూతన సంవత్సరం శు భాకాంక్షలు తెలిపారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ రామావత్ తులసి రామ్ నాయక్, రంగారెడ్డి జిల్లా గిరిజన సేవా సంఘం ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి రూప్ సింగ్ నాయక్, పంతు నాయక్, మంగ్లీ బాయ్, సికిందర్ నాయక్, మహేష్ నాయక్, రాములు నాయక్, నిలాభాయ్ , రాజశేఖర్ స్థానిక నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ కు పూలే బొక్కే అందజేస్తూ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు సభ్యులు కమిటీ సభ్యులు అభిమానులు కుటుంబ సభ్యులు స్నేహితులు బంధువులు మిత్రులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన షేక్ చాంద్ పాషా



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 31 ( నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 సంవత్సరం అందరికీ శుభం జరగాలని, ప్రతి ఒక్కరూ వారి వారి వ్యాపారాలలో అభివృద్ధి చెందాలని, విద్యార్థిని, విద్యార్థులు మంచి విజయాలు సాధించి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని, యువత సన్మార్గంలో నడవాలని షేక్ చాంద్ పాషా ఒక ప్రకటనలో తెలిపారు.

# పెద్దమ్మతల్లి దేవాలయ అభివృద్ధికి.. సహాయ సహకారాలు అందిస్తా..

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 31 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 - జీడిమెట్ల డివిజన్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం వద్ద దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ పెద్దమ్మతల్లి దేవాలయం నూతన కమిటీ సభ్యులు, పెద్దమ్మ గుడి దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ఎంపీపీ చినంగి వెంకటేశం ముదిరాజ్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పెద్దమ్మ తల్లి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పెద్దమ్మ తల్లి దేవాలయం అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యేను కోరారు. అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో దేవాలయాల అభివృద్ధికి అనేక నిధులు కేటాయించడంతోపాటు కుత్బుల్లాపూర్‌లోని పలు దేవాలయాలలో అర్చకులుగా విధులు నిర్వహిస్తున్న పురోహితులకు దేవాలయాల అభివృద్ధికై ధూప, దీప నైవేద్యాల కార్యక్రమం ద్వారా నెల,నెల ఆర్థిక ప్రోత్సాహం అందించడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో కూడా పెద్దమ్మ తల్లి దేవాలయ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానన్నారు. ఈ



కార్యక్రమంలో పెద్దమ్మ గుడి దేవాలయ నూతన కమిటీ సభ్యులు తలారి రాజు, సత్యనారాయణ, ఉప్పరి కృష్ణ, దొంతి మహేష్, కొరివి సత్యనారాయణ సత్యనారాయణ, సందబోయిన వెంకటేష్, పిల్ల శంకర్, కొరివి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## భూకబ్జాలపై తీరు మార్చుకోని మారయ్య





- మారయ్య కబ్జా రాజకీయం, దొంగ పత్రాలు, దొంగ అనుమతులపై చర్యలు తీసుకోవాలి
- అధికారులకు ఫిర్యాదు చేసిన బిజెపి నేతలు

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 31 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వాలు మారిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో కబ్జాదారుల తీరు మారకపోవడం పై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అందులో భాగంగా నియోజకవర్గానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ చెందిన నేత మారయ్య భూ కబ్జాలపై తన తీరు మార్చుకోకపోగా దొంగ పత్రాలు చూపి బురిడీ కొట్టిస్తూ అనుమతులు తీసుకొని అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో చర్యలు తీసుకోవాలని కోరుతూ కుత్బుల్లాపూర్ తహసిల్దార్, గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్లకు ఆధారాలతో ఫిర్యాదు చేసినట్లు ఆకుల సతీష్, నల్ల జయశంకర్ గౌడ్లు ప్రకటనలో తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ ఆర్జీకే 32 బ్లాక్ పక్కన అనుమతులేకుండా నిర్మాణం చేపడుతూ మారయ్య తన దొంగ పత్రాల ద్వారా కబ్జా చర్యలను విస్తరించుకుంటున్నాడు. భూకబ్జాలపై గతంలో కూడా మారయ్యపై పలు కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం స్థానికులను బెదిరిస్తూ వారిని భయభ్రాంతులకు గురిచేస్తూ రౌడీయిజం ప్రదర్శిస్తున్నాడని బిజెపి నేతలు ఆకుల సతీష్ మల్లా జయశంకర్ గౌడ్లు అధికారులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

**కేయం నగర్ వద్ద అనుమతి, ఆర్‌జికె 32 బ్లాక్ వద్ద నిర్మాణం..**

దొంగ పత్రాలు ఉపయోగించి ప్రభుత్వ అధికారులను మోసం చేస్తున్న విషయంపై స్థానికులను విచారణ చేసి, ఫిర్యాదు నమోదు చేయాలని ఫిర్యాదులో కోరారు. కబ్జా చేసిన ఆ స్థలాన్ని ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

**వినతిపత్రంలో ప్రధానంగా పేర్కొన్న అంశాలు**

- ప్రభుత్వ, స్థానిక అధికారులను మోసం చేస్తూ పొందిన అనుమతులను తక్షణమే రద్దు చేయాలి.
- స్థానికులకు భద్రత కలిపించాలి..
- స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తున్న మారయ్యపై చర్యలు తీసుకోవాలి.
- స్థలాన్ని అధికారులు స్వాధీనం చేసుకొని ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు చేపట్టాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.

## నార్ల సురేష్ సేవాసమితి క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**అల్వాల్, డిసెంబర్ 31 (నినాదం న్యూస్):** మచ్చ బొల్లారం మార్కెట్లో నార్ల సురేష్ సేవా సమితి వారి ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్ను మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సురేష్ సేవాసమితి ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నాడని సురేష్ ను కొనియాడారు. బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు నార్ల సురేష్ మాట్లాడుతూ అరుంధతి హాస్పిటల్ లో ఉచితంగా సేవలు అందిస్తున్న ఎమ్మెల్యే గారికి సురేష్ సేవాసమితి వారు కృతజ్ఞతలు తెలిపారు మా ఈ యొక్క క్యాలెండర్ లో అరుంధతి ఆస్పటల్ ఫోన్ నెంబర్ ప్రచురించాము ఎవరికైనా అవసరమున్న వారు మమ్మల్ని సంప్రదించవచ్చు అని సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు శోభన్ బాబు, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, డప్పు రాజు, జావిద్, సాజిత్, శంకర్ రెడ్డి, శ్రీదేవి



,వర్ష, నరేందర్ రెడ్డి, లడ్డు, ప్రశాంత్ రెడ్డి, రేవంత్ రెడ్డి, సతీష్, అధిక సంఖ్యలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలపై ఎస్ఎఫ్ఐ అలుపెరుగని పోరాటం

- ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- చేవెళ్ల మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ జెండా ఎగురవేసిన జిల్లా కార్యదర్శి శంకర్

**చేవెళ్ల, డిసెంబర్31( నినాదం న్యూస్):** దేశంలోని విద్య సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూన్న ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి సంఘం విద్యార్థుల పోరాటాల వేగుచుక్కగా ఎస్ఎఫ్ఐ అభిమానించిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్ పేర్కొన్నారు. మంగళవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భవ దినోత్సవాన్ని పురస్కరించుకొని చేవెళ్ల పట్టణ కేంద్రంలోని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎస్ఎఫ్ఐ జెండా ఎగురవేసి,ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎస్ఐ జిల్లా కార్యదర్శి శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,1970 డిసెంబర్ 30వ కేరళ రాష్ట్రంలోని త్రివేండ్రం ప్రాంతంలో 'అధ్యయనం- పోరాటం' అను నినాదంతో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే లక్ష్యాలతో మొదటగా 11 మంది సభ్యులతో ఏర్పడి 55 సంవత్సరాలు గడుస్తుందనీ. అప్పటి నుండి విద్యార్థుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. ఈ పోరాటంలో చాలా మంది విద్యార్థి నాయకులని కోల్పోయినప్పటికీ, నిర్బంధాలు ఎదుర్కొంటూ, ప్రభుత్వాలు దాడులు చేస్తున్నప్పటికీ, నాయకుల మీద కేసులు పెడుతున్నప్పటికి , మతోన్మాద దాడులను తిప్పి కొడుతూ,శాస్త్రీయ విద్యావిధానం కోసం అనునిత్యం పోరాడుతూ ఎక్కడ కూడా వెనక్కి తగ్గకుండా నిత్యం విద్యార్థుల పక్షాన ఉంటూ అనేక రూపాల్లో భవిష్యత్తులో విద్యారంగం కోసం పోరాటం చేస్తామని ఉద్ఘాటించారు. మా దేహాలు ముక్కలైన కానీ, ఈ దేశాన్ని ముక్కలు కానివ్వం, అనే నినాదంతో , ముందుకు పోతుందని



తెలిపారు.విద్యార్థుల సమస్యలే లక్ష్యంగా ఎన్నో విజయాలు సాధిస్తూ సమరశీల పోరాటాలను కొనసాగిస్తూ ఈ భారత దేశంలో అతిపెద్ద విద్యార్థి సంఘంగా అవతరించిందన్నారు,నాటి నుండి నేటివరకు విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ ఈ భారత దేశంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ముందుకు సాగుతున్న ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ అని దేశంలో ఉన్నటువంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయి అన్నారు ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థలను ప్రోత్సహిస్తూ, ప్రభుత్వ విద్య రంగాన్ని దెబ్బతీసే కుట్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు అల్లి దేవేందర్ ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ అరుణ్ కుమార్ చేవెళ్ల మండల అధ్యక్షులు సమీర్ కార్యదర్శి చందు మొయినాబాద్ మండలం అధ్యక్షుడు చరణ్ గౌడ్ కార్యదర్శి తేజ ఎస్ ఎఫ్ ఐ నాయకులు పి. నవీన్, పి. శివ, సందీప్, సాయి చరణ్, సిద్దు, ప్రవీణ్,సంతోష్, సౌమ్య, శ్రావణి, మమత, అమూల్య, గాయత్రి, సంధ్య, లావణ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సచ్ఛతలో మొదటిస్థానంలో ఉంచేందుకు కృషి

**అల్వాల్, డిసెంబర్ 31 (నినాదం న్యూస్):** ఆల్వాల్ సర్కిల్‌లో డిప్యూటీ కమీషనర్ , ఏఎంహెచ్ఓ రజని సానిటేషన్ సూపర్వైజర్ ప్రభాకర్ ఆదేశాల మేరకు ఆల్వాల్ సర్కిల్‌ను నెంబర్ ఒన్ సర్కిల్‌గా మార్చడం కొరకు కమర్షియల్ ఏరియా లో మెయిన్ రోడ్డు అల్వాల్లో షాప్ టు షాప్ షాప్ ముందు రెండు డస్ట్ బిన్నులు పెట్టాలని స్పెషల్ డ్రైవ్ చేస్తామని జవాన్ చిత్తరి, ఎస్ఎఫ్ఏలు వెంకటేష్, వెంకట్రాంరెడ్డి విష్ణు, భాస్కర్, పెర్మళ్ళ స్వామి పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలి

- కార్పొరేటర్ రావుల శేషగిరి





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 31 (నినాదం న్యూస్):** ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం మంజూరు చేస్తున్న అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పూర్తి చేయాలని గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ బిజెపి నేత రావుల శేషగిరి అధికారులు, గుత్తేదారకు సూచించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ చంద్రగిరి నగర్ లో సిసి రోడ్ పనులను స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్ రెడ్డి, చందు ముదిరాజ్, రమేష్, గీత, యాదూల్ భాయ్, చాంద్ భాయ్, తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా కొడారి వెంకటేష్ పటేల్ జన్మదిన వేడుకలు

- వేడుకలకు హాజరైన కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 31 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొడారి వెంకటేష్ పటేల్ జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు ఆత్మీయులు అభిమానులు పార్టీ ముఖ్య నేతల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కులం హనుమంత రెడ్డి హాజరై కుడారి వెంకటేష్ పటేల్ కు షాలువాకప్పి, కేక్ కట్ చేయించి, మిఠాయిలు తినిపించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## విజయ్ భాస్కర్ రెడ్డి దంపతులకు సన్మానం



**మహేశ్వరం, డిసెంబర్ 31 (నినాదం న్యూస్):** మహేశ్వర మహాధ్యాన పిరమిడ్ ముగింపు ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. 11 రోజులపాటు జరిగిన ఈ ఉత్సవాలు సోమవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా పిరమిడ్ ట్రస్ట్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి దంపతులను లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఆసియాలోనే రెండు అతిపెద్ద పిరమిడ్ అయిన మహేశ్వర మహాధ్యాన పిరమిడ్ కడ్తాల్ కు వన్నెతెచ్చే విధంగా ఉందని ఆయన అన్నారు. ప్రపంచ ధ్యానులంతా కడ్తాల్ మండల కేంద్రానికి చేరుకొని 11 రోజులపాటు ధ్యానం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని తెలిపారు. 11 రోజులపాటు వచ్చినటువంటి ధ్యానంలోకి ఎలాంటి లోటుపాటి లేకుండా చూసుకొని విజయవంతంగా ముగించినందుకు ట్రస్ట్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డికి అభినందన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు హరిచంద్ నాయక్ శంకర్ డైరెక్టర్ సేవ్య నాయక్ నాయకులు జగన్ అంజి ప్రేమ్ రాజు భీమన్ శ్రీను గణేష్ శంకర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రణవ్ ఆధ్వర్యంలో
# కాంగ్రెస్ నేత జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, డిసెంబర్ 31 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఇల్లంతకుంట మండలాధ్యక్షుడు ఇంగిలే రామారావు జన్మదిన వేడుకలు హైదరాబాద్ లో ప్రణవ్ బాబు నివాసం లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ, తన పుట్టినరోజును పురస్కరించుకొని నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు ఆశీస్సులు తీసుకొని ఆయన సమక్షంలో కేక్ కట్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు నిండు మనసు తో నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆశీర్వదిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొడిషాల పరమేశ్వర్ ,గోలి కిరణ్,ఎడ్ల కిషన్ రెడ్డి మూడేత్తుల మలేష్,ఎండీ లాల్ ,ఎండీ సలీం హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ లో సర్దార్ రవీందర్ సింగ్ ప్రచారం



**కరీంనగర్, డిసెంబర్ 31(నినాదం న్యూస్ ):** నగరంలోని పలు ప్రయివేట్ విద్యాసంస్థలలో సర్దార్ రవీందర్ సింగ్ తన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరి గింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ప్రచారంలో మాజీ మేయర్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ ఈ ఉమ్మడి నాలుగు జిల్లాల పరిధిలో ఉన్నటువంటి పట్టభద్రులు నన్ను దీవించి గెలిపించాలని వారు కోరారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ కోసం వచ్చే నాయకుల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని వారు అన్నారు. ఎందుకంటే ఈరోజు కొందరు కేవలం తమ వ్యాపారాల కోసమే ముందుకు వచ్చి ఎన్నికలలో పోటీ ముందుకు వస్తున్నారు కానీ నేను మాత్రం విద్యార్థి దశనుండి పేద బడుగు బలహీన వర్గాల కోసం పనిచేస్తున్నాను కౌన్సిలర్గా, కార్పోరేటర్ గా, మేయర్ ఎప్పుడూ అవకాశం వచ్చిన ప్రజలకు దగ్గర ఉండి వారికి కావల్సిన మౌలిక వసతుల కల్పన కోసం పని చేశానని వారు అన్నారు. కరీంనగర్ ప్రజల కోసం రూపాయి పథకాలు రూపొందించడం జరిగిందని వారు అన్నారు. ఇప్పుడు నన్ను ఎమ్మెల్సీగా గెలిపిస్తే ఈ నాలుగు జిల్లాలో ఉన్న పట్టభద్రులకు కేవలం ఒక్క రూపాయికే హెల్త్ ఇన్సూరెన్స్ పథకం తీసుకువస్తాను అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యోగ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్న కృష్ణ, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, శాతవాహన యునివర్సిటీ జెఏసి చైర్మన్ చైతన్య తదితరులు ఉన్నారు.

## అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో
# ఘనంగా ముందస్తు నూతన సంవత్సర వేడుకలు



**కరీంనగర్, డిసెంబర్ 31(నినాదం న్యూస్ ):** సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు ఒత్తిడి నుండి ఉపశమనం కలగడమే కాకుం డా రోజు వారి కార్యక్రమాలను చేపట్టడానికి ఉత్సాహం కల్గిస్తు తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక కరీంనగర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలలో, భగత్ నగర్ లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో, వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ లో అల్ఫోర్స్ టైనీటాట్స్ లో, అల్ఫోర్స్ గర్ల్స్ ఇ- టెక్నో స్కూల్లో , కిసాన్ నగర్ లోని అల్ఫోర్స్ పాఠశాలలో జూనియర్ కళాశాలలో, అట్టహాసంగా నిర్వహించి నటువంటి ముందస్తు నూతన సంవత్సర వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి సరస్వతి మాత విగ్రహానికి పూజ కార్యక్రమాలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసి చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2024 సంవత్సరంలో అల్ఫోర్స్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని విద్యార్థులు చాలా చక్కటి ఫలితాలతో పాటు భారతదేశంలోని ప్రఖ్యాతిగాంచిన విద్యా సంస్థల్లో సీట్లు సాధించడం చాలా హర్షించదగ్గ విషయమని తెలుపుతూ ప్రతి విద్యార్థి లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటి ఆశయ సాధనకై కృషిచేసి తల్లిదండ్రులను తృప్తి పరచాలని తెలియజేస్తూ ప్రతి విద్యార్థి కూడా తప్పనిసరిగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం కాకుండా వాటిలో పాల్గొనేందుకు ఆసక్తి కనబరిచి విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. 2025 సంవత్సరంలో ప్రతి ఒక్కరూ విజయాన్ని సాధించాలని కుటుంబానికి ఖ్యాతి తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, తల్లితండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన
# ఏఆర్ ఎస్సై మిర్జా హాసన్ అలీ బేగ్
### -ఘనంగా సన్మానించి, వీడ్కోలు
### పలికిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి



**కరీంనగర్, డిసెంబర్ 31(నినాదం న్యూస్ ):** కరీంనగర్ కమీషనరేట్ మోటార్ ట్రాన్స్పోర్ట్ విభాగంలో డ్రైవర్ గా పనిచేస్తూ పదవీకాలం ముగిసిన మిర్జా హాసన్ అలీ బేగ్ దాదాపు 42 సంవత్సరాల సుదీర్ఘ కాలం పాటు పోలీసు శాఖకు సేవలం దించి మంగళవారం పదవి విరమణ పొందారు. పదవి విరమణ పొందుతున్న ఏ.ఆర్.ఎస్సై మిర్జా హాసన్ అలీ బేగ్ కి పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి పూలమాలవేసి శాలువాతో సత్కరించారు. వారికి జ్ఞాపిక అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ.లక్ష్మీనారాయణతో పాటుగా రిజర్వు ఇన్స్పెక్టర్లు శ్రీధర్ రెడ్డి (సంక్షేమం), కుమారస్వామి(ఎం టి.ఓ.), ఉమ్మడి జిల్లా పోలీసు అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడాల సురేందర్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# విస్తృతంగా వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు



**వెల్గటూర్,డిసెంబర్31 (నినాదం న్యూస్):** మండలంలో న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా ఎస్సై ఉమాసాగర్ ఆద్వర్యంలో పోలీస్ సిబ్బంది విస్తృతంగా వాహన తనిఖీలు,డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించారు. మండలంలో ఎలాంటి అవాంచనీయ సంఘ టనలు జరగకుండా,శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఎస్సై ఉమా సాగర్ పటిష్ట చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం అంబేద్కర్ కూడలి వద్ద తన సిబ్బందితో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు,మండలంలో విస్తృతంగా పెట్రోలింగ్ నిర్వహించారు. నూతన సంవత్సర వేడుకలను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. తనిఖీల్లో భాగంగా నిబంధనలు పాటించని పలువురిపై కేసులు నమోదు చేశారు. తనిఖీల్లో పోలీస్ సిబ్బంది ఏ ఎస్సై శ్రీనివాస్,సిబ్బంది బహదూర్ షా,నగనాథం,శ్రీనివాస్, రెహమాన్,మహేందర్,ఆదిల్,హోంగార్డు రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని కాపాడండి

- బఫర్ జోన్ లో ఉన్న భూమికి అనుమతులు ఇవ్వద్దు
- మీడియా సమావేశంలో కౌన్సిలర్ పొన్నగంటి శ్రీలత మల్లయ్య
- నిబంధనల మేరకే అనుమతులు ఇస్తాం
- జమ్మికుంట తహసిల్దార్ జి రమేష్ బాబు





**జమ్మికుంట, డిసెంబర్ 31 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలోని నాయిని చెరువు బఫర్ జోన్ లో ఉన్న సర్వే నెంబర్ 808/బి/ఈ/1 గల స్థలంలో ప్రభుత్వ భూమి ఆరు గుంటలు ఉన్నదని ఈ భూమిని కొంతమంది ప్రజాప్రతినిధులు కబ్జా చేసి యదేచ్ఛగా ప్లాట్లుగా విభజించి అమ్ముకుంటున్నారని మున్సిపల్ కౌన్సిలర్ పొనగంటి శ్రీలత మల్లయ్య ఆరోపించారు. మంగళవారం వారు మీడియాతో మాట్లాడుతూ, సర్వే నెంబర్ 808/బి/ఈ/1 లో ఒక ఎకరం రెండు గంటల పట్టా భూమిని జడల భాస్కరరావు అనే వ్యక్తి నుండి కొంతమంది కొనుగోలు చేశారని కానీ ఒక ఎకరం రెండు గుంటల భూమి కొనుగోలు చేసి అందులో ఆరు గుంటల ప్రభుత్వ భూమిని కలుపుకొని ఒక ఎకరం ఎనిమిది గుంటల కు కాంపౌండ్ వాల్ నిర్మించారని వారు తెలిపారు. ఈ స్థల యజమాని జడల భాస్కరరావు వద్ద నుండి కొంత మంది ప్రజాప్రతినిధులు కొనుగోలు చేసి బఫర్ జోన్ లో ఉన్న మరొక ఆరు గంటల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకొని ఒక ఎకరం ఎనిమిది గంటల స్థలంలో కాంపౌండ్ వాల్ నిర్మించి యదేచ్ఛగా విక్రయిస్తున్నారని కౌన్సిలర్ శ్రీలత మల్లయ్య తెలిపారు. నిరుపేదలకు నివసించడానికి 60 గజాల స్థలం కావాలంటే అనుమతుల కోసం ఆఫీసుల చుట్టూ తిప్పుకునే అధికారులు సుమారు 6 గుంటల ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది ప్రజాప్రతినిధులు ఆక్రమించి విక్రయిస్తుంటే మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమని వారు తెలిపారు. కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని కొంతమంది ప్రజాప్రతినిధులు కుమ్మక్కై కబ్జా చేసి అమ్ముకుంటున్నారని దీనిపై చర్యలు తీసుకోవాలని సోమవారం రోజు కరీంనగర్ కలెక్టర్ ను ప్రజావాణిలో కలిసి ఫిర్యాదు చేశామని వారు తెలిపారు. అంతేకాకుండా ఈ స్థలాన్ని కాపాడాలని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ కు తహసిల్దార్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని వారు అన్నారు. ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి ప్లాట్లుగా విభజించి అమ్ముకుంటున్న నాయకుల పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ స్థలాన్ని కాపాడి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని వారు అధికారులను కోరారు. ప్రభుత్వ స్థలాన్ని కాపాడే విషయంలో ఎంత దూరమైన వెళ్తామని ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం బఫర్ జోన్ లో ఉన్న స్థలాలను గుర్తించి కూల్చివేస్తుంటే జమ్మికుంటలో మాత్రం కొంతమంది ప్రజాప్రతినిధులు అంతా మా ఇష్టం అన్న చందంగా కబ్జాలు చేస్తూ కోట్లకు పడగలెత్తుతున్నారని వారు ఆరోపించారు. బఫర్ జోన్ లో ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడాలని అధికారులకు ఫిర్యాదు చేసామని వారు స్పందించకపోతే సీఎం కార్యాలయం వరకు ఈ సమస్యను తీసుకొని వెళ్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మోత్కులగూడెం గ్రామానికి చెందిన పలువురు దళితులు గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

నిబంధనల మేరకే అనుమతులు ఇస్తాం.
ఎమ్మార్వో జి రమేష్ బాబు.

జమ్మికుంట పట్టణ పరిధిలోని నాయిని చెరువు సమీపాన గల సర్వే నెంబర్ 808 లో సుమారు 6 గంటల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య శ్రీలత మా దృష్టికి తీసుకువచ్చారని దానిపై సర్వే నిర్వహించి నిబంధనల మేరకే చర్యలు తీసుకుంటామని అలాగే అనుమతులు ఇస్తామని వారు తెలిపారు. ప్రభుత్వ స్థలాన్ని ఎవరు కబ్జా చేసిన సహించేది లేదని ఆయన అన్నారు.

# విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి





- కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకోవాలి.
- సైకాలజిస్ట్, మోటివేటర్ అడిగా శ్రీనివాస్.
- మిలీనియం హై స్కూల్ విద్యార్థులకు మోటివేషనల్ తరగతులు

**జమ్మికుంట, డిసెంబర్ 31 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని న్యూ మిలీనియం హైస్కూల్ లో మంగళవారం 6 వ తరగతి నుండి 10 వ తరగతి విద్యార్థులకు ప్రముఖ సైకాలజిస్ట్ మోటివేటర్ అడిగా శ్రీనివాస్ చే మోటివేషన్ తరగతులు నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు ఎలా చదవాలి, చదివిన వాటిని ఎలా గుర్తుంచుకోవాలి, ఎగ్జామ్స్ కు ఎలా ప్రిపేర్ కావాలి వాటికి ఎలాంటి ప్రణాళికలు చేసుకోవాలి అనే వాటిని తెలియజేశారు. ప్రతి విద్యార్థి ఏకాగ్రత , పట్టుదల, ఆత్మస్థైర్యం తో చదవాలని చెప్పారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే అనుకున్న రిజల్ట్ వస్తుందని అంతేకాకుండా తల్లిదండ్రుల పట్ల, గురువుల పట్ల సమాజంలో మంచి ఉన్నత విలువలు కలిగి ఉండాలని తెలియజేశారు. ప్రస్తుతం యువత మొబైల్స్ ఎక్కువగా వాడడం వలన కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. పదవ తరగతి విద్యార్థులకు భవిష్యత్తుకు సంబంధించిన విషయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ముసిపట్ల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ మా పాఠశాలలో చదువుతోపాటు విద్యార్థులకు ప్రతి సంవత్సరం మోటివేషన్ తరగతులు నిర్వహిస్తాము. దీనివలన విద్యార్థులలో చదువుల పట్ల ఉండే భయాలు, అపోహలు తొలగిపోతాయని అంతేకాకుండా విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చి చదువుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ముసిపట్ల తిరుపతి రెడ్డి, సైకాలజిస్ట్ అండ్ మోటి వేటర్ అడిగ శ్రీనివాస్ , హై స్కూల్ ప్రిన్సిపాల్ పి విశ్వనాథరెడ్డి, ప్లే స్కూల్ ప్రిన్సిపల్ వరుణ్ రెడ్డి, ఇన్చార్జ్ ఎం తిరుపతి రెడ్డి, కోమల్ రెడ్డి, రమేష్,రాజు ,మానస, కొండల్ రావు ఇతర ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక సర్వే పారదర్శకంగా చేస్తున్నారా?

- పేదల సొంతింటి కల నిజమయ్యేనా
- అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలి
- బిజెపి మహిళా మోర్చా జిల్లా అధికార ప్రతినిధి రామారెడ్డి



**జమ్మికుంట, డిసెంబర్ 31 (నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇస్తానన్న ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పారదర్శకంగా నిర్వహించి అర్హులైన లబ్ధిదారులకు నివేషణ స్థలాలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందించాలని బిజెపి మహిళా మోర్చా అధికార ప్రతినిధి కంకణాల రమారెడ్డి ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కొరకు జరుగుతున్న సర్వే పారదర్శకంగా చేస్తున్నారా లేదా మీరు చేసే సర్వే ఫామ్ లో 1)స్వంత ఇల్లు నా అద్దె ఇల్లు నా? 2) స్వంత స్థలం ఏమైనా ఉందా లేదా అని అడుగుతున్నారు మరి 2 లేని వాళ్ళ పరిస్థితి ఏంటి? ఒకవేళ స్వంత స్థలం ఉంటే అది ఎంత ఉండాలి అనే నిబంధన ఉన్నదా? ఇప్పుడు చేస్తున్న సర్వే లో స్వంత స్థలం ఉన్నవాళ్ళకి ప్రాధాన్యత అంటున్నారు .ఒక వ్యక్తి కి టౌన్ లో 200 గజాల ఉన్నది అనుకోండి దాని విలువ ఇప్పుడున్న మార్కెట్ వాల్యూ ప్రకారం జమ్మికుంట లో 10 వేలకు గజం కి ఎక్కడ కూడా తక్కువ ధరలేదు కాబట్టి ఇంత స్థలం ఉన్నవాళ్ళకి మాత్రమే మొదటి ప్రాధాన్యత అని ఏమైనా నిబంధన ఉన్నదా లేదా? ఎంత స్థలం ఉన్న ఎంపిక చేస్తారా? అలా చేస్తే నిజమైన నిరుపేదలకు అన్యాయం చేసినట్లే అని ఆమె అన్నారు. స్వంత ఇల్లు కాని స్థలం కానీ లేని వారికి ఇదే సర్వే ఆధారంగా డబుల్ బెడ్ రూం ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వానికి, అధికారుల కు కంకణాల రమారెడ్డి సూచించారు. అర్హులైన పేదవారికి అన్యాయం జరిగితే సహించేది లేదని సర్వే పారదర్శకంగా చేసి అర్హులైన లబ్ధిదారులను గుర్తించి రాజకీయాలకు అతీతంగా వారికి నివేషణ స్థలాలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మున్సిపల్ పాలకవర్గ అత్యవసర సమావేశం






**జమ్మికుంట, డిసెంబర్ 31 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు కమిషనర్ ఎండి ఆయాజ్ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి కౌన్సిలర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 19 అంశాలపై చర్చించి పలు అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు. పురపాలక సంఘం కార్యాలయానికి గేటు నిర్మాణం, డి ఆర్ సి సి సెంటర్ లో లైటింగ్, సీసీ కెమెరా, బోర్వెల్ మోటార్స్, పబ్లిక్ టాయిలెట్స్ మరమ్మత్తులు పార్కులు ఆబాది జమ్మికుంట బస్టాండ్ వద్ద పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం మొదలగు అభివృద్ధి పనులపై ఏకగ్రీవ ఆమోదం తెలిపినట్లు వారు తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో సమావేశం అనంతరం దివంగత నేత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం దేశ ఆర్థిక వ్యవస్థను మార్చిన గొప్ప నాయకుడు మన్మోహన్ సింగ్ అని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి మేనేజర్ రాజిరెడ్డి కార్యాలయ సిబ్బంది పలువురు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.


# దొంతం బుచ్చమ్మ మృతి చాలా బాధాకరం

**చింతపల్లి, డిసెంబర్ 31(నినాదం న్యూస్):** మండలంలోని మాల్ వ్యవసాయ కమిటీ మాజీ ఛైర్మన్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దొంతం సంజీవ రెడ్డి మాతృమూర్తి దొంతం బుచ్చమ్మ మృతి చాలా బాధాకరమని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. వింజమూరు గ్రామంలో ఆమె మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె అంతిమయాత్రలో పాల్గొని నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దేవేందర్ నాయక్, నల్ల రఘుమారెడ్డి, హరిలాల్ నాయక్, ఎరుకల వెంకటయ్య గౌడ్,మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, డి శ్రీనివాస్ యాదవ్, ఎస్ శత్రుఘ్న రాజు, ముచ్చర్ల యాదగిరి, గోవింద రవి, గుణమోని కొండల్ యాదవ్ పాల్గొన్నారు.


## రైతుల గురించి ఆలోచించే
# ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్
### -ఎల్ ఎండి నుండి కాకతీయ కెనాల్ ద్వారా నీటి విడుదల
### -సంతొతోషం వ్యక్తం చేసిన నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్
### -నియోజక వర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రణవ్



**జమ్మికుంట, డిసెంబర్ 31 (నినాదం న్యూస్):** యాసంగి సీజన్ సంబంధించి రైతులకు కాకతీయ కెనాల్ ద్వారా మంగళవారం నుండి విడుదల చేశామని దీన్ని రైతులందరూ ఉపయోగించుకోవాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబంధించి లోయర్ మానేరు జలాశయం నుండి కాకతీయ కెనాల్ ద్వారా ఆయకట్టు సాగుకు నీటి విడుదలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం రెగ్యులేటర్ గేటు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. గతంలో చెప్పినట్టుగా రైతులను ఆదుకునే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని తెలిపారు. సన్నాలకు బోనస్ తో రైతుల్లో సంతోషం నింపామని సంక్రాంతి నుండి రైతు భరోసా నిధులు విడుదలకు సన్నహాకలు పూర్తి చేశామని తెలిపారు. ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో విరసిల్లాలని,నాపై ఉంచిన నమ్మకాన్ని మరింత బాధ్యతయుతంగా ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు.



## ప్రభుత్వ పాఠశాలలో
# ప్రైవేట్ పనులు...?



**కోదాడ, డిసెంబర్ 31(నినాదం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలో ఎంచక్కా ప్రైవేట్ పనులను చేసుకుంటున్నా అడిగే వారు ఎవరూ లేరని పట్టణంలోని ఆజాద్ నగర్ లోని మండల పరిషత్ పాఠశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు. పట్టణంలో ఓ బిల్డింగ్ నిర్మాణంలో భాగంగా సువ్వలను వెల్డింగ్ తో కట్ చేసేందుకు పాఠశాల ఆవరణను వినియోగిస్తున్నారు. భారీ పొడవు సువ్వలు కావడం వెల్డింగ్ మిషన్ వాడుతూ ఉండడంతో నిప్పురవ్వలు వస్తాయి కదా మరి ఇది అధికారులు పట్టించుకోరా అంటూ తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా వెల్డింగ్ మిషన్ ఉపయోగించేటప్పుడు భారీగానే శబ్దం వస్తుండడంతో పాఠశాల విద్యార్థులకు డిస్టబెన్స్ అవుతుందని ఆరోపిస్తున్నారు. ఈ పాఠశాలలో ఒకటి నుంచి ఐదవ తరగతి వరకు, ఉర్దూ స్కూల్, ఎంఆర్సి కార్యాలయం సైతం ఉందని తెలిపారు. తక్షణమే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

# అనుభూతుల నేస్తం 'డైరీ'..




కాలం చెక్కిలిపై చెరగని సంతకమే డైరీ.. ఒడి దుడుకుల జీవిత ప్రయాణాన్ని అక్షరబద్ధం చేసే యాది. జీవితంలో కష్టాలు, కన్నీళ్లు ఉంటాయి... మధురానుభూతులు ఉంటాయి. సమస్యలు అట్టే కాలం ఉండదు.. కష్టాల్లో ఉన్నప్పుడు మనకేమి పాలుపోదు. కాళ్ళు, చేతులు ఆడవు. కాలం చాలా శక్తివంతమైందే కాదు విలువైంది కూడా. అది ఎవరి కోసమూ ఆగదు. పోయిన ఆ కాలం తిరిగి రాదు. కాలం ముందు పేద, ధనిక అన్నతారతమ్యాలు ఉండవు. కాలం గడిచే కొద్దీ మధుర క్షణాలు, చేదు గుర్తులే మిగులుతాయి. నిత్యం ఉరుకులు, పరుగుల జీవితంలో ఎన్నో జ్ఞాపకాలు, సంఘటనలు గుర్తు పెట్టుకోవడం అంత సులువు కాదు. కాలగర్భంలో కలిసిపోయే మధుర క్షణాలు, చేదు గుర్తులను కాపాడే భాండాగారమే డైరీ..

- **జ్ఞాపకాలను యాది చేసే చెరగని గుర్తు**
- **ఆధునిక యుగంలోనూ డైరీకి ప్రాధాన్యత**
- **జీవితంలో జరిగే సంఘటనల గుర్తుల బండాగారం**
- **న్యూ ఇయర్ నుంచి రాయడం అలవాటు చేసుకోండి**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** అప్పుడు మన డైరీలో నిక్షిప్తం చేస్తాం. అటు తరువాత కొద్ది కాలానికి తిరిగి చూస్తే ఆ సమస్య అప్పటికే పరిష్కారమై ఉంటుంది. ఆ రోజు మన ఆవేదన ఎంత అర్థంలేనిదో ఆ తరువాత బోధపడుతుంది. ఇది వింత అనుభవనే చెప్పచ్చు. అందుకే డైరీ మన ప్రియ నేస్తం. సాంకేతిక పరిజ్ఞానంపెరిగి స్మార్ట్‌ఫోన్లు, కంప్యూటర్లు ఉపయోగిస్తున్నప్పటికీ డైరీకున్న ప్రత్యేకత మాత్రం మారలేదు. ఇప్పటికీ ప్రతి ఆఫీసర్ చేతిలో డైరీ ఉంటుంది. ఇప్పటి వరకు డైరీ రాయటం మీకు అలవాటు లేకపోతే న్యూ ఇయర్ నుంచి రాయటం అలవాటు చేసుకోండి.

**డైరీ అంటే అనుభవాల గని.**

ఒక కాగితంతో తప్ప అన్ని విషయాలను అందరితో పంచుకోలేం. అలాంటి ఎన్నెన్నో అనుభవాల గని.. అక్షరాల నిధి డైరీ.. కరిగిపోయిన జీవితాన్ని కళ్ళ ముందు ఉంచుతుంది. అందులోని సన్నివేశాలు మనల్ని మనకి కొత్తగా కొత్తగా పరిచయం చేస్తుంటుంది. వ్యక్తిగత బలహీనతల నుంచి బయటపడేందుకు, వ్యసనాలను మానేసేందుకు, ఆత్మ పరిశీలనలకు, ఆర్థిక లావాదేవీల నిర్వహణకు, చేసిన పనుల్లోని లోపాల సవరణకు అవకాశం కల్పించేది డైరీ. అంతెందుకు చరిత్ర సృష్టించిన



మహానీయుల జీవితానుభవాలను సమాజానికి పరిచయం చేసింది కూడా డైరీలే. ఇప్పటికీ వీటి ప్రాశస్త్యం తెలిసిన వారందరూ డైరీలు వాడుతున్నారు.

**అనుభూతుల పొదరిల్లు.. దిన చర్యలకు నిజస్వరూపం..**

డైరీలు దినచర్యలను నిజ స్వరూపం. నేటి ఆధునిక యుగంలోనూ డైరీ ప్రాధాన్యత ఉంది. మనిషి దైనందిన జీవితంలో వివిధ సందర్భాలకు అనుగుణంగా ఎన్నో అనుభూతులు పొందుతారు. వాటిని మాటల్లో చెప్పలేని పరిస్థితిలో డైరీలో రాసి దాన్ని అనుభవాన్ని ఓ మంచి అనుభూతితో ముడి పెట్టుకుని మధుర జ్ఞాపకంగా స్థిరపరచుకుంటారు. కంప్యూటర్ పరిజ్ఞానం లేనివారు, రచనా వాతుర్యం ఉండి రాయడం అలవడిన వారు ఇప్పటికీ డైరీలు వాడుతూ అనుభూతుల పొదరిల్లుగా మార్చుకుంటున్నారు. చిన్నారులకు రోజువారి డైరీలు, హెూంవర్క్ వంటి అంశాలతో పాటు వారిని ఆకట్టుకునే విధంగా స్పోర్ట్స్ , వివిధ గాథలను వివరించే ఆర్ట్?కవర్?, క్రాఫ్ట్ వంటి మంచి డైరీలకు ప్రాధాన్యత ఉంది.

**డైరీలో విలువైన సమాచారం..**

డైరీ రాసుకోవడానికి కాదు అందులో విలువైన సమాచారం కూడా పొందుపరుస్తారు. తాళపత్ర గ్రంథాలను పోలిన విధంగా ఆధ్యాత్మికత మదిలో మెదిలే విధంగా ఈ రోజు తిథి, నక్షత్రం, ముహూర్తం తదితర సమాచారంతో పాటు పుణ్యక్షేత్రాల వివరాలు రూపొందించిన డైరీలకు మంచి పేరుంది. ముఖ్యమైన దేశాలు, ప్రాంతాలు, మహానగరాల ఎస్టీడీ, ఐఎస్?డీ కోడ్?లు ఆయా ప్రాంతాల మధ్య దూరానికి సంబంధించిన వివరాలుంటాయి. ఆయా దేశాల భౌగోళిక స్వరూపం, దేశాల్లోని కాలం, ఆర్థిక, వాణిజ్య సంబంధాల భీమా పాలసీ వివరాలు కూడా పొందుపరుస్తారు. ప్రతి పేజీలో జీవితంలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించే మహనీయుల సూక్తులు కూడా ఉంటాయి. అందుకే ప్రణాళికాబద్ధమైన ప్రగతిశీల జీవితం కోసం డైరీని ఉపయోగించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. డైరీ ఉపయోగించే వ్యక్తి స్థితిని బట్టి పాకెట్ నుంచి ఎగ్జిక్యూటివ్ డైరీ వరకు వివిధ స్థాయిల్లో డైరీలు అందుబాటులో ఉంటాయి.

**కాలానికనుగుణంగా మార్పులు...**

కాలం మారుతున్న కొద్ది మార్పు రావడం సహజమనే చెప్పచ్చు. డైరీల విషయంలోనే కొంత అదే జరుగుతోంది. గతంలో పుస్తక రూపంలో ఉండే డైరీల్లో మంచి చెడు విషయాలను రాసుకునేవారం. కానీ సాంకేతికత వృద్ధి చెందిన క్రమంలో ఆ డైరీలను రాయడం అలవాటుగా ఉన్న వారు స్మార్ట్‌ఫోన్‌లలో, కంప్యూటర్‌లలో నిక్షిప్తం చేసుకుంటున్నారు. ఉరుకులు పరుగులతో జీవనం సాగిస్తున్న తరుణంలో డైరీల నిర్వహణ కొంత బద్ధకంగా మారిందనే చెప్పచ్చు. సమయం సరిపోక సాంకేతికను వినియోగించుకుంటున్నారు. ఇక మరికొంత మంది మాత్రం డైరీలను ఇప్పటికీ వినియోగిస్తూ తీపి అనుభవాలు, చేదు సంఘటనలను రాసుకుంటూ తమలో మార్పు లేదని నిరూపిస్తున్నారు.

**స్టూడెంట్‌లకు చాలా ఉపయోగం..**

**– ఆలోత్ భోజ్యా నాయక్, టీచర్, పీఎస్ దేవరాంపల్లి, జయశంకర్ భూపాలపల్లి**



డైరీ అంటే దినచర్య. స్కూల్‌లో స్టూడెంట్లకు డైలీ వివరాలు రాసుకునే నోట్‌బుక్. స్టూడెంట్లు డైలీ దీన్ని రాయటం వల్ల స్కూల్‌లో జరిగే రోజువారీ సిలబస్ పై అవగాహన పెరగడంతో పాటు ఆ రోజు చేయల్సిన హెూంవర్క్, చదవాల్సిన సిలబస్ గుర్తు చేస్తుంది. దీంతో ఉన్నత లక్ష్యాల వైపు సద్గుణాలు అలవర్చుకునే దిక్సూచిలా ఉపయోగపడుతుంది. అంతే కాకుండా స్టూడెంట్లకు డైలీ సిలబస్ వివరాలను మేము రాసుకునేందుకు ఉపయోగపడుతుంది.

**డైరీ మంచి అలవాటు..**

**శ్రీనివాస రావు, ఎంపీడీఓ, మహాముత్తారం, జయశంకర్ భూపాలపల్లి**



డైలీ డైరీ రాసుకోవడం చాలా మంచి అలవాటు. డైరీలో రాసుకున్న విషయాలు అవసరమైనప్పుడు చూసుకోవచ్చు. అలాగే మనం భవిష్యత్తులో చేపట్టే కార్యక్రమాలు, అటెండ్ అయ్యే ఈ మీటింగ్స్ ఫంక్షన్స్ లాంటివి కూడా గుర్తు పెట్టుకోవడానికి మంచి అవకాశం కూడ. చాలా రోజుల తర్వాత మనం డైరీ చూసుకున్నట్లయితే ఆ అనుభూతి, ఆనంద క్షణాలు వేరే ఉంటుంది.

## అవని

# రోజుకో చిన్నముక్క చాలు..

- **అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు మీ సొంతం..!**



బెల్లం ముక్కను నల్ల నువ్వులతో కలిపి తీసుకుంటే ఆస్తమా నుంచి ఉపశమనం లభిస్తుంది. చెవి నొప్పితో బాధపడేవారు బెల్లం తినడం అలవాటు చేసుకోండి. నెయ్యితో కలిపి బెల్లం తింటే చెవి నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. బెల్లం రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల మెదడు పనితీరు చురుగ్గా మారుతుంది. బెల్లం తీసుకుంటే జ్ఞాపకశక్తి కూడాపెరుగుతుంది. బెల్లం తీపిగా ఉండటమే కాదు..ప్రతిరోజు తగిన మోతాదులో తీసుకుంటే అనేక ప్రయోజనాలు అందించే దివ్యౌషధంగా పనిచేస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. బెల్లంలోని పోషకాలు కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు తగ్గించడంలో సహాయపడుతుంది. అందుకే భోజనం తర్వాత బెల్లం ముక్క తినడం మంచిది. పాలలో బెల్లం వేసుకుని తాగినా ఫలితం ఉంటుంది. బెల్లంలోని ఐరన్ రక్తాన్ని శుద్ధి చేయడంలో సహాయపడుతుంది. తద్వారా రక్తంలో మలినాలు తొలగిపోయి ఇన్ఫెక్షన్లు రాకుండా ఉంటాయి. రక్తహీనత కూడా తగ్గుతుంది. తరచూ అలసటతో బాధపడేవారు బెల్లం ముక్క తినడం మంచిది. రోజంతా ఉల్లాసంగా ఉంటారు. పని ఉత్పాదకత పెరగాలంటే ఉదయం బెల్లం తినడం మంచిది. బెల్లానికి శరీరానికి వెచ్చదనం అందించే గుణం ఉంటుంది. తద్వారా చలికాలంలో జలుబు, దగ్గు వంటి సమస్యలు నివారించడంలో బెల్లం సహాయపడుతుంది. మోకాళ్ల నొప్పుల నుంచి ఉపశమనం కల్పించడంలో బెల్లం సహాయపడుతుంది. బెల్లం ముక్కతో అల్లం కలిపి తీసుకుంటే నొప్పులు తగ్గుతాయని చెబుతారు. బెల్లంలోని పోషకాలు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. చర్మానికి కొత్త నిగారింపు ఇస్తాయి. స్కిన్ గ్లో పెంచుతాయి. స్కి టోన్ మెరుగుపరుస్తాయి. మొటిమలు కూడా తగ్గుతాయి. ఆస్తమా వంటి శ్వాస సంబంధ సమస్యలతో బాధపడేవారు బెల్లం తినడం మంచిది. బెల్లం ముక్కను నల్ల నువ్వులతో కలిపి తీసుకుంటే ఆస్తమా నుంచి ఉపశమనం లభిస్తుంది. చెవి నొప్పితో బాధపడేవారు బెల్లం తినడం అలవాటు చేసుకోండి. నెయ్యితో కలిపి బెల్లం తింటే చెవి నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. బెల్లం రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల మెదడు పనితీరు చురుగ్గా మారుతుంది. బెల్లం తీసుకుంటే జ్ఞాపకశక్తి కూడాపెరుగుతుంది.

## నినాదం మార్కెట్ NINADAM MARKET

# తగ్గేదేలే అంటున్న ఐపీవో మార్కెట్.. ఈ ఏడాది 11.2 బిలియన్ల డాలర్ల సేకరణ.!



స్టాక్ మార్కెట్ లో ఐపీవోలు ఈ ఏడాది రికార్డులను నెలకొల్పాయి. అనేక కంపెనీలో లిస్టింగ్ అవ్వడంతో పాటు ఇన్వెస్టర్లకు అధిక లాభాలను తీసుకువచ్చాయి. మన దేశంలో స్టాక్ మార్కెట్ లో పెట్టుబడులు క్రమంగా పెరుగుతున్నాయి. దీర్ఘకాలంలో అత్యధిక లాభాలను తీసుకువచ్చే స్టాక్ లలో పెట్టుబడులు పెట్టడానికి చాలా మంది ఆసక్తి చూపుతున్నారు. ఈ ఏడాది వివిధ కంపెనీలు ఐపీవో రావడంతో మార్కెట్ 11.2 బిలియన్ల డాలర్లకు చేరుకుంది. గతేడాది జరిగిన మార్కెట్ ను దాటి రికార్డుల దిశగా పరుగులు తీసింది. తగ్గేదేలే అంటున్న ఐపీవో మార్కెట్.. ఈ ఏడాది 11.2 బిలియన్ల డాలర్ల సేకరణ.! ఒక కంపెనీ తన షేర్లను ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో) విధానంలో ప్రజలకు విక్రయిస్తుంది. దీని కోసం స్టాక్ మార్కెట్ కు వస్తుంది. ఇలా చేయడానికి సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు (సెబి) అనుమతి అవసరం. ఉత్పత్తిని పెంచుకోవడం, నష్టాలను పూడ్చుకోవడం, వ్యాపారాన్ని విస్తరించడం కోసం అవసరమన మూలధనాన్ని ఐపీవో ద్వారా సేకరించుకుంటున్నాయి. ఇలా ఈ ఏడాది వివిధ కంపెనీల ద్వారా ఐపీవో మార్కెట్ 11.2 మిలియన్ డాలర్లకు చేరుకుంది. 2023లో ఇది కేవలం 5.5 బిలియన్ డాలర్లగా ఉంది. రిటైల్ భాగస్వామ్యం పెరగడం, దేశీయ ప్రవాహాల కారణంగా ఇది సాధ్యమైంది. స్టాక్ మార్కెట్ పై ప్రజలకు పెరుగుతున్న అవగాహనకు కూడా ఇది నిదర్శనంగా నిలిచింది. వచ్చే ఏడాది మరింత స్థిరంగా మార్కెట్ పరుగులు తీస్తుందనడానికి నిదర్శనంగా నిలిచింది. ఈ ఏడాది అనేక ప్రముఖ కంపెనీలు ఐపీవోకు రావడం మార్కెట్ విపరీతంగా పెరగడానికి ప్రధాన కారణం. వాటిలో హ్యుందాయ్ మోటార్స్ రికార్డు నెలకొల్పింది. అత్యధికంగా ఇన్వెస్టర్ల నుంచి రూ.27,870 కోట్లు (3.3 బిలియన్ డాలర్లు) సమీకరించింది. ప్రముఖ ఫుడ్ డెలివరీ, క్విక్ కామర్స్ కంపెనీ స్విగ్గీ కూడా రూ.11,327 కోట్ల (1.3 బిలియన్ డాలర్లు) విలువైన షేర్లతో తన ప్రైమరీ ఆఫర్ ను విడుదల చేసింది. ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ (ఎన్టీపీసీ) మూడో అతి పెద్ద ఐపీవోగా నిలిచింది. ఈ కంపెనీ రూ.10 వేల కోట్ల (1.2 బిలియన్ డాలర్లు)ను సమకూర్చుకుంది. తర్వాత స్థానంలో బజాజ్ ఫైనాన్స్ నిలిచింది. ఈ కంపెనీ రూ.6560 కోట్ల (0.8 బిలియన్ డాలర్లను) సేకరించింది. ఇతర ఆసియా పసిఫిక్ (ఏపీఏసీ ) దేశాలలో కూడా ఐపీవో మార్కెట్ గణనీయంగా పెరిగింది. దీనిలో జపాన్ 275.1 శాతం పెరుగుదలను నమోదు చేసింది. ఈ ఏడాది 69 ఐపీవోలు 12.6 బిలియన్ డాలర్లను ఆర్జించాయి. మలేషియా 145.9 శాతం పెరుగుదలను చవిచూసింది. ఈ దేశంలో 36 ఐపీవోలు 1.1 బిలియన్ డాలర్లను సేకరించాయి. అయితే చైనా మాత్రం ఈ విషయంలో క్షీణతను చూసింది. 64 ఐపీవోల ద్వారా కేవలం 5.2 బిలియన్ డాలర్లను మాత్రమే సేకరించింది. ఏపీఏసీ రిజియన్ లో మన దేశం టాప్ లో నిలిచింది. మొత్తం 604 ఐపీవోల ద్వారా 33.9 బిలియన్ డాలర్ల సేకరించింది. 2023తో పోల్చితే వసూళ్లలో 21.5 శాతం పెరుగుదలను నమోదు చేసింది. ఈ మార్కెట్ లో టెక్నాలజీ, కమ్యూనికేషన్స్ సెక్టార్ ముందు వరుసలో ఉంది. దీనిలో 3.8 బిలియన్ డాలర్ల విలువైన 118 లావాదేవీలు జరిగాయి. ఆర్థిక సేవల రంగాలు తర్వాత స్థానంలో కొనసాగాయి. 2025లో ఐపీవో మార్కెట్ మరింత దూసుకుపోతుందనడానికి బలమైన సంకేతాలు ఉన్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.

# రైలు టికెట్‌పై ఇవన్నీ ఫ్రీగా ఉంటాయని మీకు తెలుసా



చాలా మంది రైలు ప్రయాణం చేసి ఉంటారు. రైలు ప్రయాణం చేయాలంటే ముందుగా రిజర్వేషన్ చేసుకుని వెళ్లడం ఉత్తమం. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణం సాగించవచ్చు. అయితే రిజర్వేషన్ చేసుకున్న టికెట్‌పై ఉచిత సదుపాయాలు ఉంటాయన్న విషయం మీకు తెలుసా.. ఇండియన్ రైల్వే.. ప్రపంచంలో నాలుగో అతిపెద్ద రవాణా వ్యవస్థ. దేశంలో మొదటి స్థానంలో ఉంది. ప్రయాణికుల కోసం భారతీయ రైల్వే ఎన్నో సదుపాయాలను అందిస్తుంటుంది. మీరు రైలు టికెట్ కొన్న తర్వాత ఎన్నో ఉచిత సదుపాయాలు ఉంటాయన్న విషయం మీకు తెలుసా.. ఈ విషయం చాలా మందికి తెలియదు. మీరు రాజధానితో పాటు శతాబ్ధి వంటి ప్రీమియం ట్రైన్‌లోనే ప్రయాణించాలి. ఈ ఉచిత సదుపాయాలు పొందాలంటే మీరు రిజర్వేన్ చేసుకున్న టికెట్‌పై మాత్రమే వర్తిస్తాయి. మీరు వెళ్లే రైలు కనీసం రెండు గంటలు రైలు ఆలస్యం అయినట్లయితే మీకు ఉచితంగా భోజనం అందుతుంది. అలాగే మీరు ఏదైనా మంచి ఆహారం తినాలి భావిస్తే ఈ కేటరింగ్ సర్వీస్ ద్వారా కూడా ఉచితంగా ఆర్డర్ చేసుకోవచ్చు.

**ఉచిత బెడ్‌షిట్:** మీరు ఏసీ1, ఏసీ2, ఏసీ3 కోచ్ లలో ప్రయాణిస్తున్నట్లయితే మీకు ఉచితంగా దుప్పటి, ఒక దిండు, రెండు బెడ్ షీట్లు, ఒక టవల్ ను అందిస్తారు. అయితే చాలా మందికి టవల్ ఇస్తారని విషయం తెలిసిదు. కానీ ఇది కూడా అందిస్తారు.

**ఉచిత వైద్యం:** మీరు రైలులో ప్రయాణిస్తున్నప్పుడు మీకు ఏదైనా అనారోగ్యం సంభవించినట్లయితే ఉచితంగా వైద్య సేవలు పొందవచ్చు. మీకు జ్వరం వచ్చినా టీటీ ని అడిగితే మెడిసిన్ అందుబాటులో ఉంటాయి.

**రూ.10 రీఛార్జ్‌తో 365 రోజుల చెల్లుబాటు..** కోట్లాది మందికి శుభవార్త

ఉచిత వెయింటింగ్ హాల్ సదుపాయం: మీరు టికెట్ తీసుకున్న తర్వాత మీరు ఎక్కే రైలు ఆలస్యంగా వస్తున్నట్లయితే ఉచితంగా వెయిటింగ్ హాల్‌లో ఉండవచ్చు. ఎలాంటి డబ్బులు వసూలు చేయరు.

లగేజ్ ఉంచేందుకు లాకర్: మీరు రైల్వే స్టేషన్‌లో లగేజీని ఉంచేందుకు ఉచితంగా లాకర్ రూమ్ సదుపాయం పొందవచ్చు. క్లోక్ రూమ్ అలిచే ఈ గదులలో మీరు మీ వస్తువులను గరిష్టంగా 1 నెల వరకు ఉంచుకునేందుకు అవకాశం ఉంటుంది. కాని డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. అయితే మీ టికెట్‌పై రాయితీ ఉంటుంది.

# గ్యాస్ సిలిండర్ నుంచి పీఎఫ్ వరకు.. జనవరి 1 నుంచి మారనున్న నిబంధనలు!




ఈ రోజుతో 2024 ఏడాది ముగియనుంది. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకనున్నాం. దేశంలో జనవరి 1, 2025 నుండి అనేక ముఖ్యమైన నియమ మార్పులు అమలులోకి వస్తాయి. ఈ మార్పులు ధరల నుండి ల ప్రతి నెల ప్రారంభంలో ఆధార్ కార్డు నుండి గ్యాస్ సిలిండర్ వరకు ప్రతిదానిలో కొన్ని పెద్ద మార్పులు ఉంటాయి. ఇప్పుడు డిసెంబర్ నెల ముగుస్తుంది. జనవరి నెల రాబోతోంది. దీంతో గ్యాస్ సిలిండర్ ధర, ఆధార్ కార్డు, పాన్ కార్డు, ఉద్యోగుల భవిష్య నిధి తదితర అంశాల్లో పలు మార్పులు జరుగనున్నాయి. జనవరిలో ఎలాంటి మార్పులు చోటుచేసుకుంటాయో వివరంగా చూద్దాం. గ్యాస్ సిలిండర్ ధర: ప్రతి నెల ప్రారంభంలో చమురు కంపెనీలు గ్యాస్ సిలిండర్ ధరలను సవరిస్తాయి. ఈ పరిస్థితిలో గత కొన్ని నెలలుగా గృహావసరాల గ్యాస్ సిలిండర్ల ధరలో ఎలాంటి మార్పు లేకపోగా, వాణిజ్య అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్ల ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ఈ స్థితిలో జనవరిలో గ్యాస్ సిలిండర్ ధరల్లో పెనుమార్పు ఉండొచ్చని అంటున్నారు. పీఎఫ్‌వో: పీఎఫ్ ఖాతాలో జమ అయిన డబ్బు, ఉద్యోగులు తమ అవసరాలకు వినియోగించుకోవాలంటే ఆమోదం కోసం వేచి చూడాల్సిందే. అయితే ఇకపై అలాంటి టెన్షన్ ఉండదని చెబుతున్నారు. ఎందుకంటే త్వరలో కొత్త ఫీచర్‌ను పరిచయం చేయబోతోంది. ఇక్కడ ఉద్యోగులు తమ ఖాతాల నుండి ఉపసంహరణలను స్వీయ-అధికారం చేసుకోవచ్చు. అంటే ఉద్యోగే స్వయంగా ఆమోదం పొందేలా చేసుకోవచ్చు. కార్ల ధర పెంపు: జనవరి నుంచి కొత్త కారు కొనాలంటే అదనంగా చెల్లించాల్సి ఉంటుందని తెలుస్తోంది. అంటే, మారుతీ సుజుకీ, హ్యుందాయ్, మహీంద్రా సహా ప్రధాన కంపెనీలు తమ వాహనాల ధరలను 3 శాతం వరకు పెంచబోతున్నాయి. దీని కారణంగా వచ్చే జనవరి నుంచి కారు ధర పెరిగే అవకాశం ఉంది. **అమెజాన్ ప్రైమ్:** అమెజాన్ ప్రైమ్ మెంబర్‌షిప్‌లో చాలా కొత్త రూల్స్ మారనున్నాయి. అంటే మీరు ఇప్పుడు అమెజాన్ ప్రైమ్ మెంబర్‌షిప్‌ని ఉపయోగించి రెండు టీవీలలో మాత్రమే ప్రసారం చేసుకోవచ్చు. మూడవ వ్యక్తి అదే ఖాతాను ఉపయోగించి మరొక టీవీలో ప్రసారం చేయాలనుకుంటే, అతను అదనపు సభ్యత్వాన్ని చెల్లించాలి.123 చెల్లింపు లావాదేవీ పరిమితి పెంచింది. గతంలో 123 పే రూ.5,000కే పరిమితం కాగా, ఇప్పుడు దాన్ని రూ.10,000కు పెంచారు. జనవరి 1 నుంచి ఈ కొత్త నిబంధన అమలులోకి రానుంది. రైతులకు శుభవార్త: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రైతులకు శుభవార్త తెలిపింది. హామీ లేని రుణాలపై పరిమితిని రూ.2 లక్షలకు పెంచించుతూ నిర్ణయం తీసుకుంది ఆర్బీఐ. 1 జనవరి 2025 నుండి అమలులోకి వస్తుంది. కొత్త నియమాలు మునుపటి రూ. 1.60 లక్షల పరిమితిని పెంచుతాయి.

# జియో కంటే తక్కువ ధరల్లోనే బీఎస్ఎన్ఎల్ ప్లాన్.. రూ.628 ప్లాన్ గురించి మీకు తెలుసా




ప్రస్తుతం ప్రైవేట్ టెలికాం కంపెనీలు రీఛార్జ్ ధరలను భారీగా పెంచేశాయి. దీంతో చాలా మంది వినియోగదారులు బీఎస్ఎన్ఎల్ వైపు వెళు న్నారు. ఇందులో ఎలాంటి ధరలు పెంచకపోగా, పైగా చౌకైన రీఛార్జ్ ప్లాన్‌లను అందిస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా జియోలో ఉన్న ఓ ప్లాన్ ధరలో సగం ధరకే బీఎస్ఎన్ఎల్ అందిస్తోంది.. రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్ ఖరీదైన మొబైల్ రీఛార్జ్‌తో వినియోగదారులకు ఇబ్బందిగా మారుతోంది. మీరు బీఎస్ఎన్ఎల్ ఈ కొత్త ప్లాన్‌పై దృష్టి పెట్టవచ్చు. జియోతో పోలిస్తే చాలా విషయాల్లో లాభదాయకమైన రూ.628కి కంపెనీ కొత్త ప్లాన్‌ను ప్రారంభించింది. తాజాగా బీఎస్ఎన్ఎల్ మరోసారి మార్కెట్లో వృద్ధిని నమోదు చేసింది. కంపెనీల రీఛార్జ్ ప్లాన్‌లు ఖరీదైనవిగా మారినప్పటి నుండి ప్రజలు బీఎస్ఎన్ఎల్‌కి మారడం ప్రారంభించారు. దీంతో బీఎస్ఎన్ఎల్ సబ్‌స్క్రైబర్ బేస్ కూడా పెరిగింది.

**రూ.628 ప్లాన్**

ప్రభుత్వ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ 84 రోజుల చెల్లుబాటుతో అపరిమిత ప్లాన్‌ను ప్రారంభించింది. కేవలం 628 రూపాయల ఈ ప్లాన్‌లో కంపెనీ ప్రతిరోజూ 100లు, అపరిమిత వాయిస్ కాలింగ్‌ను అందిస్తోంది. ఇందులో కంపెనీ మీకు ప్రతిరోజూ 3 డేటాను కూడా అందిస్తుంది. ఇది కాకుండా, మీరు అనేక రకాల గేమ్‌లు, పాడ్‌క్యాస్ట్‌లు, వావ్ వినోదం ప్రయోజనాన్ని కూడా పొందుతారు.

**జియో ప్లాన్ ఖరీదైనది:**

జియోలో ఇదే ధరతో 3 జీబీ రోజువారీ డేటాతో కూడిన ప్లాన్ ధర రూ.1199. 84 రోజుల చెల్లుబాటుతో ఈ ప్లాన్‌లో కంపెనీ మీకు గరిష్టంగా 252 డేటాను అందిస్తుంది. మీరు అపరిమిత కాలింగ్, రోజుకు 100 లను పొందుతారు. ఈ ప్లాన్‌లో మీరు జియో సినిమా, జియో క్లౌడ్, జియో టీవీ సబ్‌స్క్రిప్షన్ కూడా పొందుతారు. జియో ప్లాన్ బీఎస్ఎన్ఎల్ కంటే రూ. 571 ఎక్కువ. అయితే, జియో ఇప్పుడు దేశంలోని చాలా ప్రాంతాల్లో సేవలను అందిస్తోంది.

### జాతీయ స్థాయి పోటీల్లో
## సత్తా చాటిన ఐపిఎస్ విద్యార్థులు




**సుల్తానాబాద్,డిసెంబర్ 31 (నినాదం న్యూస్ ):** సుల్తానాబాద్ మండల కేంద్రం లోని ఇండియన్ పబ్లిక్ పాఠ శాల విద్యార్థులు జాతీయ స్థాయి సా బేస్ పాల్ పోటీలలో ముగ్గురు రజక పథకం సాధించి వారి సత్తా చాటారు. డిసెంబర్ 24,25,26 తేదీలలో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి లో జరిగిన 9వ సాఫ్ట్ బేస్ బాల్ సబ్ జూనియర్స్,యూత్ నేష నల్ ఛాంపియన్షిప్ పోటీలలో స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఎస్ నిఖిల్, శ్రీయాన్ వర్షిత్, సిహెచ్ వర్షిత్ రజత పతకం సాధించారు. రజక పథకం సాధించిన విద్యార్థులను ఐపీఎస్ అధినేతలు మాటేటి కృష్ణప్రియ, సంజీవ్ కుమార్ అభినందించారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ ,సతీష్ త ల్లిదండ్రులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

### శాంతియుత వాతావరణంలో
## వేడుకలు జరుపుకోవాలి
**-మంథని ఎస్సై డి రమేష్**




**మంథని డిసెంబర్ 30( నినాదం న్యూస్):** నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మండల ప్రజలు శాంతియుత వాతావరణం లో ఎలాంటి గొడవలు లేకుండా వేడుకలు జరుపుకోవాలని ఎస్సై డి రమేష్ తెలిపారు. మండలంలో ఎక్కడ కూడా డీ జే లు అధిక శబ్దాన్ని ఇచ్చే సౌండ్ సిస్టంలను ఉపయోగిం చవద్దని మద్యం సేవించి రోడ్లపై ర్యాష్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్ చేయవద్దని కోరారు. ప్రమాదాలు తెచ్చుకోవద్దని అన్నారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నడిరోడ్డుపై చేరి కేకులు కోసి అల్లర్లు చేయవద్దని,బాణాసంచాలు కాల్చవద్దని, ముఖ్యంగా మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించవద్దని ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు. ఒకవేళ హద్దుమీరి ఎవరైనా ప్రవర్తిస్తే కఠిన చర్యలు ఉంటాయని 31వ తేదీన అన్ని ప్రాంతాలలో పెట్రోలింగ్,విజిబుల్ పోలీసింగ్,వాహనాల తనిఖీలు, స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ ముమ్మరంగా ఉంటాయని మండల ప్రజలు సహకరించవలసిందిగా కోరారు. ముఖ్యంగా యువకుల తల్లిదండ్రులు విషయాలను గమనించి వారి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని హెచ్చరించారు.

### సమగ్ర శిక్షణ ఉద్యోగులకు
## ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి
**-శిక్షణ ఉద్యోగులకు రెగ్యులర్ చేసేవరకు అండగా ఉంటాం**
**-దీక్షకు మద్దతు తెలిపిన బిజెపి నేత లావణ్య**



**పెద్దపల్లి,డిసెంబర్31(నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ సమగ్ర శిక్షణ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని బీజేపీ నేత సోమారపు లావణ్య అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు అందరిని రెగ్యులరైజ్ చేస్తామని ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని,భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చ రాష్ట్ర నాయకురాలు సోమారపు లావణ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత కొన్ని రోజులుగా సమగ్ర శిక్షణ కాంట్రాక్టు ఉద్యోగులు చేస్తున్న ఉద్యమానికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు సోమారపు లావణ్య ప్రకటించారు.ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ, దేశంలోని అన్ని రాష్ట్రాల్లో విద్యాశాఖ అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన సమగ్ర శిక్షణ అభియానులో భాగంగా భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయ్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టి పెద్దమొత్తంలో నిధులు కేటాయించారని తెలిపారు. ఇందుకోసం ఆయా రాష్ట్రాలకు ఉద్యోగులను నియమించుకునే వెసులుబాటును కల్పించారని గుర్తు చేశారు.అయితే చాలాకాలంగా కాంట్రాక్టు ఉద్యోగులతో నెట్టుకొస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలు వారిని రెగ్యులరైజ్ చేయడంలో పూర్తిగా విఫలం అయ్యాయని ఆరోపించారు.క్రితం ఏడాది ఎన్నికల ప్రచార సభల్లో సమగ్ర శిక్షణలో ఉన్న ఒప్పంద ఉద్యోగులను రెగ్యూలరైజ్ చేస్తామని ఊదరగొట్టిన ప్రస్తుత ముఖ్యమంత్రికి నెలరోజులుగా చేస్తున్న ఆందోళన కనిపించడం లేదా అని నిలదీశారు.ఉద్యమంలో పాల్గొంటున్న ఉద్యోగులను బెదిరింపులకు గురిచేయడం సిగ్గుచేటని విమర్శించారు. న్యాయమైన డిమాండ్ల సాధనకోసం చేస్తున ఉద్యోగుల పట్ల కక్ష్యసాధింపు ధోరణిని విడనాడాలని హితవు పలికారు.పనికి సరిపడా వేతనం కల్పించి, ఉద్యోగ భద్రత కల్పించాలని లావణ్య డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సమగ్ర శిక్షణ ఉద్యోగులతో కలిసి ఉద్యమం ఉధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు.

### సమ్మర్ వరకూ ఫ్లై ఓవర్ బ్రిడ్జి
## ప్రజలకు అందుబాటులోకి తేవాలి
**-పెండింగ్ భూ సేకరణ డిమాండ్ నోటీస్ వెంటనే జారీ చేయాలి**
**-పనులు పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష**



**పెద్దపల్లి, డిసెంబర్ 32(నినాదం న్యూస్):** రాబోయే సమ్మర్ సీజన్ లోపు పెద్దపల్లి కూనారం రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి ఒక వైపు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష సంబంధిత ఆర్.అండ్.బి అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ పెద్దపల్లి కూనారం రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రూ.119 కోట్ల 50 లక్షల వ్యయంతో పెద్దపల్లి కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రభుత్వం నిర్మిస్తుందని తెలిపారు.పెద్దపల్లి కూనారం ఆర్.ఓ.బీ.బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన పెండింగ్ భూ సేకరణ డిమాండ్ నోటీస్ జనరేట్ చేసి ఆర్. అండ్.బి.అధికారులకు అప్పగించాలని కలెక్టర్ సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు విడుదలైన నేపథ్యంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలని,వచ్చే సమ్మర్ సీజన్ లోపు కనీసం ఒకవైపు ఆర్.ఓ.బీ.పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకుని రావాలని కలెక్టర్ ఆదేశించారు.రైల్వే ఓవర్ బ్రిడ్జికి సంబంధించిన సర్వీస్ రోడ్డు పనులు సమాంతరంగా జరగాలని,వీటిని సమ్మర్ నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ.ఈ ఆర్ అండ్ బీ భావ్ సింగ్, తహసిల్దార్ రాజ్ కుమార్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా జాల నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు



**చింతపల్లి, డిసెంబర్ 31 ( నినాదం న్యూస్)** ల కేంద్రంలోని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు జాల నరసింహారెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు , తదితరులు జాలా నరసింహారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కిష్టరాయనపల్లి ఉపసర్పంచ్ రమేష్,, మల్లారెడ్డిపల్లి సిరసనగండ్ల యాదయ్య, కురుమేడు మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం, ఎలిమినేటి నరసింహ, చిరంజీవి ,కట్ట మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆన్ లైన్ ట్రేడింగ్ యాప్‌తో ఘరానా మోసం

- ఒకే రోజు లక్ష కాజేసిన సైబర్ నేరగాళ్లు
- అమ్మ, నాన్న..సారీ.. నేను వెళ్లిపోతున్నా..
- కన్నీళ్లు పెట్టిస్తున్న విద్యార్థి సూసైడ్ నోట్





**జమ్మికుంట,డిసెంబర్ 31(నినాదం న్యూస్)** ఆన్ లైన్ ట్రేడింగ్ యాప్ లో పెట్టుబడులు పెట్టి మోసపోయి చివరికి సూసైట్ నోట్ వ్రాసి విద్యార్థి ఆత్మహత్య చేసుకొని తల్లిదండ్రులకు తీరని లోటు మిగిల్చిన ఘటన వీణవంక మండలంలో చోటుచేసుకుంది..తల్లిదండ్రులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం వీణవంక మండలం బేతిగల్ గ్రామానికి చెందిన గుమ్మడి సృజన్ - ఉమా దంపతుల పెద్ద కుమారుడు రిషి వర్ధన్ డిప్లొమా పూర్తి చేశాడు. పై చదువులో కోసం ప్రిపేర్ అవుతున్నాడు. చదువులో మంచి ప్రతిభను చాటుతున్నాడు.బంగారు భవిష్యత్ ఉన్న యువకుడు సైబర్ నేరగాళ్ళ చేతిలో మోసపోయి తనువు చాలించాడు. తల్లిదండ్రులకు తెలిస్తే.. ఏమంటారనే భయంతో అమ్మ, నాన్న..సారీ.. నేను వెళ్లిపోతున్నా.. అని విద్యార్థి సూసైడ్ నోట్ రాసి ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఎదిగిన కొడుకు.. కళ్ల ముందే చనిపోవడంతో పేరెంట్స్ తట్టుకోవడం లేదు. కన్నీరు, మున్నీరుగా విలపిస్తున్నారు. ఇటీవల ఈ విద్యార్థికి టెలిగ్రామ్‌లో వచ్చిన మెసేజ్‌ను ఓపెన్ చేశాడు. మా కంపెనీలో పెట్టుబడి పెడితే లాభాలు డబుల్ వస్తాయని ఆశ చూపారు. మొదట 5000 లు పెట్టగా లాభాలు చూపి మళ్ళీ పెట్టుబడి పెడితే ఇంకా లాభాలు వస్తాయని చూపించి చివరకు 90వేల నుండి 1లక్ష వరకు పెట్టుబడి పెట్టాగానే తరువాత 1,50,000 ప్రాఫిట్ చూపించారు.మరిన్ని డబ్బులు పెడితే.. మరిన్ని డబ్బులు వస్తాయని మాయ మాటలు చెప్పారు. ఇది నమ్మి మరింత పెట్టుబడి పెట్టాడు. మోసగాళ్లు రూ.2.50 వేలు కడితే మీ డబ్బులు రిఫండ్ చేసుకోవచ్చని చెప్పారు. అయితే కొద్దీ నిమిషాల్లో అకౌంట్లో అప్పటికే డబ్బులు పూర్తిగా అయిపోయాయి. ప్రాఫిట్ డబ్బులు విత్ డ్రా చేసుకోవడానికి ఆప్షన్ ఇవ్వలేదు చాలా సార్లు ప్రయత్నం చేశాడు. ఎలాంటి సమాధానం రాలేదు. దీంతో మోసపోయానని గుర్తించాడు. ట్రాన్స్ఫర్ చేసిన డబ్బులు మొత్తం లాగేసుకున్నారు.అయన అకౌంట్ నిల్‌గా మారిపోయింది. గమనించిన రిషివర్ధన్ తల్లిదండ్రులకు ఏం సమాధానం చెప్పాలో అర్థం కాక మానసికంగా ఇబ్బంది పడ్డారు. డబ్బుల పోయిన విషయం గురించి బాగా ఆలోచించాడు. అయితే ఆత్మహత్య కు ముందు.. ఓ సుసైడ్ నోట్ రాశాడు. ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్కూల్ నుండి వచ్చిన తమ్ముడు కిటికీలో నుండి చూడడంతో అన్న ఉరివేసుకున్నాడని కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి తలుపులు పగలగొట్టి హాస్పటల్‌కు తరలించే లోపే మృతి చెందాడని వైద్యులు తెలిపారు. కన్నా కొడుకు విగత జీవిగా మారడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. అమ్మ నాన్న నేను మోసపోయాను నా చావుకు ఎవరు కారణం కాదని సూసైడ్ నోట్లో రాసి చనిపోవడంతో కుటుంబ సభ్యులు బంధువులు రోదనలు మిన్నంటాయి. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని వీణవంక ఎస్సై తోట తిరుపతి కేసు దర్యాప్తు చేపట్టారు ఈ సందర్భంగా తోట ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులు ఇలాంటి మెసేజ్ లను నమ్మొద్దని ఎలాంటి లింకులను ఓపెన్ చేయద్దని, చేసినట్లయితే బ్యాంక్ లో బ్యాలెన్స్ లూటీ అవుతుందని సూచిస్తున్నారు..

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు





**మంథని డిసెంబర్ 31 (నినాదం న్యూస్):** మంథని పట్టణంలోని కాకతీయ పాఠశాలలో మంగళవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు కేక్ కట్ చేసి ఆనందోత్సహము తో ఆడి పాడారు. ఉపాధ్యాయులు ఒకరిఒకరు అనంతరం బహుమతులు ఇచ్చి పుచ్చుకొని నూతన శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## ప్రజా పంపిణీ బియ్యం పట్టివేత



**మంథని డిసెంబర్ 30 (నినాదం న్యూస్ ):** ఇల్లందు భద్రాద్రి ఖమ్మం జిల్లా నుండి మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న ప్రజా పంపిణీ బియ్యాన్ని రవాణ చేస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ డి .రమేష్ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే అక్రమంగా ప్రజా పంపిణీ బియ్యాన్ని రవాణా చేస్తున్నారని అందిన సమాచారం మేరకు సిబ్బంది సివిల్ సప్లై అధికారులతో కలిసి ఎగ్లాస్ పూర్ చెక్ పోస్ట్ వద్ద %ూ 02 ఖజ% 8458 వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా, అందులో ప్రజా పంపిణీ బియ్యం 28 టన్నులు 400 ప్లాస్టిక్ సంచులలో ఉన్నాయని, వీటి విలువ రూ. 1092000 ఉంటుందని, ఎటువంటి అనుమతులు లేకుండా రవాణా చేస్తున్నారన్నారు.వారి వివరాలు తెలుసుకోగా ఇల్లందు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి మహారాష్ట్రకు అక్రమంగా రవాణా చేస్తున్నారని తెలిపారని, ఈ బియ్యం లారీని పట్టుకొని సివిల్ సప్లై అధికారులకు సమాచారం అందించి కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం లారీని చాకచక్యంగా పట్టుకున్న మంథని ఎస్ఐ రమేష్ సిబ్బందిని సీఐ రాజు అభినందించారు.

## 9వ తరగతి విద్యార్థులు నిత్యావసరాల పంపిణీ

- విద్యార్థులకు మంచి ఆలోచన రావడం అభినందనీయం
- గాయత్రి విద్యా సంస్థల అధినేత శ్రీనివాస్



**పెద్దపల్లి,డిసెంబర్ 31(నినాదం న్యూస్):** గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులకు ఇంత మంచి ఆలోచన రావడం అభినందనీయమని గాయత్రి విద్యా సంస్థల అధినేత అల్లెంకి శ్రీనివాస్ అన్నారు.మంగళవారం ముందస్తుగా ఆంగ్లనూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గాయత్రీ విద్యానికేతన్ లోని తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థులు సమాజానికి తమ వంతుగా మంచి చేయాలని ఉద్దేశంతో డబ్బులు సమకూర్చుకొని పెద్దపల్లి లోని స్ఫూర్తి మానసిక దివ్యాంగుల కేంద్రంలో బియ్యం మరియు నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగిందనీ తెలిపారు.9 వ తరగతి లోనే ఇంత మంచి ఆలోచన రావడం ఆ ఆలోచన కార్యరూపం దాల్చడం, విందు వినోదాలకు ప్రాధాన్యం ఇవ్వకుండా సమాజానికి తమ వంతుగా మంచి చేయాలని సంకల్పించడం సంతోషంగా ఉందని గాయత్రి చైర్మన్ శ్రీనివాస్ విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యానికేతన్ చైర్మన్ శ్రీనివాస్,కరెస్పాండెంట్ రజనీ దేవి, తెలుగు టీచర్ సృజన,పి.ఈ.టి స్రవంతి పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రధానోపాధ్యాయున్ని విధుల నుండి తొలగించాలి

- డిఈఓకు ఏ.బి.వి.పి.నేతల ఫిర్యాదు



**పెద్దపల్లి రూరల్ డిసెంబర్ 31(నినాదం న్యూస్):** విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన పాలకుర్తి మండల కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్ రెడ్డిని విధుల నుండి తొలగించాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నేతలు మంగళవారం జిల్లా విద్యాశాఖాధికారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఏ.బి.వి.పి.జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ మాట్లాడుతూ,జిల్లాలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కావడం పట్ల ఆందోళన చెందారు.ప్రభుత్వం, సంబంధిత అధికారులు దోషుల పట్ల కఠిన వైఖరిని అవలంభించకపోవడమే ఇందుకు కారణమని ఆరోపించారు. విద్యార్థులకు చదువు చెప్పాల్సిన ఉపాధ్యాయులే ఇలా ప్రవర్తించడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో స్టూడెంట్ ఫర్ డెవలప్మెంట్ రాష్ట్ర కోకన్వీనర్ మారం సందీప్,నాయకులు విష్ణు,అరవింద్ తదితరులు ఉన్నారు.

## తహసీల్దార్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి



**మంథని డిసెంబర్ 31 (నినాదం న్యూస్):** ఖమ్మంపల్లి లో గుట్టలకు పట్టాలు చేసిన తహసీల్దార్ పుష్పలత ను వెంటనే సస్పెండ్ చేయాలని రైతు నాయకుడు తీర్థాల కొమురెల్లి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ముత్తారంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని ఖమ్మంపల్లి గ్రామ పంచాయతీ శివారులోని ఎర్రమట్టి గుట్టలను, పరుపు బండలను తహసీల్దార్ పుష్పలత డబ్బులు దండుకొని గుట్టలకు పట్టాలిచ్చిందని ఆయన పేర్కొన్నారు.నా భూమి పట్టా చేయుటకు లంచంగా 50.000/- రూపాయలు తీస్కొని నాకు పట్టా చేయకుండా నా భూమిని అక్రమంగా కర్రే శాంతమ్మ వద్ద ఒక లక్ష రూపాయలు లంచంగా తీస్కొని నా భూమి ఆమెకు పట్టా చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముత్తారం మండల మాజీ తహసీల్దార్ ను సస్పెండ్ చేసి శాఖపరమైన చర్యలతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోని, ఆమె ను శాశ్వతంగా విధుల నుండి తొలిగించాలని జిల్లా కలెక్టర్ ను డిమాండ్ చేశారు.

### మండలంలో
## మూగ జీవాలకు రిజిస్ట్రేషన్



**ధర్మారం, డిసెంబర్ 31( నినాదం న్యూస్) :** మండలంలోని కొత్తూరు గ్రామంలో పశువైద్య అధికారి డా.అజయ్ కుమార్, గొర్రెల పెంపకందారుల సంఘం గ్రామ అధ్యక్షులు పొట్టాల హన్మంతు అధ్వర్యంలో గొర్రెలకు, మేకలకు మంగళవారం ఫ్లాక్ రిజిస్ట్రేషన్ చేశారు. జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ అదేశాల మేరకు కొత్తూరు గ్రామంలోని 4,000 గొర్రెలు, 1000 మేకలు మొత్తం 5000 జీవాలకు ఫ్లాక్ రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలిపారు. ఒక్కో గొర్రెకు ట్యాగ్ వేసి గోర్రెలకాపరి యొక్క గొర్రెల మందతో పోటో తీసి, ఐడీ నంబర్ కేటయించి, గొర్రెలకాపరి పేరుమీద రిజిస్ట్రేషన్ చేసి ఆన్ లైన్ లో వివరాలు నమోదు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర రాజేశం, గొర్రెకాపరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా మహిళ మృతి



**మంథని డిసెంబర్ 31 (నినాదం న్యూస్):** పెద్దపల్లి జిల్లా మంథని మండలం గోపాల్ పూర్ గ్రామానికి చెందిన బోల్లి సంధ్య (28) అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. వివరాల్లోకి వెళితే మంథని మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన బొల్లి ఓదెలు ముత్తారం మండలంలోని జిల్లెల్ల పల్లె గ్రామానికి చెందిన గడ్డం రాజేశం కూతురు సంధ్యను గత 8 ఏండ్ల క్రితం వివాహం జరిగింది. వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు. జీవనోపాధి కోసం ఓదెలు గోపాలపూర్ శివారులో చికెన్ సెంటర్ నిర్వహిస్తూ ఓ ఇంట్లో అద్దెకుంటూ జీవనం కొనసాగుస్తున్నాడు. భార్య భర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. సంధ్య భర్త ఆమెను హత మార్చినట్టు గ్రామస్తులు కుటుంబ సభ్యులు చర్చించుకంటున్నారు.

## కోదాడ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు
**-కోదాడ గ్రామ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు**



**కోదాడ, డిసెంబర్ 31(నినాదం న్యూస్):** కోదాడ నియోజకవర్గ ప్రజలకు,కోదాడ గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఆయన నివాస గృహంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. తన అభిమానులతోటి పార్టీ కార్యకర్తలతోటి కలిసి కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. నూతన సంవత్సరంలో అందరి జీవితాలలో వెలుగులు నిండాలని, ఆయన ఆకాంక్షించారు. రాబోయే కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టనున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్నేని కుసుమ, నెమ్మది దేవమని, ప్రకాష్, రావిల్ల కృష్ణారావు, యూత్ అధ్యక్షులు పోటు కోటేశ్వరరావు,టెంట్ హౌస్ ప్రసాద్, పారా వెంకటేశ్వరరావు, మైలారశెట్టి భాస్కరరావు, పెద్దినేని రామారావు, ఒంటి పులి శ్రీనివాస్, ముత్తవరపు రామారావు, నల్లపనేని కృష్ణారావు, ముత్తవరపు కోటేశ్వరరావు, ముంద్రా రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- గ్రంథాలయాల బలోపేతం చేస్తాను ఆశీర్వదించండి
- పట్టభద్రుల తరపున ప్రశ్నించే గొంతుకనవుతా
- పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



**కరీంనగర్, డిసెంబర్ 31(నినాదం న్యూస్) :** విద్యావ్యవస్థలో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల పాత్ర కీలకమైనది విద్యా వ్యవస్థలో వీరిని విలీనం చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. ప్రభుత్వ ఉద్యోగులకు కల్పించే అన్ని రకాల వసతులు కల్పించాలి.సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి ప్రభుత్వ ఉద్యోగికి వర్తించే అన్ని వసతులు కల్పించాలి. తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగులకు ఇచ్చిన క్రమబద్ధీకరణ హామీని నిలబెట్టుకోవాలని తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులు రెగ్యులరైజేషన్ చేయాలని 22 రోజులుగా నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు తన సంపూర్ణ మద్దతును ప్రకటించిన ఎమ్మెల్సీ ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు సంరక్షణ చట్టం కొరకు 2018 లోనే కేంద్రంతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి సంరక్షణ చట్టానికి ప్రయివేట్ బిల్ పెట్టించమని ఈ బిల్లుకు సపోర్ట్ చేసేవారు లేక అడుగున పడి పోయింది అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యా సుంకం పేరుతో లక్షల కోట్లు కూడా పెట్టి విద్య వ్యవస్థకు ఖర్చు పెట్టకుండా దానిని వేరే పద్దు కు మారుస్తున్నారని అన్నారు పట్టభద్రుల సమస్యలను అడిగి తెలుసుకుని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల కాక చాలా కళాశాలలు మూతపడ్డాయని ఫీజు రియంబర్స్మెంట్ విడుదలకు కృషి చేస్తానని అన్నారు.22 సంవత్సరాలుగా ప్రజాసేవ ప్రజా సమస్యల కొరకు పనిచేస్తున్నానని అన్నారు.పట్టభద్రుల తరపున ప్రశ్నించే గొంతుకనవుతానని ప్రభుత్వానికి పట్టభద్రులకు మధ్య వారధిగా ఉండి పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రైవేట్ పాఠశాలల ద్వారా ఎంతోమంది ఉన్నతులుగా తీర్చిదిద్దుతున్న వారికి సంరక్షణ చట్టం లేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ 272 మండలాలను తిరిగి అక్కడి సమస్యలను తెలుసుకున్నానని ముఖ్యంగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు ఇన్సూరెన్స్ మరి హెల్త్ కార్డులాకై కృషి చేస్తానని అన్నారు. పట్టభద్రుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారి అభివృద్ధి ధ్యేయంగా మీ ముందుకు వస్తున్నానని ఎమ్మెల్సీగా కాదు మీకు సేవ చేసే సేవకుడిగా వస్తున్నాను అని అన్నారు. పట్టభద్రుల సేవే మార్గం అభివృద్ధి దేంగా వస్తున్నానని అన్నారు.కనీస వేతన చట్టం అమలకు కృషి చేస్తానన్నారు.గ్రంథాలయాల బలోపేతం చేస్తాను ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తాను పాలకుడిగా కాదుసేవకుడిగా మీ ముందుకు వస్తున్న ఈ కార్యక్రమంలో ట్రస్మా గౌరవ అధ్యక్షులు లింగ గౌడ్, వెంకటేశం ట్రస్మా సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, ట్రస్మా బాధ్యులు సెయింట్ అంతోని,ప్రమోద్, సతీష్ ,ప్రశాంత్, కిషన్, ఎం నాగిరెడ్డి,మచ్చేందర్, బాబు ,రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు


- కొత్త సంవత్సరంలో మీ జీవితాల్లో కొత్త వెలుగులు నిండాలి
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, డిసెంబర్ 31 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు. 2024లో మీరు చూపిన ప్రేమ, ఆదరణ, నమ్మకం నాకు నిరంతరం మద్దతుగా నిలిచింది. ఇది నాకు కొత్త బాధ్యతలు, ఆశయాలు, కృషి చేయాలనే సంకల్పాన్ని ఇచ్చింది. 2025 కొత్త విజయాలు, ఆరోగ్యం, ఆనందంతో మీ కుటుంబాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నేను చేపట్టే ముఖ్యమైన పనులు: వీణవంక, జమ్మికుంట మండలాల్లో రైతుల కోసం కల్వల ప్రాజెక్టు నిర్మాణం కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు. జమ్మికుంట నాయిని చెరువును మినీ ట్యాంక్ బండ్ గా అభివృద్ధి చేసి, జమ్మికుంట గ్రౌండ్‌లో స్టేడియం నిర్మాణం చేస్తానని తెలిపారు. ఇల్లందకుంట మండలంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయాన్ని టెంపుల్ సిటీగా మారుస్తూ, సామూహిక ప్రభుత్వ భవనాల నిర్మాణం (ఎమ్మార్వో కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, పోలీస్ స్టేషన్) చేపడతానని అన్నారు. కమలాపూర్ మండలంలో బస్టాప్ పూర్తి చేసి, కమలాపూర్ చెరువును మినీ ట్యాంక్ బండ్గా అభివృద్ధి చేయడం. హుజురాబాద్‌లో స్టేడియం నిర్మాణం వేగవంతం చేసి, హుజురాబాద్ చెరువును మినీ ట్యాంక్ బండ్గా మారుస్తానని తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ, మన తెలంగాణ రాష్ట్రంలో మా హుజురాబాద్ నియోజకవర్గం ప్రతిష్ఠాత్మకంగా ముందుండాలని కోరుకుంటూ మీ ఆశీస్సులు, ప్రోత్సాహం ఎప్పటికీ నాకు మార్గదర్శకం కావాలని కౌశిక్ రెడ్డి ఒక ప్రకటన కోరారు

# కనీసం జీవితాలు ఇచ్చే పరిస్థితి కూడా లేదు

- డబ్బా కొట్టి అధికారంలోకి వచ్చిన కష్టాలు తెచ్చింది : హరీశ్‌రావు



**హైదరాబాద్, డిసెంబర్ 31 (నినాదం న్యూస్) :** పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకే జీతాలు చెల్లించకుండా వారిని పేదరికంలోకి నెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తాం అంటూ డబ్బా కొట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలకులకు ఉద్యోగుల కష్టాలు కనిపించకపోవడం శోచనీయం. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న 6 వేల మంది ఆర్పీలకు ఆరు నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నా వారిని ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని దుయ్యబట్టారు. పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకే జీతాలు చెల్లించకుండా వారిని పేదరికంలోకి నెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. జీతాల కోసం ఉద్యోగులు రోడ్డెక్కి నిరసనలు తెలుపుతున్నా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టయినా లేకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. కొత్త సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా అయినా ఆర్పీల పెండిరగ్ జీతాలను చెల్లించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కేటీఆర్‌ను ఓ రెండు రోజులు ఎంజాయ్ చేయనీయండి

- కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆసక్తికర వ్యంగ్య వ్యాఖ్యలు




**హైదరాబాద్, డిసెంబర్31 (నినాదం న్యూస్) :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆసక్తికర వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ రెండు రోజులు ఎంజాయ్ చేయనివ్వండి అని అన్నారు. కొత్త సంవత్సరం రోజు కేటీఆర్‌ను బాధ పెట్టకండి అని చెప్పారు. న్యూ ఇయర్ రోజు ఎంజాయ్ చేయనీయాలని అన్నారు. కేటీఆర్ గురించి 3, 4 వ తేదీల్లో చూద్దామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. జలసౌధలో మంగళవారం నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నల్గొండ పార్లమెంటు పరిధిలోని నీటిపారుదల ప్రాజెక్టులపై సవిరీక్షించారు. ఈ సవిరీక్ష సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. నల్గొండ ప్రజల దశాబ్దాల కల ఎస్ఎల్‌బీసీప్రాజెక్ట్ అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అధికారులు నిర్లక్ష్యంగా ఉంటే కాంట్రాక్టర్లు పనిచేయరని హెచ్చరించారు. కాంట్రాక్టర్ పని చేయకపోతే సంబంధిత మంత్రికి చెప్పాలన్నారు. దయచేసి అధికారులు కంటితుడుపు పనులు చేసే ప్రయత్నం చేయొద్దని వార్నింగ్ ఇచ్చారు. అధికారులు సీరియస్‌గా పని చేస్తే అనుకున్న సమయానికి ప్రాజెక్ట్ పూర్తి చేయొచ్చని చెప్పారు. నల్గొండను రాబోయే నాలుగేళ్లలో ఉభయ గోదావరి జిల్లాలను మించి సస్య శ్యామలం చేస్తామని అన్నారు. ఆంధ్ర పాలకులే నల్గొండకు న్యాయం చేశారని చెప్పారు. పదేళ్లు నల్గొండ జిల్లాకు బీఆర్ఎస్ అన్యాయం చేసిందని ధ్వజమెత్తారు. వేముల ప్రశాంత్ రెడ్డి ఫామ్ హౌస్‌కు, ప్రగతి భవన్‌కు మంత్రిగా పనిచేశారని విమర్శించారు. ఆయనకు రోడ్ల గురించి ఏం తెలుసు అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎద్దేవా చేశారు.

# సంక్రాంతికి ప్రత్యేక బస్సులు : అప్పుడే ఏర్పాట్లు చేపట్టిన ఆర్టీసీ




**హైదరాబాద్,డిసెంబర్31(నినాదం న్యూస్) :** సంక్రాంతి పర్వదినం సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే వారి కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది. హైదరాబాద్ నుంచి తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు కూడా ప్రత్యేక బస్సులను నడుపనుంది. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు 6,432 ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించింది. అందులో 557 సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సదుపాయం కల్పించింది. గతేడాది సంక్రాంతికి 4,484 ప్రత్యేక బస్సులు నడిపేందుకు ప్రణాళిక రూపొందించగా.. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండటంతో 5,246 బస్సులను నడిపింది. గత సంక్రాంతి అనుభవాల దృష్ట్యా ఈసారి 6,432 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. జనవరి 9 నుంచి 15 వరకు ఈ ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. హైదరాబాద్‌లో రద్దీ ప్రాంతాల్కెన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్‌బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు బయలుదేరనున్నాయి. ఆయా ప్రాంతాల్లో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా స్పెషల్ బస్సులు ఏర్పాటు చేసేలా ప్రత్యేక అధికారులను ఆర్టీసీ నియమించింది. అమలాపురం, కాకినాడ, కందుకూరు, నర్సాపురం, పోలవరం, రాజమహేంద్రవరం, రాజోలు, ఉదయగిరి, విశాఖపట్నం, నెల్లూరు, ఒంగోలు, గుంటూరు, విజయవాడ, శ్రీశైలం, తిరుపతి, తదితర ప్రాంతాలకు ఈ బస్సులు నడుస్తాయి. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ నుంచి తిరుగు పయనమయ్యే వారి కోసం కూడా ప్రత్యేక బస్సులను సంస్థ ఏర్పాటు చేసింది. ఈ సంక్రాంతికి కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ నుంచి ఎలక్ట్రిక్ బస్సులు ప్రయాణికులకు అందుబాటులో ఉంచేలా ఎలాన్ చేస్తోంది. మహాలక్ష్మి పథకంలో భాగంగా సంక్రాంతికి నడిపే పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం అమల్లో ఉంటుందని తెలిపింది. ప్రయాణ సమయంలో మహిళలు విధిగా జీరో టికెట్లను తీసుకోవాలని వివరించింది. ప్రత్యేక బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్‌ను చేసుకోవాలని పేర్కొంది. ప్రత్యేక బస్సులకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం ఆర్టీసీ కాల్ సెంటర్ 040-69440000, 040-23450033 నంబర్లకు సంప్రదించాలని సూచించింది.

## ఈ ఏడాదిలో ఇదే బెస్ట్ మూవీ.. జాన్వీ కపూర్



తమిళ అగ్ర కథానాయకుడు శివ కార్తికేయన్, నటి సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ అమరన్ . ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్ అనే పుస్తకంలోని మేజర్ వరదరాజన్ కథ ఆధారంగా వచ్చిన ఈ సినిమాకు రాజ్‌కుమార్ పెరియస్వామి దర్శకత్వం వహించారు. దీపావళి కానుకగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిచిన విషయం తెలిసిందే. శివ కార్తికేయన్ కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలవడమే కాకుండా రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. తాజాగా ఈ చిత్రానికి బాలీవుడ్ స్టార్ నటి జాన్వీకపూర్ రివ్యూ ఇచ్చారు. ఈ ఏడాది 'అమరన్' బెస్ట్ మూవీ అని పేర్కొన్నారు. ఈ మేరకు ఇన్‌స్టా వేదికగా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. 'అమరన్' చిత్రాన్ని చూడటం కాస్త ఆలస్యమైనట్లు చెప్పుకొచ్చారు. ఈ చిత్రంలోని ప్రతీ సన్నివేశం తన హృదయాన్ని కదిలించిందని.. ఒక మంచి సినిమాతో ఈ ఏడాదిని ముగించినట్లు జాన్వీ తన స్టోరీస్‌లో రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది.

## తన వల్లే ఈ అవకాశం వచ్చింది

- సమంతకు థాంక్స్ చెప్పిన క్రీర్తిసురేష్



మహానటి' సినిమాతో తెలుగుతోపాటు తమిళంలోనూ సూపర్ ఫేం సంపాదించుకుంది నేషనల్ అవార్డు విన్నింగ్ బ్యూటీ కీర్తి సురేశ్ . తెలుగు, తమిళంలో వరుస చిత్రాలతో బిజీగా మారిపోయింది. ఇటీవలే బాలీవుడ్‌లోకి కూడా ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. వరుణ్ ధావన్‌తో కలిసి 'బేబీ జాన్' చిత్రంలో నటించింది. ఈ చిత్రం క్రిస్మస్ కానుకగా ఈనెల 25న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ క్రమంలో 'బేబీ జాన్' చిత్రంలో అవకాశం గురించి మహానటి తాజాగా ఓ ఇంటర్వ్యూలో బయటపెట్టింది. స్టార్ నటి సమంత కారణంగానే తనకు 'బేబీ జాన్' చిత్రంలో నటించే గొప్ప అవకాశం వచ్చిందని సంతోషం వ్యక్తం చేసింది. ఈ మేరకు సామ్‌కు థ్యాంక్స్ చెప్పింది. 'బేబీ జాన్' చిత్రం 'తెరి' సినిమాకు రీమేక్‌గా రూపొందించిన విషయం తెలిసిందే. దీని తమిళ వెర్షన్‌లో హీరోయిన్‌గా సామ్ నటించింది. ఈ చిత్రం హిందీ రీమేక్ చేయాలని భావించిన చిత్ర బృందం సమంతను సంప్రదించగా.. సామ్ తన పేరును సూచించిందని కీర్తి సురేశ్ తాజాగా వెల్లడించింది. తమిళంలో సమంత పోషించిన పాత్రను హిందీలో తాను చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపింది. ఈ సినిమాతో బాలీవుడ్‌కు ఎంట్రీ ఇవ్వడం ఎప్పటికీ మర్చిపోలేని అనుభూతి అని పేర్కొంది. ఈ సినిమా కోసం సమంత తన పేరు చెప్పగానే తాను భయపడ్డానని అయితే సమంత తనకు ఎంతో మద్దతు ఇచ్చిందని పేర్కొంది. సమంత ఇచ్చిన ధైర్యంతోనే సినిమాను పూర్తి చేశానని చెప్పుకొచ్చింది. ఈ విషయంలో సమంతకు కీర్తి సురేశ్ కృతజతలు తెలిపింది.

## 2025 లక్కీ ఇయర్ : నిధి అగర్వాల్



వచ్చే ఏడాది ఆడియన్స్‌కి డబుల్ ట్రీట్ ఇవ్వనున్నది అందాలభామ నిధి అగర్వాల్. ఒకే ఏడాది ఇద్దరు సూపర్‌స్టార్లతో రెండు పానిండియా సినిమాల్లో ఆమె మెరవనున్నది. అందులో ఓ సినిమా పవన్‌కల్యాణ్ 'హరిహర వీరమల్లు' కాగా, రెండో సినిమా ప్రభాస్ 'రాజా సాబ్'. ఈ సందర్భంగా ఆమె ఆనందాన్ని వ్యక్తం చేస్తూ.. 'పవన్ సార్‌తో 'హరిహర వీరమల్లు'లో నటించడం చాలా ఆనందంగా ఉంది. అసలు ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవడం గర్వకారణం కూడా. ఇక 'రాజా సాబ్'లో ప్రభాస్ సార్‌తో కలిసి నటించడం మరిపోలేని అనుభూతి. సినిమాకోసం టీమ్ మొత్తం డెడికేటెడ్‌గా పనిచేస్తున్నారు. ఈ రెండు పాన్‌ఇండియా సినిమాలూ 2025లోనే విడుదల కానున్నాయి. అందుకే 2025 నా లక్కీ ఇయర్. వీటితో పాటు వచ్చే ఏడాది తెలుగు, తమిళంలో మరికొన్ని సర్‌ప్రైజింగ్ మూవీస్‌లో నటిస్తున్నాను. వాటి గురించి త్వరలో తెలియజేస్తా.' అన్నారు నిధి అగర్వాల్.

## ఆ ట్రెండ్‌ను అంగీకరించాల్సిందే..? : మోహన్‌లాల్




సీనియర్ హీరోలు తమ చిత్రాల్లో యువ నాయికలతో జోడీ కట్టడం, తెరపై వారితో రొమాన్స్ పండించడం భారతీయ చిత్రసీమలో సాధారణమే. అయితే ఈ ధోరణి పట్ల అసంతృప్తి వ్యక్తం చేసేవాళ్లు చాలా మంది కనిపిస్తారు. అరవై, డబ్బు ఏళ్లు దాటిన హీరోలు కూడా అప్పుడే ఇండస్ట్రీలోకి వచ్చిన యువ కథానాయికలతో ఆడిపాడటం ఏంటనే విమర్శలు కూడా వస్తుంటాయి. తాజాగా వీటిపై మలయాళ అగ్ర హీరో మోహన్‌లాల్ స్పందించారు. చక్కటి ఆరోగ్యం, తెరపై ఫిట్‌గా కనిపిస్తామనే ఆత్మవిశ్వాసం ఉంటే కథానాయకులకు వయసు ఏమాత్రం సమస్య కాబోదని చెప్పారు. స్టార్‌డమ్ సంపాదించుకున్న హీరోలు ఇండస్ట్రీలో చాలా కాలం రాణిస్తారు కాబట్టి ఈ విషయం గురించి ఆలోచించొద్దన్నారు. ఆయన మాట్లాడుతూ 'ఈ ట్రెండ్ ఇండస్ట్రీలో ఎన్నో ఏళ్ల నుంచి ఉంది. ఆరోగ్యం సహకరిస్తే వందేళ్ల వరకైనా నటించొచ్చు. నటీనటులకు పాత్రల ఎంపిక చాలా ప్రధానం. క్యారెక్టర్‌లో కంఫర్టబుల్‌గా ఫీల్ అవడం ముఖ్యమైన అంశం. వీటి ఆధారంగానే తమ పక్కన నటించే వారి గురించి నిర్ణయం తీసుకోవాలి. ప్రేక్షకుల ఆదరణ ఉంటే ఇలాంటి విషయాల గురించి పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదు' అని చెప్పారు. ఇటీవలే ఆయన పాన్ ఇండియా ఫాంటసీ చిత్రం 'బరోజ్' ప్రేక్షకుల ముందుకొచ్చింది.

# బ్రహ్మాండ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకొని రిలీజ్‌కు సిద్ధం !

- మమత ఆర్ట్స్ ప్రొడక్షన్స్ బ్యానర్లో ఆమని ప్రధాన పాత్రలో
- మమత సమర్పించు చిత్రం 'బ్రహ్మాండ'








చిత్ర సహనిర్మాత దాసరి మమత మాట్లాడుతూ పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఫైనల్ మిక్సింగ్ జరుపుకుంటుంది. త్వరలోనే ఆడియోను రిలీజ్ చేస్తామని చెప్పారు, నిర్మాత దాసరి సురేష్ మాట్లాడుతూ స్క్రిప్ట్ దశలో మేము అనుకున్నది అనుకున్నట్టుగా .. అంతకుమించి చిత్రీకరించాడు మా దర్శకుడు రాంబాబు గారు ఇప్పటివరకు ఎవరు చూడని చత్తీస్గడ్ మరియు కర్ణాటక లొకేషన్లలో సినిమా ను చిత్రీకరించాం ముఖ్యంగా ఆమని గారు బలగం జయరాం గారు కొమురక్క గార్ల సహకారం మేము మరవలేము అని చెప్పారు . ఆడియో రిలీజ్ అవ్వగానే సినిమా విడుదల చేస్తామని అన్నారు . చిత్ర దర్శకుడు రాంబాబు మాట్లాడుతూ తెలుగు సినిమా చరిత్రలోనే మొట్టమొదటిసారిగా ఒగ్గు కళాకారుల నేపథ్యంలో వారి సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తున్న చిత్రం ఇది. ఒగ్గు కథ తెలంగాణ జానపద కళారూపం. ఒగ్గు అంటే శివుని చేతిలోని ఢమరుకం అని అర్థం. ఈ పదం కేవలం తెలంగాణ ప్రాంతంలోనే వినిపిస్తుంది. ఇది అచ్చమైన దేశీపదం. ఈ చిత్రకథ మరియు స్క్రీన్ ప్లే ప్రేక్షకులను తప్పకుండా రంజింప చేస్తుంది. యాక్షన్స్ అన్ని మరియు డివోషనల్ థ్రిల్లింగ్ ప్రేక్షకులకు గూస్ బంప్స్ వచ్చే విధంగా ఉంటాయి.

**నటీనటులు :** ఆమని బలగం జయరాం కొమరక్క బన్నీ రాజు, కనీకావాధ్వ చత్రపతి శేఖర్ అమిత్, దిల్ రమేష్ ప్రసన్నకుమార్ దేవిశ్రీ కర్తానందం తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు.
**నిర్మాత :** దాసరి సురేష్
సహ నిర్మాత శ్రీమతి దాసరి మమత
**కథ స్క్రీన్ ప్లే దర్శకత్వం :** రాంబాబు
**డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ :** కాసుల కార్తీక్
**ఎడిటింగ్ :** ఎమ్మార్ వర్మ
**సంగీతం :** వరికుప్పల యాదగిరి
**మాటలు :** రమేష్ రాయి జి ఎస్ నారాయణ
**కొరియోగ్రఫీ :** కళాధర్ రాజు, రాజు కోనేటి(ఎస్‌డీసీ) ,కిరణ్.
**పీ ఆర్వో :** శ్రీపాల్ చోల్లేటి

## మనల్ని ప్రేమించే వాళ్లు ఉన్నప్పుడు.. డ్రగ్స్ ఎందుకు..?

- వీడియో రిలీజ్ చేసిన ప్రభాస్



న్యూ ఇయర్ వేళ సినీ నటుడు ప్రభాస్ ప్రత్యేక వీడియో రిలీజ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం తరపున డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తూ ఒక వీడియోను విడుదల చేశారు. అందులో డ్రగ్స్‌తో కలిగే అనర్థాలను వివరించారు. లైఫ్‌లో మనకు బోలెడన్ని ఆనందాలు ఉన్నాయని.. జీవితంలో కావాల్సినంత ఎంటర్‌టైన్‌మెంట్ ఉందని ప్రభాస్ తెలిపారు. మనల్ని ప్రేమించే, మన కోసం బతికేవాళ్లు ఉన్నప్పుడు.. జీవితాన్ని నాశనం చేసే డ్రగ్స్ అవసరమా డార్లింగ్స్ అని ప్రశ్నించారు. మాదక ద్రవ్యాలకు నో చెప్పాలని పిలుపునిచ్చారు. మీకు తెలిసిన వాళ్లు ఎవరైనా డ్రగ్స్‌కు బానిసలు అయితే టోల్‌ఫ్రీ నంబర్ 8712671111కు కాల్ చేయాలని సూచించారు. డ్రగ్స్ బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. బాధితులు కోలుకునేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని స్పష్టం చేశారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741